Prajalakshyam Telugu Daily
# ప్రజాలక్ష్యం
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : గోలి సమ్మిరెడ్డి

సంపుటి: 16 | సంచిక: 312 | కరీంనగర్ | బుధవారం 1 ఏప్రిల్ 2026 | పేజీలు: 12 | వెల: 2.00

## 2వ తేదీన శ్రీ హనుమాన్ జయంతి

- హైదరాబాద్‌లో భారీగా శోభాయాత్ర
- సమీక్షించిన వివిధ శాఖల అధికారులు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి31 : ఏప్రిల్ 2వ తేదీన శ్రీ హనుమాన్ జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్ నగరంలో అత్యంత వైభవంగా 'వీర హనుమాన్ విజయ యాత్ర' నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో గత 22 ఏళ్లుగా కొనసాగుతున్న ఈ భారీ శోభాయాత్ర.. ఈ ఏడాది కూడా కర్మన్ ఘాట్

11లో

## ఆస్పత్రి నుంచి సోనియా డిశ్చార్జ్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

న్యూఢిల్లీ,మార్చి31 : కాంగ్రెస్ సీనియర్ నేత సోనియాగాంధీ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఇటీవల అస్వస్థతకు గురయ్యారు. వాతావరణ మార్పుల వల్ల ఆమె పొట్ట, మూత్రనాళ ఇన్ఫెక్షన్‌కు గురవ్వడంతో చికిత్స కోసం కుటుంబ సభ్యులు సర్ గంగా రామ్ ఆసుపత్రిలో చేర్పించారు. ఆరోగ్యం మెరుపడిన తర్వాత మంగళ వారం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఆమె తదుపరి చికిత్స ఇంటివద్దే కొనసాగుతుందని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి.మార్చి 24న చికిత్స కోసం సోనియా గాంధీ ఆసుపత్రిలో చేరారు. ఆమెకు డాక్టర్

11లో

### బెంగాలీలను బిజెపి
# అవమానం చేస్తోంది

- నా ముఖం చూసి మాత్రమే ఓటేయండి
- సెంటిమెంట్ మాటలతో మమత ప్రచారం



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కోల్‌కతా,మార్చి31 : భారతీయ జనతా పార్టీ పై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ నిప్పులు చెరిగారు. బీజేపీని 'అనాగరిక' పార్టీగా అభివర్ణించారు. దేశంలోని బెంగాలీ మాట్లాడే వలస కార్మికులను టార్గెట్ చేస్తున్నారని, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో వారిని వేధింపులు, అవమానాలకు గురిచేస్తున్నారని ఆరోపించారు. బాంకురాలో మంగళవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో మమతా బెనర్జీ ప్రసంగించారు. టీఎంసీ అభ్యర్థులు ఎవరనేది కాకుండా తన నాయకత్వాన్ని మాత్రమే చూడాలని ఈ సందర్భంగా ఓటర్లను మమతాబెనర్జీ కోరారు. 294 నియోజకవర్గాల్లోనే తననే అభ్యర్థిగా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఓటర్ల జాబితాలో అవకతలను ప్రధానంగా ఆమె తన ప్రసంగంలో ప్రస్తావిస్తూ, ఒకేరోజు 30,000 అప్లికేషన్లు దాఖలైనట్టు పార్టీ నేత అభిషేక్ బెనర్జీ వద్ద సమాచారం ఉందని తెలిపారు. బెంగాల్ ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసేందుకు బిహార్, రాజస్థాన్, హర్యానా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల నుంచి ఓటర్లను బీజేపీ దిగుమతి చేసుకునేందుకు ప్రయత్నాలు సాగిస్తోందని ఆరోపించారు. 'బిహార్‌లో చేసినట్టుగానే రైల్వేలను ఉపయోగించుకుని బయట ప్రాంతాల నుంచి ఓటర్లను రప్పించేందుకు బీజేపీ ప్లాన్ చేస్తోంది' అని అన్నారు. భారత ఎన్నికల కమిషన్‌పై మమతా బెనర్జీ తీవ్ర ఆరోపణలు చేశారు. బీజేపీ చెప్పినట్టు ఈసీఐ నడుచుకుంటోందని, బీజేపీ-ఈసీ కలిసి ప్రజాస్వామిక, రాజ్యాంగ హక్కులను ఊడలాక్కుంటాయని

11లో

### మూసీపై ఆన్‌లైన్లో
# ప్రజాభిప్రాయ సేకరణ



- నిర్వాసితులు, డిఫెన్స్ భూములపై సంప్రదింపులు
- విలువైన సూచనలు చేసిన వారితో సబ్ కమిటీ భేటీ
- 24 గంటలూ అందుబాటులో కేబినెట్ సబ్ కమిటీ
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్,మార్చి31 : మూసీ పునరుజ్జీవ పనులను ప్రజాస్వామ్యయుతంగా చేపడుతున్నామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. మూసీపై ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీ సమావేశం సోమవారం సచివాలయంలో జరిగింది. మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.మార్చి 31 నుంచి ఏప్రిల్ 15 వరకు ఆన్ లైన్ లో మెయిల్ ఐడీ ద్వారా మూసీ పునరుజ్జీవంపై ప్రజల అభిప్రాయాలు స్వీకరిస్తామని తెలిపారు. ఆన్ లైన్ లో వచ్చిన విలువైన సలహాలు,

11లో

## ట్యాంక్ బండ్ శివకు 5లక్షల ఆర్థిక సాయం



- అందచేసిన సిఎం రేవంత్ రెడ్డి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి31 :ట్యాంక్ బండ్ శివకు ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాయం అందించారు. కుటుంబానికి రూ.5 లక్షలు ఆర్థికసాయంతో

11లో

### అసెంబ్లీలో సమస్యలు
## చర్చకు రాకుండా చేశారు



- కేరళ ప్రచారం కోసం 30ననే అసెంబ్లీ వాయిదా
- కాళేశ్వరంపై కేంద్రమంత్రి వ్యాఖ్యలు సరికావు
- మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నేత హరీష్ రావు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31 : ప్రజా సమస్యలు చర్చకు రాకుండా వివిధ కారణాలతో అసెంబ్లీ సమయాన్ని వృథా చేశారని మాజీ మంత్రి, డిప్యూటీ ఎ÷-లోర్ లీడర్ హరీష్ రావు అన్నారు. అసెంబ్లీని ఇష్టం వచ్చినట్లు నడిపారని.. అసెంబ్లీలో టీ బ్రేక్ అని చెప్పి, ముఖ్యమంత్రి ఢిల్లీ నుండి వస్తున్నాడని ఒకరోజు, కేరళ నుండి వస్తున్నాడని ఒకరోజు.. నాలుగు గంటలు వృథా చేశారన్నారని ఆరోపించారు. మీడియా సమావేశంలో హరీష్ రావు మాట్లాడుతూ.. ఒకరోజు పెండ్లి ఉందని పోతరు, ఒకరోజు ఫైనాన్స్ మినిస్టర్ ప్రిపేర్ అవుతున్నాడని అని సభ ఆపేస్తారు. అసలు సభకు వచ్చి ప్రిపేర్ అవుతారా, ప్రిపేర్ అయ్యాక సభకు వస్తారా..? అని హరీష్ రావు ప్రశ్నించారు. ఒకరోజు విద్యుత్ ఉద్యోగులకు చెక్కులు ఇవ్వాలని 4 గంటలు వృథా చేశారని.. మండిపడ్డారు. కేరళ ఎన్నికల కోసం శాసనసభని 30వ తేదీనే బంద్ పెట్టారు. కేరళ ఎన్నికలు మీకు అవసరం ఏమో..?

11లో

## ఆటో సర్వీసులకు గ్యాస్ కొరత

- తక్షణమే సమస్య పరిష్కరించండి
- కేంద్రమంత్రి హరిదీప్ సింగ్ పూరికి ఉత్తమ్ లేఖ

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



హైదరాబాద్,మార్చి31: హైదరాబాద్‌లో ఎల్‌పీజీ ఆటోరిక్షాలు ఎదుర్కొంటున్న గ్యాస్ కొరతపై కేంద్ర మంత్రి హరిదీప్ సింగ్ పూరికి రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లేఖ రాశారు. ఆటో కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే అదనపు ఎల్‌పీజీ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. గృహ అవసరాల కోసం డొమెస్టిక్ ఎల్‌పీజీ సరఫరా 100 శాతం కొనసాగించాలని కోరారు. కమర్షియల్ ఎల్‌పీజీ పంపిణీపై కేంద్ర మార్గదర్శకాలు అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో ఆటో ఎల్‌పీజీ రంగం తీవ్రంగా ప్రభావితమైందన్నారు.

11లో

### శ్రీశైలంలో అక్రమంగా
## విద్యుత్ ఉత్పత్తి

- నిబంధనలు ఉల్లంఘిస్తున్న ఎపి ప్రభుత్వం
- మండిపడ్డ మంత్రి జూపల్లి కృష్ణారావు



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్,మార్చి31 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీశైలం నుంచి అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తోందంటూ మంత్రి జూపల్లి కృష్ణారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతో వేసివి నీటికి కటకట ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. శ్రీశైలం ప్రాజెక్టులో పవర్ జెనరేషన్ చేయొద్దని నిబంధన ఉందని.. ట్రయిల్స్ చేయొద్దని జీవో

11లో

### ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి
## సీఐడీ నోటీసులు

- 4వ తేదీన విచారణకు హాజరు కావాలని ఆదేశాలు



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్,మార్చి31 :బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు పంపింది. జనవరి 29వ తేదీన సమ్మక్క సారక్క జాతర దగ్గర జరిగిన గొడవలో కరీంనగర్ కమిషనర్ పై వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడని పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును సీఐడీకి అప్పగించడంతో ఏప్రిల్ 4వ తేదీన హైదరాబాద్ నగరంలో ఉన్న సీఐడీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని

11లో

### హైదరాబాద్‌లో
## జయలలిత ఇల్లు సీజ్

- ఇంటిపన్ను చెల్లించకపోవడంతో చర్యలు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి31 : తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, దివంగత జయలలితకు చెందిన ఇల్లు సీజ్ చేశారు. ఇంటిపన్ను బకాయిలు చెల్లించకపోవడంతో ఈ చర్య తీసుకున్నారు. హైదరాబాద్‌లో ఉన్న ఆమె ఇంటిని జీహెచ్ఎంసీ అధికారులు సోమవారం సీజ్ చేశారు. శ్రీనగర్ కాలనీలో ఉన్న ఆమె ఇంటికి సంబంధించిన ఆస్తి పన్ను బకాయిలు చెల్లించకపోవడంతో అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. జీహెచ్ఎంసీ అధికారులు ఫిబ్రవరిలోనే ఆస్తిపన్ను బకాయిలపై నోటీసులు

11లో

### పసుపు రైతులకు
# ప్రభుత్వం భరోసా

- తడిసిన పసుపు కొనుగోళ్లకు నిర్ణయం
- మార్కెట్‌యార్డు అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)


హైదరాబాద్,మార్చి31: పసుపు రైతులకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. తేమ కలిగిన పసుపును కోతలు లేకుండా కొనుగోలు చేస్తామన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దన్నారు. రైతులను ఇబ్బంది పెడితే మార్కెట్ అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిజామాబాద్ మార్కెట్‌కు పసుపు భారీగా వస్తోంది. 1,500 టార్పాలిన్ల పంపిణీ కోసం బిడ్డింగ్ పూర్తి చేశాం. పసుపు కొనుగోళ్లు వేగంగా చేపట్టాలని అధికారులను ఆదేశించాం. మేలు రకం పసుపు పంటకు ప్రభుత్వం ఖరారు చేసిన ధర చెల్లిస్తున్నాం. రైతులకు చెల్లింపులు సక్రమంగా జరగాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశాం అని తుమ్మల పేర్కొన్నారు. మంగళవారం నాడు మీడియాతో మాట్లాడిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు...ఈ మేరకు పసుపు రైతులకు ఊరటనిస్తూ కీలక ఆదేశాలు జారీ చేశారు. అకాల వర్షాలతో పసుపు పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని చెప్పారు. తడిసిన పసుపును కోతలు లేకుండా కొనుగోలు చేయాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. తేమ పేరుతో

11లో

## మంచిరేవులలో నాగిరెడ్డి కుంట కబ్జా

రంగంలోకి దిగి ఫెన్సింగ్ వేసిన హైడ్రా

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



హైదరాబాద్,మార్చి31 :భాగ్యనగరంలో ప్రభుత్వ ఆస్తులను కబ్జా చేస్తున్న వారిపై హైడ్రా కొరడా ఝుళిపిస్తోంది. ప్రజల ఫిర్యాదుల మేరకు స్పందిస్తూ, రియల్ ఎస్టేట్ మాఫియా , అక్రమ కట్టడాల నుంచి కీలక ప్రాంతాలను స్వాధీనం చేసుకుంటోంది. రాజేంద్రనగర్ పరిధిలోని మంచిరేవుల నాగిరెడ్డి కుంట చెరువు వద్ద రియల్ ఎస్టేట్ సంస్థలు చేస్తున్న భారీ అక్రమాలను హైడ్రా అడ్డుకుంది. చెరువు ఉనికిని మాయం చేసేందుకు చుట్టూ టిన్ షీట్లు కప్పి లోపల కబ్జా చేసే ప్రయత్నాన్ని అధికారులు భగ్నం చేశారు. అక్రమంగా నిర్మించిన షెడ్లను తొలగించి, చెరువు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. అంతే కాకుండా, ఇది ప్రభుత్వానికి చెందిన చెరువు స్థలం అని తెలియజేస్తూ హైడ్రా బోర్డులను ప్రతిష్టించారు. ట్రాఫిక్ సమస్యలకు ప్రధాన కారణమవుతున్న గండిమైసమ్మ-మియాపూర్ ప్రధాన రహదారిపై హైడ్రా కీలక చర్యలు తీసుకుంది. 150 ఫీట్ల వెడల్పు ఉండాల్సిన ఈ రహదారిని ఆక్రమించి అక్రమంగా నిర్మించిన 10 షాపులను అధికారులు కూల్చివేశారు. ఈ ఆక్రమణల వల్ల వాహనదారులకు తీవ్ర అంతరాయం కలుగుతోందని స్థానికులు ఫిర్యాదు చేయడంతో అధికారులు స్పందించారు. అయితే, ఈ కూల్చివేతలు ఆకస్మికంగా కాకుండా, రెండు నెలల ముందే నోటీసులు జారీ చేసి నిబంధనల ప్రకారమే నిర్వహించినట్లు హైడ్రా వెల్లడించింది. దీనితో ప్రయాణికులకు ట్రాఫిక్ కష్టాల నుంచి విముక్తి లభించింది.ఘటకేసర్ పరిధిలోని అవుషాపూర్‌లో 1440 గజాల విలువైన పార్కు స్థలాన్ని హైడ్రా రక్షించింది. ఒక

11లో




# మహిళలకు శక్తినిచ్చిన పథకం మహాలక్ష్మి

**- మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతోంది - ఉచిత ఆర్టీసీ ప్రయాణం ఒక వరం**

**- పథకంపై గ్రామ గ్రామానా అవగాహన కల్పించాలి - జిల్లాలో సక్సెస్ ఫుల్ గా పథకం సద్వినియోగం**

**- మహిళలు అన్ని రంగాల్లో ఆర్థిక అభివృద్ధి సాధించాలి - జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కరీంనగర్, మార్చి 31: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి పథకం జిల్లాలో విజయవంతంగా అమలవుతోందని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. మహిళలకు మరింత శక్తిని అందించిన ఈ పథకం, వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతోందన్నారు. ఆర్టీసీలో మహాలక్ష్మి పథకం కింద 290 కోట్ల ఉచిత ప్రయాణాల ద్వారా పదివేల కోట్ల ప్రయాణ చార్జీలు ఆదా అవడంతో కరీంనగర్ బస్టాండ్ లో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం వల్ల మహిళలు ఆర్థికంగా ప్రయోజనం పొందడమే కాకుండా, ఉపాధి, విద్య, వైద్యం వంటి రంగాల్లో అవకాశాలను సద్వినియోగం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. మహిళలు, విద్యార్థులు కార్యాలయాలకు, పాఠశాలలకు వివిధ పనుల కోసం వెళ్లేందుకు మహాలక్ష్మి పథకాన్ని వినియోగించుకుంటున్నారని పేర్కొన్నారు. గ్రామ గ్రామానా ఈ పథకం పై మరింత విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆమె సూచించారు. జిల్లాలో మహాలక్ష్మి పథకం సక్సెస్‌ఫుల్‌గా అమలవుతూ మహిళల సాధికారతకు బలమైన వేదికగా నిలుస్తోందని కలెక్టర్ వెల్లడించారు. మహాలక్ష్మి పథకం మహిళల ఆర్థిక అభివృద్ధిలో వినూత్నమైన మార్పు తీసుకొచ్చిందని తెలిపారు. ఈ పథకం గొప్ప మైలురాయి సాధించిందని, మహిళలు అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. మహిళలు ఫ్యామిలీ ఫంక్షన్లు, కార్యాలయాలకు వెళ్లేందుకు పర్యాటక ప్రాంతాలు సందర్శించేందుకు, సమావేశాలకు, మహాలక్ష్మి పథకాన్ని వినియోగించుకోవాలని కోరారు. కరీంనగర్ జిల్లాలో మహాలక్ష్మి పథకం ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటివరకు 6.91 కోట్ల మంది మహిళా ప్రయాణీకులు ఉచితంగా ప్రయాణించారని తెలిపారు. ఉచిత ప్రయాణం ద్వారా మహిళ ప్రయాణీకులు రూ. 308.84 కోట్ల లబ్ది పొందారని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఈ పథకంపై విస్తృతంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు, మహిళలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు మహిళా ప్రయాణీకులను అధికారులు సన్మానించారు. ఇంకా ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ లక్ష్మి కిరణ్, ఆర్డిఓ కే.మహేశ్వర్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, మెప్మా పీడీ స్వరూప రాణి, ఆర్టీసీ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పగిడిమర్రి సోలోమన్, కరీంనగర్ రీజినల్ మేనేజర్ బి.రాజు, డిప్యూటీ రీజినల్ మేనేజర్లు పి.మల్లేశం, ఎస్.భూపతిరెడ్డి, వన్ డిపో మేనేజర్ విజయ మాధురి, పర్సనల్ ఆఫీసర్ సంపత్, అకౌంట్స్ ఆఫీసర్ రవికుమార్, పలువురు ఆర్టీసీ అధికారులు, సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.



# ఉద్యోగ విరమణ పొందిన ముగ్గురు పోలీసు అధికారులకు ఘన సన్మానం

## సేవలు ఆదర్శనీయం - ఎస్పీ రోహిత్ రాజు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)


భద్రాద్రి-కొత్తగూడెం, మార్చి 31: పోలీస్ శాఖలో దీర్ఘకాలంగా సేవలందించి పదవీ విరమణ పొందిన ముగ్గురు అధికారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఘనంగా సత్కరించారు. మంగళవారం ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఇద్దరు ఎస్సైలు, ఒక ఏఆర్ హెడ్ కానిస్టేబుల్‌ను శాలువాలు, పూలమాలతో సన్మానించారు. కొత్తగూడెం త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ 37 ఏళ్ల సేవ అనంతరం పదవీ విరమణ పొందిన ఎస్సై మీర్జా కమల్‌షా బేగ్, దమ్మపేట పోలీస్ స్టేషన్‌లో సేవలందించిన ఎస్సై వంక రామరాఘవయ్య, జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో పనిచేసిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ పరిశిక మల్లికార్జునరావు పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో వారి సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో సంతోషంగా జీవితం గడపాలని ఆకాంక్షించారు. సీనియర్ అధికారుల అనుభవాలను యువ సిబ్బంది స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. అలాగే, రిటైర్డ్ సిబ్బందికి ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే తెలియజేయాలని, ప్రభుత్వం నుంచి అందాల్సిన ప్రయోజనాలు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టుతూ వ్యాయామం, యోగా, ధ్యానం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ అధికారులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మంజ్యా నాయక్, ఎస్బీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, ఎంటీఓ సుధాకర్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణ, జిల్లా పోలీస్ అధికారుల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 2 నుండి నిర్వహించే గ్రామ, వార్డు సభలను విజయవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

రంగారెడ్డి, మార్చి 31 : ఏప్రిల్ 2 నుండి నిర్వహించే గ్రామ, వార్డు సభలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులు, ఆర్డీఓలు, ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ వార్డు సభలు సమార్ధవంతంగా నిర్వహించాలని, పాఠశాల/పంచాయతీభవన్/బహిరంగ ప్రదేశం/ ఏదైనా ఇతర అనువైన వేదికను ఏర్పాటు చేసి ఉదయం 10 గంటలకు ప్రారంభించాలని, గ్రామ వార్డు సభలలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని, మంత్రులకు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలకు ముందస్తు సమాచారం ఇవ్వాలని, సభలను రాష్ట్ర గీతంతో ప్రారంభించాలని, ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించాలని, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు చదివి వినిపించాలని సూచించారు. ప్రస్తుతం అమలులో ఉన్న సంక్షేమ అభివృద్ధి పథకాల పై చర్చించాలని, గ్రామ సభలలో సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శులు సంబంధిత శాఖల అధికారులు గ్రామ పెద్దలు స్వయం సహాయక సంఘాల సభ్యులు యువత రైతులు మహిళా సంఘాలు స్వచ్ఛంద సంస్థలు ఉండేలా చూడాలని సూచించారు. మహిళలు వృద్ధులు కూర్చునేందుకు



ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయాలని, ప్రదర్శన కోసం స్క్రీన్ మరియు ప్రొజెక్టర్ ఏర్పాటు చేయాలని, త్రాగునీరు, నీడ కోసం ఏర్పాట్లు చేయాలని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభ బ్యానర్ ప్రదర్శించాలని సూచించారు. అధికారులు అందరూ సమన్వయంతో పని చేసి గ్రామ సభలను విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, ఆర్డీఓలు, జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణ రెడ్డి, డిపిఓ సురేష్ మోహన్, సిపిఓ సౌమ్య, సంక్షేమ శాఖల అధికారులు రామరావు, నవీన్ కుమార్ రెడ్డి, కేషు రామ్, పద్మావతి, పిడి డీఆర్డీఏ శ్రీలత, జీఎం ఇండస్ట్రీస్ శ్రీలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారి ఉషా, ఉద్యానవన శాఖ అధికారి సురేష్, మత్సశాఖ అధికారి పూర్ణిమ, పిడి హౌసింగ్ చంప్లా నాయక్, విద్యాశాఖ అధికారి సుశిందర్ రావు, ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# నేడు లేబర్ కోడ్‌ల రద్దు కోసం 'బ్లాక్ డే' ధర్నా: ఐఎఫ్‌టియు

**- కార్మికులు భారీగా పాల్గొని నిరసన విజయవంతం చేయాలని విజ్ఞప్తి**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

భద్రాద్రి-కొత్తగూడెం, మార్చి 31: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, ఏప్రిల్ 1న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించే 'బ్లాక్ డే' నిరసన ధర్నాలో కార్మికులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు) రాష్ట్ర నాయకుడు గౌరీ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. కొత్తగూడెం రైటర్ బస్తిలోని ఐఎఫ్‌టియు కార్యాలయం లో మంగళవారం నిర్వహించిన ఏరియా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పాత కార్మిక చట్టాలను రద్దు చేసి కొత్త కోడ్‌లను తీసుకురావడం కార్మిక హక్కులకు విఘాతం కలిగిస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఈ కోడ్‌లను రాష్ట్రాలపై బలవంతంగా అమలు చేయాలని ఆదేశించడం అన్యాయమని పేర్కొన్నారు. ఈ చర్యల వల్ల కార్మిక వర్గం హక్కులు దెబ్బతింటాయని, కార్పొరేట్ వర్గాలకు అనుకూలంగా మారుతుందని ఆరోపించారు. ఏప్రిల్ 1న రాష్ట్రవ్యాప్తంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా భద్రాద్రి జిల్లాలో నిర్వహించే 'బ్లాక్ డే' ధర్నాలో అన్ని కార్మిక సంఘాలు ఐక్యంగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఐఎఫ్‌టియు కొత్తగూడెం ఏరియా కమిటీ అధ్యక్షుడు మోత్కూరి మల్లికార్జునరావు, కార్యదర్శి సంజు, నాయకులు రాధ, కరుణ, రాజేశ్వరి, శరత్, అవినాష్, నాగలక్ష్మి, జీవన్ పాల్గొన్నారు.

# మునిసిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలి:: జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మహబూబాబాద్ టౌన్, మార్చి 31: పట్టణాల అభివృద్ధి కోసం అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సూచించారు. మంగళవారం మహబూబాబాద్ పట్టణంలోని మున్సిపల్ సమావేశ మందిరంలో నిర్వహించిన మహబూబాబాద్ మున్సిపల్ ప్రత్యేక బడ్జెట్ సమావేశానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ మునిసిపల్ చట్టం-2019 పై ప్రతి ఒక్క వార్డు కౌన్సిలర్లు, అధికారులు అవగాహన ఉండాలని, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం స్థానిక సంస్థల అభివృద్ధికి బడ్జెట్ ప్రణాళికలను సమర్థవంతంగా రూపొందించి అమలు చేయాలని,పట్టణ అభివృద్ధిలో భాగంగా మౌలిక సదుపాయాల కల్పన, పారిశుద్ధ్య నిర్వహణ,త్రాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో మొదటిసారిగా పాల్గొన్న కౌన్సిల్ సభ్యులను అభినందించారు.

**ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99**

రోజుల కార్యక్రమంను మున్సిపాలిటీలలో సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు.పట్టణం పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, అందుకు మున్సిపల్ సిబ్బంది కృషి చేయడంతో పాటు ప్రజా ప్రతినిధులు కూడా వార్డుల్లో పర్యటిస్తూ చెత్త తొలగింపు, డ్రైనేజీలను శుభ్రపరచడం, రోడ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.మునిసిపాలిటీ 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.92 కోట్ల 68 లక్షల 69 వేల ఆదాయం,రూ.92 కోట్ల 66 లక్షల 70 వేల వ్యయంతో బడ్జెట్ ను ఆమోదించారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, చైర్పర్సన్ జ్యోతి రమేష్, వైస్ చైర్పర్సన్ సూర్ణపు సోమయ్య, వార్డు కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.



# సత్తుపల్లి మున్సిపాలిటీలో ఏసీబీ సోదాలు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

సత్తుపల్లి, మార్చి 31 : ఖమ్మం జిల్లా సత్తుపల్లి మున్సిపాలిటీలో మంగళవారం ఏసీబీ సోదాలు నిర్వహిస్తోంది. గత రెండేళ్ల కాలంలో జరిగిన అవినీతిని సత్తుపల్లి పట్టణానికి చెందిన ఓ వ్యక్తి ఫిర్యాదు మేరకు టౌన్ ప్లానింగ్,రెవెన్యూ,ఆర్.ఐ.ఇంజనీరింగ్, అకౌంట్స్, పారిశుద్ధ్యం, బిల్ కలెక్టర్ విభాగం, డిపార్ట్మెంట్లో పలు విభాగాలుగా విడిపోయి సుమారు 15 మంది ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. పలు విభాగాల్లో జరిగిన అవినీతి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. మార్చి 31 కావటం మరోపక్క ఏసీబీ సత్తుపల్లి మున్సిపాలిటీలో సోదాలు నిర్వహించటం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. మున్సిపాలిటీలో సిబ్బందిని బయటికి రాకుండా వారి వద్ద ఉన్న సెల్ ఫోన్లు సేకరించి ఒక్కొక్కరిని క్షుణ్ణంగా ప్రశ్నిస్తున్నారు. మంగళవారం రాత్రి వరకు ఏసీబీ అధికారులు వివరాలు వెల్లడించే అవకాశం ఉందని విశ్వసనీయ సమాచారం. మరో ఏసీబీ బృందం సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్ కె. నరసింహ ఇంట్లో సోదాలు నిర్వహిస్తున్నారు.

# కేంద్రీయ విద్యాలయ స్థల ఎంపికలో రాజకీయాలు తగవు

**- స్థానిక ఎమ్మెల్యే వైఖరితో పేద విద్యార్థులకు నష్టం - జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్**







(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జగిత్యాల, మార్చి 31 : కేంద్రీయ విశ్వవిద్యాలయంలో పేద విద్యార్థులు చదువుకోవడం జగిత్యాల ఎమ్మెల్యేకు ఇష్టం లేదా.. లేక కేంద్రీయ విశ్వవిద్యాలయమే రావడం ఇష్టం లేదా అని జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ప్రశ్నించారు. జగిత్యాల నియోజకవర్గనికి కేటాయించిన కేంద్రీయ విశ్వవిద్యాలయనికి చల్గల్ గ్రామంలో కేటాయించిన స్థలాన్ని దావ వసంత సురేష్ బిఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నూతన విద్యా సంవత్సరం మరికొన్ని రోజుల్లో ప్రారంభమవుతుండగా, కేంద్రీయ విశ్వవిద్యాలయానికి స్థల ఎంపికలో స్పష్టత లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. కేంద్రీయ విశ్వవిద్యాలయంలో చదువుకోవడం అనేది చాలా గొప్ప అవకాశం అని, అలాంటి అవకాశం మన జగిత్యాల నియోజకవర్గంకు రావడం అదృష్టమని అన్నారు. పేద విద్యార్థులు కూడా గొప్పగా చదువుకోవాలని తల్లిదండ్రులకు కోరిక ఉంటుందని, అలాంటి విద్యకు జగిత్యాల ఫిరాయింపు ఎమ్మెల్యే అడ్డు తలుగుతున్నడని అన్నారు. స్థల ఎంపికలో కూడా రాజకీయం చేస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు నష్టం వాటిల్లే విధంగా చేస్తున్న జగిత్యాల ఎమ్మెల్యే వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. జగిత్యాల నియోజకవర్గంలోనే కేంద్ర విశ్వవిద్యాలయం ఉండాలి.. అది కూడా ప్రజలందరికీ అందుబాటులో ఉండే చల్ గల్ గ్రామం ప్రాంతంలోనే ఉండాలని అన్నారు. అధికారులు గానీ ప్రభుత్వానికి గాని నిమ్మకు నీరెత్తినట్టుగా ఉన్నారని అన్నారు. జగిత్యాల నియోజకవర్గంలో ఉన్న పేద విద్యార్థులకు ఉన్నత విద్యా అందించాలని, నవోదయ, కేంద్ర విద్యాలయాలు రావాలని కేసీఆర్ హయాం నుండే ప్రపోజ్ చేస్తే అప్పటినుంచి జరుగుతున్న ప్రయత్నంలో భాగంగానే జగిత్యాలకు కేంద్ర విశ్వవిద్యాలయం ఫలించడం నిజంగా సంతోషకరమైన విషయం అని అన్నారు. కేంద్రీయ విశ్వవిద్యాలయానికి రాజకీయ రంగులు పూయకుండా విద్యార్థుల జీవితాలకు నష్టం కలగకుండా త్వరగా స్థల ఎంపిక చేసి పనులు ప్రారంభించాలని అన్నారు. రాజకీయ కొట్లాటల మధ్యల విద్యార్థుల జీవితం ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉందని అన్నారు. పక్క జిల్లాల్లో కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని, ఇక్కడ ఎందుకు జాప్యం జరుగుతుందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ మండల అధ్యక్షుడు అయిల్నేని ఆనంద్ రావు, మాజీ పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి ఆసిఫ్, బిఆర్ఎస్ నాయకులు ఎల్ల రాజన్న, నలువాల తిరుపతి, పూదరి శ్రీను, బాలే చందు, చెట్లపల్లి మోహన్ రెడ్డి, పిండం శ్రీను, బొల్లారపు ముత్యం, మహేష్, గంగారం, ఎండీ షేర్, ఎండీ సైఫ్, నరసయ్య, గంగారం, బొల్లారపు గంగాధర్ రెడ్డి, రంజిత్, సంకీర్తన్, సంజయ్, రవి, గంగారం తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



మహబూబాబాద్ టౌన్, మార్చి 31 : ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహబూబాబాద్ పట్టణంలో వెంకటేశ్వర బజార్ లోని పద్మశాలీ కమ్యూనిటీ హాల్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ పరిధిలో మంగళవారం ఏర్పాటు చేసిన స్పెషలిస్ట్ వైద్యుల సేవల శిబిరాన్ని జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ స్నేహ శబరీష్ సందర్శించారు. ఈ సందర్భంగా శిబిరంలో రోగులకు అందుతున్న వైద్య సేవలపై పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మౌనికను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహబూబాబాద్ పట్టణ ప్రజలు అందుబాటులో ఉన్న స్పెషాలిటీ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్, స్థానిక కార్పొరేటర్ గద్దె నీరాజరాణి,తహసీల్దార్, ప్రోగ్రాం అధికారి సారంగం, డాక్టర్ మౌనిక, డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ఆరోగ్య విద్యా బోధకులు రాజు, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి యాజమాన్యంతో సిఎంఓఏఐ సమావేశం

## సమస్యల పరిష్కారానికి యాజమాన్యం హామీ

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31 : సింగరేణి సంస్థలో అధికారుల సమస్యల పరిష్కారంపై కీలక ముందడుగు పడింది. మంగళవారం హైదరాబాద్ లోని సింగరేణి భవన్‌లో కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సిఎంఓఏఐ) కమిటీ సభ్యులతో సింగరేణి యాజమాన్యం సమావేశమైంది. ఈ సమావేశానికి సంస్థ సిఎండి బుద్ద ప్రకాష్ జ్యోతి, డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనాయణ, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కొప్పుల వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (ఈ అండ్ ఎం) ఎం. తిరుమల రావు హాజరై, అధికారుల సమస్యలపై చర్చించారు. సమావేశంలో అధికారుల తరఫున ఉంచిన పలు కీలక సమస్యలపై యాజమాన్యం సానుకూలంగా స్పందించడం గమనార్హం. ముఖ్యంగా పే అప్‌గ్రేడేషన్ అంశంపై సమగ్రంగా అధ్యయనం చేసేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి, తక్షణమే కోల్ ఇండియా లిమిటెడ్‌కు ప్రతిపాదనలు పంపేలా చర్యలు తీసుకుంటామని సిఎండి తెలిపారు. అలాగే, అధికారులకు రావాల్సిన పనితీరు ప్రోత్సాహక రుసుములు (పీఆర్పీ) బకాయిల చెల్లింపుల విషయంలో ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులను త్వరలోనే కలిసి, వీలైనంత త్వరగా చెల్లింపులు జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇతర పెండింగ్ సమస్యల పరిష్కారానికి కూడా



త్వరలో స్ట్రక్చర్ మీటింగ్ నిర్వహించి, అన్ని అంశాలను సమగ్రంగా చర్చించి నిర్ణయాలు తీసుకుంటామని యాజమాన్యం వెల్లడించింది. ఈ సమావేశంలో సిఎంఓఏఐ ఎస్.సి.సి.ఎల్. బిఈసి అధ్యక్షుడు టి.లక్ష్మీపతి గౌడ్, ప్రధాన కార్యదర్శి పెద్ది నరసింహులు, సంయుక్త ప్రధాన కార్యదర్శి రాజగోపాల్, కోశాధికారి నరేష్‌తో పాటు వివిధ ఏరియాల ప్రతినిధులు కోల మల్లేశం (ఆర్జీ-1), కోల శ్రీనివాస్ (ఆర్జీ-3), నజీర్ (భూపాలపల్లి), మదన్నాయక్ (మణుగూరు), శివ (ఇల్లందు), పంతుల (ఎస్టీపీపీ), కె.వి. రెడ్డి (శ్రీరాంపూర్), రమేష్ (మందమర్రి), మురళి (బెల్లంపల్లి) తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం యాజమాన్యం సానుకూల వైఖరిపై అసోసియేషన్ ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేస్తూ, సిఎండితో పాటు అందరు డైరెక్టర్లు, జీఎం (కో-ఆర్డినేషన్)లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశం ద్వారా అధికారుల సమస్యల పరిష్కారానికి దిశా నిర్దేశం లభించిందని, త్వరలోనే అనుకూల ఫలితాలు వస్తాయని ఆశాభావం వ్యక్తమవుతోంది.

# ఆడెపు తిరుపతికి వీడ్కోలు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



గోదావరిఖని టౌన్, మార్చి 31: సింగరేణి ఆర్జీ-1ఏరియా జీఎం కార్యాలయంలో సివిల్ (క్వాలిటీ) విభాగంలో 33 సంవత్సరాలపాటు సేవలందించిన జనరల్ అసిస్టెంట్ ఆడెపు తిరుపతి ఉద్యోగ విరమణ సందర్భంగా ఘనంగా వీడ్కోలు పలికారు. మంగళవారం జీఎం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జీఎం లలిత్ కుమార్ పూలమాలలు, శాలువాలతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ తిరుపతి క్రమశిక్షణతో స్నేహపూర్వకంగా సేవలందించి అందరి మన్ననలు పొందారని ప్రశంసించారు. ఉద్యోగ విరమణ అనంతరం ఆయన జీవితం సుఖశాంతులతో, ఆయురా రోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం కుటుంబ సభ్యులు, సన్నిహితులు తిరు పతిని సన్మానించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం చంద్రశేఖర్, డీజీఎం సివిల్ వరప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఏఐటీయూసీ జీఎం ఆఫీస్ ప్రతినిధి రాజు, సిఎంఓఐ ప్రతినిధి శ్రావణ్ కుమార్, డీజీఎం ఫైనాన్స్ ధనలక్ష్మీ భాయి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ హన్మంతరావు, మోహన్ రావు, వేణు, ఫిరోజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి ధాన్యం ప్రతి గింజ కొనుగోలు చేయాలి

## భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

భద్రాద్రి-కొత్తగూడెం, మార్చి 31 : యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహిస్తూ రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలని భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. మంగళవారంకలెక్టరేట్ ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ తో కలసి కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జ్‌లు, వ్యవసాయ, సహకార, డీఆర్‌డీఏ, తూనికలు-కొలతలు, రవాణా, మార్కెటింగ్ శాఖ అధికారులు, సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 1.87 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా ఉండగా, 168 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఏ గ్రేడ్‌కు రూ.2389, బి గ్రేడ్‌కు రూ.2369 ధరలతో పాటు సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వనున్నట్లు చెప్పారు. కేంద్రాల్లో రైతులకు నీడ, తాగునీరు, సౌకర్యాలు కల్పించాలని, టోకెన్ విధానం అమలు చేసి రద్దీ నియంత్రించాలని సూచించారు. అక్రమ రవాణా నివారణకు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నాణ్యతా




ప్రమాణాలు పాటించని లేదా రైతులను ఇబ్బందులకు గురిచేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, కొత్తగూడెం ఆర్డీఓ మధు, పౌర సరఫరాల సంస్థ మేనేజర్ త్రినాధ్ బాబు, పౌర సరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, వ్యవసాయ అధికారి బాబురావు, తూనికలు-కొలతల అధికారి మనోహర్, మార్కెటింగ్ అధికారి నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఎఫ్ఎల్ఎస్ సర్వే విజయవంతం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



కరీంనగర్, మార్చి 31 : జిల్లాలో ఎంపిక చేసిన 8 పాఠశాలల్లో ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ సర్వే (ఎఫ్ఎల్ఎస్)-2026ను మంగళవారం విజయవంతంగా నిర్వహించారు. ఈ పరీక్షకు మొత్తం 40 మంది విద్యార్థులు హాజరుకాగా, పరీక్ష ప్రక్రియ సజావుగా జరిగింది. సంబంధిత మండల విద్యాధికారులు ఎంపిక చేసిన పాఠశాలలను సందర్శించి ఎఫ్ఎల్ఎస్ నిర్వహణను పర్యవేక్షించారు. అకాడెమిక్ మానిటరింగ్ ఆఫీసర్ కె. అశోక్ రెడ్డి వేదం, సిఎస్ఐ పాఠశాలలను సందర్శించి పరీక్ష నిర్వహణను సమీక్షించారు. అలాగే అదనపు కలెక్టర్, జిల్లా విద్యాధికారి అశ్విని తానాజీ వాకడే కేంద్రీయ విద్యాలయంను సందర్శించి పరీక్ష నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లు, విద్యార్థులతో మాట్లాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల విద్యాధికారి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ పంకజ్ పాల్గొన్నారు. పరీక్ష నిర్వహణపై అదనపు కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేశారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఎలాంటి త్యాగాలకైనా సిద్ధం

- టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు మారం, ప్రధాన కార్యదర్శి ముజీబ్
- అట్టహాసంగా టీఎన్జీవోస్ కేంద్ర సంఘం ప్రమాణ స్వీకారోత్సవం
- ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఖమ్మం నుంచి జయపాల్ -సన్మానం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఖమ్మం, మార్చి 31:ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఏ త్యాగనికైనా సిద్ధమని టీఎన్జీవోస్ అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం.ముజీబ్ హుస్సేనీ పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ నాంపల్లిలోని టీఎన్జీవో భవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రమాణ స్వీకారం చేశారు. టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులుగా మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సంగతి విధితమే. ఈ సందర్భంగా వారు భాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం జిల్లాకు కూడా రాష్ట్ర కార్యవర్గం లో ప్రాధాన్యత కల్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమానికి హాజరైన ఉద్యోగ సంఘ నాయకులతో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ టీఎన్జీవో సంఘం సంక్షేమం, సమస్యల పరిష్కారమే ఎజెండాగా నిర్మాణమైందని, అదే లక్ష్యంతో ఎనిమిది దశబ్దాలుగా నిరంతరం పాటుపడుతోందని చెప్పారు. నూతనంగా కార్యవర్గంలోకి వచ్చిన వారు సంఘ నియమావళికి అనుగుణంగా పనిచేయాలని సూచించారు. తమకు పదవులు ముఖ్యం కాదని, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడమే ఎజెండా అన్నారు. మాపై నమ్మకం ఉంచి మమ్ముల్ని రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు అన్ని జిల్లాల టీఎన్జీవో అధ్యక్ష, కార్యదర్శులకు కేంద్ర సంఘం కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

**కేంద్ర నాయకత్వాన్ని సన్మానించిన ఖమ్మం నేతలు:**

కాగా నూతనంగా ఎన్నికై పదవీ భాధ్యతలు స్వీకరించిన జె ఏ సి ఛైర్మన్, టిఎన్జీస్ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం. ముజీబ్ హుస్సేనీ, అసోసియేట్ అధ్యక్షులు ముత్యాల సత్యనారాయణ గౌడ్, కోశాధికారి ఉమాదేవిలను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఖమ్మం జిల్లా నిరంతరంగా శ్రమిస్తోందని, దీనికి కేంద్ర సంఘం నాయకత్వం సంపూర్ణ



మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఖమ్మం జిల్లా నుంచి కేంద్ర సంఘంలో ప్రాతినిధ్యం కల్పించినందుకు కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ఎం. ముజీబ్ హుస్సేనీ లకు జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సంఘం కార్యదర్శి జడ్. ఎస్. జయపాల్, టిఎన్జీవోస్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్, నాయకులు బిట్టా ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

**కేంద్ర సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శిగా జయపాల్:** ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి కేంద్ర సంఘంలోకి తీసుకున్న జడ్.ఎస్. జయపాల్ కు రాష్ట్ర సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి పదవిని కేటాయించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం ముజీబ్ హుస్సేనీలు జయపాల్ ను ఘనంగా సన్మానించారు. సంఘం ప్రతిష్ట ఇనుమడించేలా నడుచుకోవాలని ఆకాంక్షించారు ఈసందర్భంగా జయపాల్ మాట్లాడుతూ తనకు పదవి ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తంచేశారు. తనకు కేంద్ర సంఘంలో అవకాశం కల్పించినందుకు అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ఎం. ముజీబ్ హుస్సేనీలకు కృతజ్ఞతలు తెలిపారు. తనపేరు కేంద్ర సంఘానికి ప్రతిపాదించినందుకు ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షులు కొమరగిరి దుర్గప్రసాద్, ఇతర సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.



# "రుద్రారం గణేష్ గడ్డ ఆలయానికి 50 వేల ప్రదక్షిణ లెక్కింపు కార్డులు అందజేత"

## - మున్సిపల్ అధికారి ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్‌కు అందజేసిన కౌన్సిలర్ కిషోర్ రెడ్డి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

పటాన్ చేరు, మార్చి 31 : సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం, ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన రుద్రారం గణేష్ గడ్డ శ్రీ గణేష్ దేవస్థానానికి ఇస్నాపూర్ 12వ వార్డు కౌన్సిలర్ మచ్చ కిషోర్ రెడ్డి వినూత్నమైన సేవను అందించారు. ఆలయంలో భక్తులు మొక్కులు తీర్చుకోవడానికి చేసే ప్రదక్షిణల లెక్కింపును సులభతరం చేసేలా దాదాపు 50 వేల ప్రదక్షిణ కార్డులను ఆయన ఆలయానికి అందజేశారు. గణేష్ గడ్డ శ్రీ గణేష్ దేవస్థానంలో మున్సిపల్ అధికారి వెంకట్ కిషన్ రావు ఆధ్వర్యంలో ఈ పంపిణీ కార్యక్రమం జరిగింది. కౌన్సిలర్ మచ్చ కిషోర్ రెడ్డి ఇతర వార్డు సభ్యులతో కలిసి ఈ కార్డులను ఆలయ చైర్మన్ అల్లం హరిప్రసాద్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ అల్లం హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ భక్తులు తాము ఎన్ని ప్రదక్షిణలు చేశామో గుర్తుంచుకోవడానికి ఇబ్బంది పడకుండా ఈ 50 వేల లెక్కింపు కార్డులు ఎంతో ఉపయోగపడతాయని, అలాగే ప్రతిష్టాత్మకమైన ఈ ఆలయానికి వచ్చే వేలాది మంది భక్తుల సౌకర్యార్థం కౌన్సిలర్ మచ్చ కిషోర్ రెడ్డి తీసుకున్న ఈ చొరవ చాలా సంతోషకరమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం మున్సిపల్ అధికారులు కౌన్సిలర్లు, అలాగే ఎస్.ఆర్.కే బృందం కలిసి మంగళ మూర్తి విఘ్నేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గణేష్ గడ్డ ఆలయ చైర్మన్ అల్లం హరిప్రసాద్ రెడ్డి, ఇస్నాపూర్ మున్సిపల్ అధికారి వెంకట్ కిషన్ రావు, ఇ.వో రాజ్ కుమార్, వార్డు సభ్యులు నరేందర్ రెడ్డి, రాహుల్ రెడ్డి, దయాకర్, ఎస్.ఆర్.కే యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజలు నమ్మకంతో కౌన్సిల్ ప్రతినిధులను ఎన్నుకున్నారు

- వనపర్తి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేద్దాం
- ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలి
- మున్సిపల్ సిబ్బంది పద్ధతులు మార్చుకొని నిబద్ధతతో పని చేయాలి
- స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి




(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

వనపర్తి, మార్చి, 31 : వనపర్తి ప్రజలు ఎంతో నమ్మకంతో కౌన్సిల్ ప్రతినిధులను ఎన్నుకున్నారని, తదనుగుణంగా మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేద్దామని అందుకోసం ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో వనపర్తి పురపాలికలో రూ. 55.31 కోట్ల ఆదాయం సమకూరనున్నట్లు సవరించిన అంచనా బడ్జెట్ ను వనపర్తి పురపాలిక కౌన్సిల్ మంగళవారం ఆమోదం తెలిపింది. ఇందులో మున్సిపాలిటీలో వివిధ మార్గాల ద్వారా వచ్చే ఆదాయంతో పాటు ప్లాన్, నాన్ ప్లాన్ గ్రాంట్స్ నిధులు ఉన్నాయి. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో వనపర్తి మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి అధ్యక్షతన జరిగిన 2026-27 వార్షిక బడ్జెట్ సమావేశానికి స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్ ఖీమ్యా నాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. 2025-26 సవరించిన బడ్జెట్, ఇప్పటి వరకు అయిన ఖర్చులు, 2026-27 ఆర్థిక సంవత్సరంలో అంచనా బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు బడ్జెట్ వివరాలను సభముందు ఉంచారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో సవరించిన అంచనా బడ్జెట్ 53.85 కోట్లు ఉండగా 2026-27 కు 55.31 కోట్లుగా అంచనా వేశారు. ఇందులో 10 శాతం నిధులు మొక్కలు నాటడం, వాటి సంరక్షణకు గ్రీన్ బడ్జెట్‌గా కేటాయించినట్లు చూపించారు. 1/3 వంతు బడ్జెట్‌ను పురపాలక సంఘంలోని వెనుకబడిన ప్రాంతాలు, అభివృద్ధి చెందని ప్రాంతాలు, మైనారిటీ, బలహీన వర్గాలు నివసించే ప్రాంతాలు, మురికి వాడల అభివృద్ధికి వాడనున్నట్లు పేర్కొన్నారు. గత సంవత్సరం సవరించిన బడ్జెట్ అంచనాలలో 36.46 కోట్ల రూపాయలు ఆదాయంగా సమకూర్చుకోగా అందులో నుంచి 28.03 కోట్లు వివిధ అభివృద్ధి పనులకు ఖర్చు చేసినట్లు తెలిపారు. 8.43 కోట్ల రూపాయలు ఈ ఆర్థిక సంవత్సరంలో ఓపెనింగ్ బ్యాలెన్స్‌గా చూపించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు తుడి మేఘా రెడ్డి మాట్లాడుతూ... వనపర్తి మున్సిపాలిటీ రాష్ట్రంలో చూస్తే చాలా వెనుకబడి ఉందని, మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజలు ఎంతో నమ్మకంతో కౌన్సిల్ సభ్యులను గెలిపించారని, అందువల్ల ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు కలిసి కట్టుగా సమన్వయంతో పనిచేసి వనపర్తి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని సూచించారు. త్వరలోనే ప్రత్యేక మున్సిపల్ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ లోగా మున్సిపల్ ఇంజనీరింగ్ శాఖకు సంబంధించిన సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది ఎంతమంది ఉన్నారు, వారు ఎక్కడెక్కడ విధులు నిర్వహిస్తున్నారు అనే వివరాలు సభ ముందు ఉంచాలన్నారు. అమృత్ 2.0 పనుల ప్రస్తుత స్థితిగతులు ఏంటి, విద్యుత్ స్తంభాలు ఎన్ని ఉన్నాయి, వాటి ప్రస్తుత పరిస్థితి ఎలా ఉంది, ఎన్నింటికీ వీధి దీపాలు ఉన్నాయి, ఇంకా ఎన్ని కావాలి, సి.సి. కెమెరాల పరిస్థితి ఏంటి, ఎన్ని పార్కులు ఉన్నాయి, వాటిలో ఉన్న మౌలిక సదుపాయాలు ఏంటి, మిషన్ భగీరథ పరిస్తితి ఏంటి అనే వివరాల పూర్తి నివేదిక సిద్ధం చేసుకొని ఇవ్వాలని ఆదేశించారు. ఇప్పటి వరకు ఎన్ని టెండర్లు పిలిచారు, ఎన్ని పనులు నడుస్తున్నాయి, మున్సిపాలిటీకి మంజూరు చేయించిన 18.7 కోట్ల నిధులతో చేపట్టిన పనులు ఏమిటి, పట్టణంలో శ్మశాన వాటికల పరిస్తితి ఏంటి ఇంకా అవసరమైన స్థలం, శ్మశాన వాటికలో బర్నింగ్ మిషన్ ఏర్పాటు, డంపింగ్ యార్డులో యంత్రాల ఏర్పాటు వంటి అంశాలపై నివేదిక సిద్ధం చేసుకొని ఇవ్వాలని ఆదేశించారు. మున్సిపల్ సిబ్బంది తమ పనితీరును మార్చుకోవాలని, మున్సిపాలిటీ అభివృద్ధికి చిత్త శుద్ధితో పనిచేయాలి లేని పక్షంలో సెలవు పై వెళ్ళిపోవాలని హెచ్చరించారు. రోడ్డు పైన చిరు వ్యాపారం చేసుకునే వారిని నచ్చచెప్పి సమీకృత మార్కెట్ కు పంపించాలని, ఇంతముందు ఉన్న దుకాణాల రేటును గణనీయంగా తగ్గించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా వెనుకబడిన వార్డులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. నిధులు సమకూర్చుకుంటేనే అభివృద్ధి సాధించవచ్చని సూచించారు. పురపాలికలో ప్రాపర్టీ ట్యాక్స్ వంద శాతం వసూలు చేసేందుకు కృషి చేయాలని, ప్రస్తుత సంవత్సరం ప్రాపర్టీ ట్యాక్స్ లక్ష్యం 5.50 కోట్లు ఉంటే ఇప్పటి వరకు వసూలు చేయాల్సిన బకాయిలే 7 కోట్లు ఉన్నాయని గుర్తు చేశారు. నిధులు సమకూర్చుకుంటే కేంద్ర నిధులు రావడం కష్టమని తెలిపారు. వనపర్తి మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జి-2 చరిత్రలో రికార్డ్ స్థాయి బొగ్గు రవాణా

## జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

గోదావరిఖని టౌన్, మార్చి 31: సింగరేణి ఆర్జీ-2 ఏరియా కోల్ డిస్పాచ్ లో రికార్డ్ బ్రేక్ చేసిందని జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య హర్షం వ్యక్తం చేశారు. ఆర్జి -2 ఏరియా చరిత్రలోనే మొదటిసారిగా 98.70 లక్షల టన్నుల రవాణా లక్ష్యాన్ని అధిగమించి ఈ ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఒక రోజు ముందే సోమవారం నాటికి 98.89 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగిందని, ఇది ఆర్జి -2 ఏరియా చరిత్రలో ఇదే ప్రథమమని పేర్కొన్నారు. ఈ రికార్డు నెల కొల్పడంలోఅహర్నిశలు శ్రమించి భాగస్వాములైన అధికారులను, సూపర్వైజర్లను, ఉద్యోగులను, యూనియన్ ప్రతినిధులను అభినందించారు. ఇదే స్ఫూర్తితో కంపెనీ పురోభివృద్ధిలో ఆర్జి-2 ఏరియా ప్రధాన భూమిక పోషించడానికి కృషి చేయాలని కోరారు.



# పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక అవసరం

- భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్.
- నెలవారీ నేర సమీక్షలో అధికారులకు స్పష్టమైన ఆదేశాలు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జయశంకర్-భూపాలపల్లి, మార్చి 31: పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక రూపొందించి వేగవంతంగా అమలు చేయాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశించారు. భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించిన నెలవారీ నేర సమీక్షా సమావేశంలో అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న గ్రేవ్, నాన్-గ్రేవ్, ఎస్సీ/ఎస్టీ, మిస్సింగ్ కేసుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రతి కేసులో నాణ్యమైన మరియు వేగవంతమైన దర్యాప్తు జరిపి బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలని సూచించారు. అత్యాచార, పోక్సో కేసులను నిర్ణీత గడువుల్లో పూర్తి చేసి నిందితులను కోర్టు ముందు హాజరు పరచాలని ఆదేశించారు. ఎఫ్ఎస్ఎల్ నివేదికలు పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని, మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జిల్లాలో విసిబుల్ పోలీసింగ్ అమలు చేస్తూ ప్రతిరోజూ వాహన తనిఖీలు నిర్వహించాలని, విధుల్లో అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రజాలక్ష్యం

సంపాదకీయం

# భారత ఎన్నికల తీరు మారాల్సిందే !

ఎన్నికల సంస్కరణలు చేయకుండా, పార్లమెంట్, అసెంబ్లీ సీట్లు పెంచినంత మాత్రాన భారత్ భవిష్యత్ మారదు. రాజకీయ పార్టీలకు మేలు చేసే నిర్ణయాలు తప్ప ప్రజలకు ఒనగూరే ప్రయోజనం లేదు. ప్రధానంగా పదేపదే సభ్యులు కొందరే పార్లమెంటుకు, అసెంబ్లీలకు ఎన్నికవుతున్నారు. దీనిని అరికట్టాల్సి ఉంది. సీట్లు పెంపు తీరును తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి తప్పు పడుతున్నారు. దీంతో దక్షిణాదికి అన్యాయం జరుగుతుందని అంటున్నారు. దీనిపైనా చర్చిం చాలి. దేశంలో ప్రజలకు రాజకీయ అవకాశం రావాలి. ముఖ్యంగా దళిత, గిరిజన, మహిళలకు పెద్ద ఎత్తున అవ కాశాలు రావాలి. వారిని ఈ దేశ అధికారంలో భాగస్వామ్యం చేయాలి. కానీ అలా జరగడం లేదు. కేవలం కొన్ని సీట్లు వారికి కేటాయిస్తు న్నాయి. రాకీయంగా దళితులు, గిరిజను లకు కనీసం 50శాతం సీట్లు రిజర్వ్ చేయాలి. అందులోనూ గతంలో వరుసగా ఎన్నికవుతూ వస్తున్న వారిని మళ్లీ పోటీకి దూరం చేయాలి. అలాగే రెండులకు మించి అవకాశం లేకుండా సంస్కరణలు చేయాలి. లేదా రాజ్యాంగ సవరణ చేయాలి. అప్పుడే ఇప్పుడు పాతుకు పోయిన వారు బయటకు పోతారు. పార్లమెంట్, అసెంబ్లీలో కొత్తతరం ప్రవేశిస్తుంది. కొత్తగా ఆలోచిస్తారు. ఇటీవల పార్లమెంటులో ఎన్నికల సంస్క రణలపై చర్చ తూతూ మంత్రంగా సాగింది. అసలు విషయా లను పక్కదారి పట్టించేలా చేశారు. ఇలాంటి విషయాలను ఏ ఒక్కరూ ప్రతిపాదించలేదు. అధికార బిజెపి లేదా ఎన్‌డిఎ కూడా పక్కాగా ఎన్నికల సంస్కరణల ప్రతిపాదనలు ప్రకటిం చడంలేదు. విపక్షనేత రాహుల్ కేవలం సర్‌ను వ్యతిరేకించడం మాత్రమే అలవాటు చేసుకున్నారు. రాజ్యాంగ పుస్తకాన్ని చేతిలో పట్టుకుని ఊరేగుతున్న రాహుల్‌కు రాజ్యాంగంలో ఏముందో తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. ఎందు కంటే ఎన్నికల ప్రక్రియ విఫలం అవుతోంది. డబ్బున్న వారే ఎన్నికవుతున్నారు. ఒక్కరే పదేపదే చట్టసభల్లో ఉంటున్నారు. వీలయితే జీవితాంతం చట్టసభ సభ్యులుగా ఉంటున్నారు. ఇక దొంగ ఓట్లను చేర్పించి, ఓట్లను చోరీ చేస్తున్నారు. పదే పదే ఎన్నికల నిర్వహణతో దేశ ఖజానాపై భారం మోపుతు న్నారు. ఒకేదేశం, ఒకే ఎన్నిక అంటున్న బిజెపి కూడా దీనిపై సమగ్ర విధానం ప్రకటించడం లేదు. మన ఎన్నికల వ్యవస్థలో ఉన్న లోపాలను చర్చించి, రాజ్యాంగ సవరణకు పూను కోవాలి. ప్రధానంగా దేశానికి భారంగా మారిన పదేపదే ఎన్నికల నిర్వహణ విధానం మారాలి. అన్ని రాష్ట్రాల్లో ఒకే తడవలో ఎన్నికలు జరిగేలా చూడాలి. రాజకీయ పార్టీలు నిరంతరం ఎన్నికలు ఉండాలని కోరుకుం టున్నాయి. అలాగే తామే నిరంతరం ప్రజాప్రతినిధులుగా చట్టసభల్లో తిష్టవేయాలని చూసుకుంటున్నారు. ఇదే వీరి ఎన్నికల సంస్కరణగా ఉంది. ఇలాంటి ఎన్నికల వల్ల కొందరే ప్రజాప్రతినిధులుగా కొనసాగుతున్నారు. అలాగే ఒక వ్యక్తి రెండుచోట్ల పోటీ చేసే పద్ధతిని కూడా రద్దు చేయాలి. గతంలో రాహుల్ రెండుచోట్ పోటీ చేశారు. మోడీ చేశారు. ఇప్పుడు తమిళనాట విజయ్ కూడా రెండుచోట్ల పోటీ చేస్తున్నారు. దీనివల్ల కూడా ఖజానాపై భారం పడుతుంది. ఇలాంటి విషయాల్లో అన్ని పార్టీలది ఒకటే దారిగా ఉంది. ఎందుకంటే ప్రజాస్వామ్యం ముసుగులో నేతలు నియంతలుగా మారుతున్నారు. ఈ క్రమంలో ఇప్పుడు పార్లమెంట్, అసెంబ్లీ సీట్లు పెరగడం వల్ల మరికొందరు చట్టసభల్లోకి వస్తారు. దీంతో ఖజానాపై మరింత భారం పడుతుంది. అలాగే వారికి సౌకర్యాలు పెరుగుతాయి. అందువల్ల ప్రజాప్రతినిధులకు లక్షల్లో జీతాలు, జీతభత్యాలు, పెన్షన్లను కూడా రద్దు చేయాలి. ఒక్కో ప్రజాప్రతినిధి రెండేసి పెన్షన్లు కూడా పొందుతున్నారు. పార్లమెంటుకు పనిచేసి, అసెంబ్లీకి ఎన్నికైన వారు రెండుచోట్లా పెన్షన్లు పొందుతున్నారు. అందుకే చట్టసభలకు తప్ప, సభ్యులకు అధికారాలే తక్కువగా ఉంటే సమస్య రాదు. చట్టసభలకు ఎన్నికైన సభ్యులకు అలవిమాలిన సౌకర్యాలను కూడా తగ్గించాలి. పెన్షన్లు తక్షణం ఎత్తేయాలి. 2026 జనాభా గణన ఆధారంగా పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సి ఉంది. ఒకే దేశం, ఒకేఎన్నిక అంటే పార్లమెంటు, రాష్ట్ర శాసనసభలకు ఒకేసారి ఎన్నికల నిర్వహణ జరగాలి. ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ జరగా ల్సిందే. అలాగే దొంగ ఓట్లు లేకుండా పక్కాగా ఓటరు కార్డు ఉండాలి. నిరంతరం ఓటరు జాబితాను సమీక్షించే విధానం రావాలి. ఎక్కడ నివాసం ఉంటే అక్కడే ఓటేసేలా చట్టబద్ధత ఉండాలి. నేతలు రెండు పర్యాయాలకు మించి పోటీ చేసే అవకాశం లేకుండా చూడాలి. ఒక దేశం, ఒక ఎన్నిక అనేది బీజేపీకి ప్రయోజనాలను సమకూరుస్తుందనే వాదనలో పస లేదు. పార్లమెంటు, రాష్ట్ర శాసనసభకు ఒకేసారి ఎన్నికలు జరపడం వల్ల అధికారంలో ఉన్న పార్టీకి పరిస్థితులు అను కూలమవుతాయని వితండ వాదనతో దీనిని వ్యతిరేకిస్తు న్నారు. అందుకే ఎన్నికల సంస్కరణ అనేది ఓటర్లకు సంబం ధించినది మాత్రమే కాదు. యావత్తు భారత జాతికి సంబం ధించినది. ఇది పార్లమెంటులో ప్రస్తుతం ఉన్న ఎంపిల వ్యవహారం అస్సలు కానేకాదు. తమను అత్యున్నత చట్టసభకు తీసుకువచ్చి, తద్వారా అధికారాన్ని అప్పగించిన ఓటర్లు తమ ఓటు దుర్వినియోగం కాకుండా చూసుకోవాల్సి ఉంది. పటి ష్టమైన ప్రజాస్వామ్య వ్యవస్థ కోసం నియమ నిబంధనలను మార్చాల్సిన ఆవశ్యకత విషయమై పార్లమెంటేరియన్లంతా చర్చించాలి. అలాగే ఎన్నికలలో ధనబలం, కండబలం ప్రభా వాన్ని తగ్గించేందుకు తీసుకురావాల్సిన చట్టాల గురించీ చర్చించాలి. ఎన్నికల సమగ్రత, నిష్పాక్షికత చాలా ముఖ్యం అన్న విషయం ఇక్కడ గుర్తించాలి. ఎన్నికల వ్యవస్థలో ఉన్న లోపాల కారణంగా రాజకీయ నేతలు అనుసరిస్తున్న వికృతా లను నిరోధించేందుకు పార్లమెంటు చర్చించడం కూడా ము ఖ్యం. ప్రధానంగా ప్రజల భాగస్వామ్యం పెరగాలి. పేద లైన ప్రజలకు చట్టసభలో ప్రవేశించే అవకాశం రావాలి. అవసరమైతే ఇందుకు నిబంధనలు లేదా రిజర్వేషన్లు పెట్టాలి. చట్టసభల్లో నిరంతరం కొత్తవాళ్లు ఎన్నికలైతేనే అవినీతి, మోనోపలి తగ్గుతుంది.

# మను-వైదిక ఆధిపత్యంలో శ్రమ సంస్కృతి విధ్వంసం



పిట్టల రవీందర్

తెలంగాణ అస్తిత్వం మౌలిక మైనది. బలమైనపోరాట పటిమను, ధిక్కారస్ఫూర్తిని కలిగినది. తెలంగాణ సస్కృతి ఆకాశం నుండి ఊడిపడింది కాదు. పుక్కిటిపురాణాల నుండి, కల్పిత ఇతిహాసాలనుండి, మనువాద వాఙ్మయాలనుండి ఉద్భవించింది అసలేకాదు. అది ఈ ప్రాంతానికి మాత్రమే ప్రత్యేకమైన భౌగోళిక స్థితిగతులనుండి, దానికి అనుగుణంగా వేలాదిసంవత్సరాల కాలగమనంలో ఎదిగిన మానవ పరిణామక్రమం నుండి, చెమట చుక్కల నుండి, వృత్తి పనిముట్ల నుండి, శ్రమ జీవుల జీవన విధానం నుండి ఉద్భవించింది. అయితే, చరిత్ర గమనంలో రాజ్యాధికారాన్ని అడ్డం పెట్టుకుని వైదిక-వైష్ణవ పీఠాలు ప్రవేశించడం వల్ల ఈ శ్రమ సంస్కృతి తీవ్రమైన పరాయికరణకు గురైంది. ఇటీవలి కాలంలో చినజీయర్ స్వామి సమ్మక్క-సారలమ్మలపై చేసిన వ్యాఖ్యలు, వ్యక్తిగతమైన జీవితాచరణలో ఎలాంటి మానవీయమైన విలువలుపాటించని గరికపాటి నరసింహారావులా ంటివాళ్లు మధ్యాహ్న భోజన పథకంలో కోడిగుడ్డుపై చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలు – ఇవన్నీ ఈ చారిత్రక ఆధిపత్య ధోరణికి నవీన రూపాలే!

## త్రిలింగ దేశం నుండి వైదిక సామ్రాజ్యం వరకు

"త్రిలింగ దేశం" అనే పేరు భౌగోళిక సరిహద్దుల కంటే సామాజిక సరిహద్దులను ఎక్కువగా సూచిస్తుంది. కాళేశ్వరం, శ్రీశైలం, ద్రాక్షారామం – ఈ మూడు లింగాల మధ్య విస్తరించిన ఈ ప్రాంతం ఒకప్పుడు జైన, బౌద్ధ మరియు శైవ సంప్రదాయాలకు నిలయం.చారిత్రక ఆధారాల ప్రకారం, అనేక శైవారామాలు క్రమంగా వైష్ణవ ఆగమ శాస్త్ర పరిధిలోకి వెళ్లాయి. ఇది కేవలం దైవ మార్పు కాదు,కాలానుగుణంగా జరిగిన సహజ పరిణామం కూడా కాదు. ఒక ప్రాంతపు 'దేశీ' మూలాలను 'మార్గా' (సంస్కృత/వైదిక) పద్ధతుల్లోకి మార్చి, శ్రమజీవులైన సామాన్యు లను తమదైన, తాము స్వయంగా రూపొందించుకున్న శ్రమసంస్కృతి నుండి దూరం చేసే ప్రక్రియ.తెలంగాణ సాహిత్య చరిత్రలో పాల్కురికి సోమనాథుడు ఒక ధ్రువతార. ఆయన రాసిన 'బసవ పురాణం' అప్పటి వైదిక ఆధిపత్యానికి వ్యతిరేకంగా సంధించిన అస్త్రం.సంస్కృతాన్ని 'దేవభాష'గా రుద్దుతూ, తెలుగును కించపరిచిన వైదిక పండితులకు సోమనాథుడు తన "జాను తెనుగు" ద్వారా గట్టి సమాధానం ఇచ్చారు."ఉరుతర గద్య పద్యోక్తుల కంటె.. సరళమై పరగిన ద్విపదయే మేలు"అని ఆయన చాటిన నినాదం నేటికీ సమకాలీనం. గిరిజన దేవతలను 'అడవి దేవుళ్లు' అని చినజీయర్ కించపరచడం వెనుక, కోడిగుడ్డు తినే పిల్లల సంస్కృతిని గరికపాటి ఈసడించుకోవడం వెనుక ఉన్నది అదే అనేక శతాబ్దాలుగా మనదైన శ్రమసంస్కృతిపై అధికారబలంతో, ఆధిపత్య ధోరణిలో కొనసాగిస్తున్న'వైదిక దురహంకారం'.

## శ్రమ సంస్కృతికి భిన్నంగా వ్యాపార ఆధ్యాత్మికత

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంలో కోడిగుడ్డు వడ్డించడంపై గరికపాటి చేసిన వ్యాఖ్యలు కేవలం ఒక ఆహారపు అలవాటుపై విమర్శ కాదు; అవి బహుజన పిల్లల పోషకాహార హక్కుపై, వారి సంస్కృతిపై జరిగిన దాడి. తెలంగాణలోని వృత్తి కులాలు, శ్రమ జీవులు తరతరాలుగా మాంసాహారాన్ని శక్తికి మూలంగా నమ్ము తారు. గరికపాటి వంటి వారు తమ 'సాత్విక' ఆహార నియమాలను ప్రభుత్వ విధానాలపై రుద్దాలని చూడటం 'సాంస్కృతిక సామ్రాజ్య వాదం'. ప్రభుత్వ పాఠశాలల్లో పేద పిల్లలకు సౌకర్యాలు కల్పించడాన్ని విమర్శించడం అంటే – విద్య కేవలం ఒక వర్గానికే పరిమితం కావాలనే 'మనువాద' ఆలోచనా ధోరణిని బయటపెట్ట డమే. ఇది రామానుజ కూటాలు శూద్రులను శారీరకంగా బలహీన పరచడానికి చేసిన 'ఆహార నియమాల' కుట్రకు ఆధునిక రూపం.

తెలంగాణ పల్లెల్లో ప్రతి వృత్తి ఒక ధర్మం. కుమ్మరికి చక్రం, కమ్మరికి కొలిమి, రైతుకు నాగలి – ఇవే దైవాలు. శ్రమశక్తిని ఆరాధించిన వీరశైవం 'కాయకమే కైలాసం' అని ప్రబోధించింది. వైష్ణవ పీఠాలు ఈ 'శ్రమ-దైవం' బంధాన్ని తెంపివేశాయి. దేవుడికి, భక్తుడికి మధ్య 'పూజారి' అనే మధ్యవర్తిని నిలబెట్టాయి.చినజీయర్ స్వామి 'స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీ' వద్ద ప్రవేశ రుసుము వసూలు చేయడం, మేడారం జాతరను 'వ్యాపారం' అనడం ద్వారా–గిరి జనుల సహజమైన భక్తిని కించపరుస్తూ, కార్పొరేట్ ఆధ్యాత్మికతను ప్రమోట్ చేయడంలో భాగంగానే చూడాలి.చరిత్రలో రాజులు పీఠా ధిపతులను 'రాజగురువుల'గా పెట్టుకుని పాలనను ఎలా నియంత్రిం చారో, నేటి పాలకులు కూడా ఓటు బ్యాంకు రాజకీయాల కోసం పీఠాలకు వందల ఎకరాల భూములను కట్టబెడుతున్నారు. ఈ రాజకీయ అండ చూసుకునే చినజీయర్ గిరిజన దైవాలను, గరిక పాటి బహుజనుల ఆహారపు అలవాట్లను విమర్శించే ధైర్యం చేస్తు న్నారు. వేమన చెప్పినట్లు వేషధారణతో వచ్చే వైరాగ్యం ముఖ్యం కాదు, పనిలో ఉండే దైవత్వం ముఖ్యం. తెలంగాణ ఆత్మగౌరవం అనేది ఈ గడ్డపై విరాజిల్లిన శ్రమ సంస్కృతిలో, సోమనాథుడు నేర్పిన ధిక్కార స్వరంలో ఉంది. వైష్ణవ పీఠాలు, ప్రవచనకర్తలు ఆపాదించిన 'బ్రాహ్మణత్వపు ముద్ర'ను చెరిపివేయాలి.మన వృత్తు లను, మన ఆహారాన్ని, మన జానపద దైవాలను గౌరవించుకోవడమే నేటి అవసరం.పీఠాల ఆధిపత్యాన్ని, గరికపాటి వంటి వారి ప్రవచనా ల్లోని వివక్షను ప్రశ్నిం చడం అంటే మతాన్ని ద్వేషించడం కాదు, తెలంగాణ స్వయంప్రతి పత్తిని మరియు సామాజిక సమతను కాపాడుకోవడం."పీఠాల పరాయికరణ నుండి మన పల్లెలను, మన వృత్తులను, మన దేవుళ్లను కాపాడుకోవడమే నిజమైన తెలంగాణ అస్తిత్వ రక్షణ."

## భౌగోళిక గతి - శ్రమ సంస్కృతి ఆవిర్భావం

తెలంగాణ భౌగోళికత సామాన్యమైనది కాదు. కృష్ణా, గోదావరి వంటి జీవనదులు ప్రవహిస్తున్నప్పటికీ, అవి లోతట్టు ప్రాంతాల గుండా సాగడం వల్ల ఇక్కడి భూములకు సహజసిద్ధమైన సాగునీటి సౌకర్యం తక్కువ. ఈ'మెట్ట వ్యవసాయం'తెలంగాణ ప్రజలను అసాధారణమైన శ్రమజీవులుగా మార్చింది.నీటిని లోతు నుండి పైకి తోడుకోవాల్సి రావడం వల్ల ఇక్కడ 'శ్రమ' అనేది మతానికి మించిన నిత్యకృత్యం అయ్యింది. ఈ కష్టానికి తగ్గట్టుగానే ఇక్కడి పంటలు (జొన్నలు, సజ్జలు, రాగులు వంటి తృణధాన్యాలు) మరియు ఆ పంటలే ఆహారంగా మారే అనివార్యత ఏర్పడింది. ఈ ఆహారపు అలవాట్లు, శ్రమశక్తి తెలంగాణ సామాజిక కట్టుబాట్లను, సామూహిక జీవన విధానాన్ని నిర్మించాయి.సింధు లోయ నాగరికత నుండి అశ్మక జనపదం వరకు సాగిన ఈ శ్రమ సంస్కృతిలో మహిళకు అత్యున్నత గౌరవం ఉండేది. వైదిక మతం పురుషాధిక్యతను ప్రబోధిస్తే, తెలంగాణ దేశీ సంస్కృతిమాతృస్వామ్యానికిపెద్దపీట వేసింది. ప్రకృతి వైపరీత్యాల నుండి, రోగాల నుండి కాపాడే శక్తిగా మహిళను దేవతగా ఆరాధించడం ఇక్కడి ప్రత్యేకత. పోచమ్మ, మైసమ్మ, ఎల్లమ్మ, పెద్దమ్మ వంటి దేవతలు విలాసవంతమైన వైకుంఠంలో ఉండరు; వారు ప్రజల మధ్య, పొలిమేరల్లో, చెట్ల కింద ఉండి శ్రమజీవుల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటారు. ఇది దైవారాధన కాదు, అదొక జీవన వ్యక్తీకరణ.

## ఆర్యుల దండయాత్ర - వైదిక సంస్కృతి దురాక్రమణ

సింధు నాగరికత నాటి 'పశుపతి' (శివుని ఆదిరూపం) ఆరాధన శ్రమకు, వైరాగ్యానికి ప్రతీక. కానీ, ఆర్యుల దండయాత్ర తర్వాత ఉత్తర భారతం నుండి ప్రవేశించిన వైదిక సంస్కృతి, ఇక్కడి మౌలిక శ్రమ సంస్కృతిని ధ్వంసం చేయడం ప్రారంభించింది.శ్రమ విభజన ఆధారంగా ఉన్న వృత్తులను, పుట్టుకతో వచ్చే 'కులాల'గా మార్చి, మనువాదాన్నిబలవంతంగా రుద్దారు.సమానత్వాన్ని, శ్రమను గౌరవించే వీరశైవాన్ని విచ్ఛిన్నం చేయడానికి వైదిక బ్రాహ్మణత్వం 'స్మార్త' మరియు 'వైష్ణవ' ముసుగులో ప్రవేశించింది. శ్రమతో సంబంధం లేని ఒక పరాన్నభుక్త వర్గం పీఠాల పేరుతో తయారై, ఉత్పత్తిదారులైన శూద్రులపై ఆధిపత్యం చలాయించడం మొదలు పెట్టింది. తెలంగాణ ఆచార వ్యవహారాల స్థానంలోకి వైదిక బ్రాహ్మణ సంస్కృతి అనేకరూపాలలో దురాక్రమణ చేసింది. ప్రతి మనిషి తన దైవాన్ని తానే పూజించుకునే 'దేశీ' పద్ధతిని తొలగించి, సంస్కృత మంత్రాలు తెలిసిన వారే పూజకు అర్హులనే నిబంధన తెచ్చారు. ఇది శ్రమజీవిని తన ఆత్మగౌరవం నుండి వేరుచేసే కుట్ర.కాయకష్టం చేసి సంపాదించిన వనరులను యజ్ఞాల పేరుతో, దానాల పేరుతో దహనం చేసే సంస్కృతిని ప్రవేశపెట్టారు.మెట్ట ప్రాంతాల్లో శ్రమ చేసే వారికి ప్రోటీన్ (కోడిగుడ్డు, మాంసం) అత్యవసరం. కానీ, దీనిని 'అపవిత్రం' అని ముద్ర వేయడం ద్వారా బహుజన సంస్కృతిని కించపరిచే ధోరణి మొదలైంది. గరికపాటి వంటి వారి వ్యాఖ్యలు ఈ చారిత్రక 'ఆహార రాజకీయాల'కు కొనసాగింపు మాత్రమే. చినజీయర్ స్వామి సమ్మక్క-సారలమ్మలను కించపరచడం అంటే-అడవిని, ప్రకృతిని, శ్రమను ఆరాధించే మూలవాసుల చరిత్ర ను చెరిపివేయడమే. వైష్ణవ పీఠాలు తెలంగాణ పల్లెల్లోకి ప్రవేశించి, ప్రతి పండుగను, ప్రతి ఆచారాన్ని 'బ్రాహ్మణీకరించాయి'. బతుకమ్మ, బోనాల వంటి ఉత్సవాల్లో కూడా వైదిక మంత్రాలను చొప్పించి, వాటిలోని అసలైన 'దేశీ' ఆత్మను చంపే ప్రయత్నం జరుగుతోంది. తెలంగాణ అస్తిత్వం అనేది కేవలం ఒక ప్రాంతం కాదు, అది ఒక ఉత్పత్తి సంస్కృతి. ఆ ఉత్పత్తిని దోచుకోవడానికి వచ్చిన పరాన్న భుక్త వైదిక సంస్కృతి ఇక్కడి వీరశైవాన్ని, జానపదాన్ని ధ్వంసం చేసింది. చినజీయర్ స్వామి ఆధిపత్యం, గరికపాటి ఆహార వివక్ష – ఇవన్నీ ఒకే నాణేనికి రెండు పార్శ్వాలు.వీరు ప్రబోధించేది 'సమత' కాదు, 'బానిసత్వం'. తెలంగాణ సమాజం మళ్ళీ తన సోమనాథుని ధిక్కార స్వరాన్ని, వేమన వైరాగ్యాన్ని, సమ్మక్క-సారక్కల పోరాట పటిమను గుర్తు తెచ్చుకోవాలి.పీఠాల పరాయికరణ నుండి మన 'శ్రమను',ఆ శ్రమ కు ప్రతిరూపాలుగా మన పూర్వీకులు విభిన్న రూపాలలో, అనేక పేర్లతో నిలబెట్టుకున్న'ప్రతిరూపాలను' విముక్తం చేసుకోవడమే ఇవ్వాల్టి అనివార్యత. ఇదే అసలైన సాంస్కృతిక విప్లవం.

# హద్దుల దాటని హాస్యం... సమాజానికి ఆరోగ్యం

## అప్రమత్తతకు పాఠం : ఏప్రిల్ ఫూల్ ప్రత్యేక కథనం



రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

మానవ పరిణామ క్రమంలో హాస్యం, వినోదం అనేవి కేవలం ఉల్లాసానికే కాక, సామాజిక సంబంధాలను దృఢపరిచే సాధనాలుగా కూడా పని చేశాయి. ఈ నేపథ్యంలోనే ప్రపంచ వ్యాప్తంగా ఏటా ఏప్రిల్ 1వ తేదీన జరుపుకునే 'ఏప్రిల్ ఫూల్ డే' ఒక ప్రత్యేక సంస్కృతిగా రూపుదిద్దుకుంది. ఇది కేవలం ఒక రోజులో ముగిసి పోయే వేడుక కాదు; దీని వెనుక శతా బ్దాల చరిత్ర, భౌగోళిక మార్పులు, సామాజిక-మానసిక విశ్లేషణలు అంతర్లీనంగా ఉన్నాయి. పత్రికా దృక్పథంతో విశ్లేషిస్తే, ఏప్రిల్ ఫూల్ అనేది సమాజంలోని హాస్య చైతన్యాన్ని నిశితంగా పరిశీలించే ఒక సందర్భం. సమాచార వ్యవస్థలపై ప్రజలకున్న అపరిమితమైన విశ్వాసాన్ని, అదే సమయంలో వారి అప్రమత్తతను పరీక్షించే ఒక విలక్షణమైన 'సంస్కృతి పండుగ'గా దీనిని అభివర్ణించ వచ్చు. ఈ దినోత్సవం పుట్టుక గురించి కచ్చితమైన చారిత్రక ఆధారాలు లేనప్పటికీ, అత్యధికంగా ప్రాచుర్యంలో ఉన్న వాదన 16వ శతాబ్దపు క్యాలెండర్ మార్పులతో ముడిపడి ఉంది.1582వ సంవత్సరంలో ఫ్రాన్స్ దేశం జూలియన్ క్యాలెండర్ నుంచి గ్రిగోరియన్ క్యాలెండర్‌కు మారిం ది. అంతకుముందు హిందూ నూతన సంవత్సరం తరహాలోనే వసంత కాలం ప్రారంభంలో, అంటే మార్చి చివరిలో ప్రారంభమై ఏప్రిల్ 1తో ముగిసేలా నూతన సంవత్సర వేడుకలు జరుపుకునేవారు. అయితే గ్రిగోరియన్ క్యాలెండర్ ప్రకారం జనవరి 1ని నూతన సంవత్సరంగా ప్రకటించినప్పుడు, సమాచార లోపం వల్ల లేదా పాత పద్ధతులపై మక్కువతో కొందరు ఏప్రిల్ 1నే నూతన సంవత్సరాన్ని జరుపుకుంటూ ఉండేవారు. అటువంటి వారిని విజ్ఞానవంతులు 'ఏప్రిల్ మూర్ఖులు' (April Fools) అని పిలుస్తూ, వారి వీపుపై కాగితపు చేపలను అతికిం చడం లేదా లేని విందులకు ఆహ్వానించడం వంటి సరదా మోసాలకు పాల్పడేవారు. ఈ సంప్రదా యమే కాలక్రమేణా 'ఏప్రిల్ ఫూల్' అనే అంతర్జాతీయ పదప్రయోగానికి నాంది పలికింది.

ఈ ఆచారం కేవలం ఫ్రాన్స్‌కే పరిమితం కాకుండా 18వ శతాబ్దం నాటికి బ్రిటన్, స్కాట్లాండ్ వంటి దేశాలకు విస్తరించింది. స్కాట్లాండ్‌లో దీనిని రెండు రోజుల పాటు అత్యంత ఉత్సాహంగా జరుపుకునేవారు. అక్కడ దీనిని 'హంట్ ది గౌక్' (Hunt the Gowk) అని పిలుస్తారు. 'గౌక్' అంటే స్కాటిష్ భాషలో కోకిల లేదా మూర్ఖుడు అని అర్థం. ఒక వ్యక్తిని పనికిరాని లేదా ఉనికిలో లేని పని మీద సుదూర ప్రాంతాలకు పంపించి, అతడు తిరిగి వచ్చాక ఎగతాళి చేయడం ద్వారా వారు వినోదం పొందేవారు. దీనికి కొనసాగింపుగా రెండో రోజున వ్యక్తుల వెనుక భాగంలో 'నన్ను తన్నండి' వంటి బోర్డులు తగిలించి హాస్యాన్ని పండించేవారు. ఇంగ్లాండ్‌లో మాత్రం దీనికి ఒక నైతిక పరిమితి ఉండేది; మధ్యాహ్నం 12 గంటల వరకు మాత్రమే ఇతరులను ఫూల్ చేయాలని, ఆ తర్వాత చేసే మోసాలు చేసేవారికే వర్తిస్తాయని వారు భావించేవారు. భారతదేశం విషయానికి వస్తే, ఈ సంస్కృతి బ్రిటిష్ పాలన కాలంలో దేశంలోకి ప్రవేశించింది. పాశ్చాత్య విద్య, జీవనశైలితో పాటు ఈ వినోద దినం కూడా భారతీయుల దైనందిన జీవితంలో భాగమైంది. ప్రారంభంలో కేవలం మెట్రో నగరాలు, విద్యావంతులకే పరిమిత మైన ఈ వేడుకలు, నేడు సమాచార విప్లవం పుణ్యమా అని కు గ్రామాలకు కూడా పాకాయి. ముఖ్యంగా భారతీయ యువత, విద్యార్థులు తమ సృజనాత్మకతను ఉపయోగించి వినూత్నమైన 'ప్రాంక్స్' (Pranks) చేస్తూ ఈ రోజును ఉత్సాహంగా గడుపు తున్నారు. ఆధునిక యుగంలో ఏప్రిల్ ఫూల్ డే స్వరూపం పూర్తిగా మారిపోయింది. ఒకప్పుడు వ్యక్తిగత స్థాయిలోనే ఉండే ఈ అల్లరి, నేడు మీడియా మరియు డిజిటల్ వేదికల ద్వారా సామాజిక స్థాయికి చేరుకుంది. వార్తా సంస్థలు కూడా ఈ రోజున పాఠకులను ఆకట్టు కోవడానికి 'కల్పిత వార్తలను' వాస్తవాల వలె ప్రచురించడం ఒక ఆనవాయితీగా మారింది. 1957లో బీబీసీ ప్రసారం చేసిన 'స్విస్ స్పఘెట్టి చెట్ల సాగు' వార్త ఇప్పటికీ చరిత్రలో నిలిచిపోయింది. చెట్లకు స్పఘెట్టి కాస్తుందని నమ్మి వందలాది మంది ప్రజలు ఆ చెట్లను ఎలా పెంచాలో అడిగిన సందర్భం మీడియా పవర్ ఏమిటో నిరూపించింది. అలాగే 1998లో 'బర్గర్ కింగ్' సంస్థ ఎడమ చేతి వాటం ఉన్నవారి కోసం ప్రత్యేక బర్గర్లను తయారు చేశామని ప్రకటించి సంచలనం సృష్టించింది. ప్రస్తుత సోషల్ మీడియా యుగంలో ఈ ధోరణి మరింత పెరిగింది. గణాంకాల ప్రకారం ఏప్రిల్ 1న సామాజిక మాధ్యమాల్లో సర్క్యులేట్ అయ్యే సమాచా రంలో దాదాపు 20 శాతం వరకు కేవలం వినోదం కోసమే సృష్టిం చిన ప్రాంక్ కంటెంట్ ఉంటుందని అంచనా. ఫేస్‌బుక్, ఎక్స్ (ట్విట్టర్), ఇన్‌స్టాగ్రామ్ వంటి వేదికలు ఈ రోజున ఫేక్ వార్తలతో నిండిపోతుంటాయి. ఇది ఒక రకంగా మానసిక ఉల్లాసాన్ని కలిగించి నప్పటికీ, డిజిటల్ యుగంలో సమాచార విశ్వసనీయతపై తీవ్రమైన ప్రశ్నలను కూడా లేవనెత్తుతోంది. ఏది నిజం, ఏది అబద్ధం అని తేల్చుకోలేని స్థితిలో సామాన్యులు పడిపోవడం ఈ పండుగలోని ప్రతికూల అంశం. మానసిక శాస్త్రవేత్తల విశ్లేషణ ప్రకారం, ఏప్రిల్ ఫూల్ జరుపుకోవడం వెనుక మానవ సహజమైన సృజనాత్మకత మరియు సామాజిక అనుసంధానత దాగి ఉన్నాయి. ఇతరులను సున్నితంగా ఆటపట్టించడం ద్వారా మనుషుల మధ్య ఉన్న గ్యాప్ తగ్గుతుంది, సంబంధాలు మరింత సన్నిహితమవుతాయి. నవ్వు అనేది ఒక గొప్ప ఔషధంగా పనిచేసి, నిత్య జీవితంలోని ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగిస్తుంది.

అయితే, ఈ హాస్యం అనేది ఒక కత్తి మీద సాము వంటిది. వినోదం మోతాదు మించితే అది విషాదానికి దారితీస్తుంది. ఆరోగ్య సమస్యలు, ప్రమాదాలు, మరణాలు లేదా తీవ్రమైన ఆర్థిక నష్టాలకు సంబంధించిన అబద్ధాలు ఆడటం వల్ల వ్యక్తుల భావోద్వేగాలు దెబ్బతింటాయి. అందుకే నేడు అంతర్జాతీయ స్థాయిలో 'ఎథికల్ ఏప్రిల్ ఫూలింగ్' (Ethical April Fooling) అనే భావన ప్రాచు ర్యంలోకి వస్తోంది. అంటే, ఎవరి మనసును గాయపరచకుండా, ఎవరికీ హాని చేయకుండా కేవలం నవ్వును మాత్రమే పంపిణీ చేయడమే ఈ దినోత్సవం యొక్క అసలైన ఉద్దేశం కావాలి. అనేక బాధ్యతాయుతమైన సంస్థలు ఇప్పుడు తమ ప్రాంక్ వార్తల కింద ఇది ఏప్రిల్ ఫూల్ జోక్ అని చిన్న అక్షరాలతో సూచించడం ప్రారంభించాయి.

ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల్లో ఈ దినోత్సవానికి వేర్వేరు పేర్లు, పద్ధతులు ఉన్నాయి. ఫ్రాన్స్‌లో పిల్లలు కాగితంపై చేప బొమ్మలను గీసి, ఇతరులకు తెలియకుండా వారి వెనుక అంటి స్తారు; దీనిని 'పోయ్సన్ డ ఏప్రిల్' (April Fish) అంటారు. చేప సులభంగా




గాలానికి చిక్కుతుంది కాబట్టి, అమాయకులను చేపతో పోలుస్తూ ఈ ఆచారం మొదలైంది. ఇటలీ, బెల్జియంలలో కూడా ఇలాంటి పద్ధతులే కనిపిస్తాయి. స్పెయిన్ మరియు లాటిన్ అమెరికా దేశాల్లో మాత్రం ఏప్రిల్ 1కి బదులుగా డిసెంబర్ 28న 'హోలీ ఇన్నోసెంట్స్ డే' పేరుతో ఇలాంటి వినోద కార్యక్రమాలు నిర్వహి స్తారు. అయితే నేడు టెక్నాలజీ పెరుగుతున్న కొద్దీ ఏప్రిల్ ఫూల్ డే కొత్త సవాళ్లను ఎదుర్కొంటోంది. డీప్‌ఫేక్ వీడియోలు, కృత్రిమ మేధస్సు(AI)సాయంతో సృష్టించే తప్పుడు సమాచారం సమా జంలో అశాంతికి దారితీసే ప్రమాదం ఉంది. గతంలో కేవలం ఒక చిన్న జోక్ లా ఉండే ఈ అంశం, ఇప్పుడు సైబర్ భద్రత మరియు సమాచార అప్రమత్తతకు పరీక్షగా మారింది. కాబట్టి, సోషల్ మీడియా వినియోగదారులు ఏప్రిల్ 1న వచ్చే వార్తలను గుడ్డిగా నమ్మకుండా, వాటి మూలాలను సరిచూసుకోవడం అత్యవసరం.

ఏప్రిల్ ఫూల్ డే అనేది మానవ స్వభావంలోని అల్లరిని, సృజనాత్మకతను మరియు హాస్య చైతన్యాన్ని ప్రదర్శించే ఒక వేదిక. ఇది శతాబ్దాలుగా రూపాంతరం చెందుతూ, క్యాలెండర్ మార్పుల నుంచి డిజిటల్ ప్రాంక్స్ వరకు ప్రయాణించింది. సమాజంలో పెరుగుతున్న యాంత్రిక జీవనంలో ఇటువంటి సందర్భాలు కాస్తంత ఉపశమనాన్ని ఇస్తాయి. అయితే సమాచార విప్లవ యుగం లో ఉన్న మనం వినోదాన్ని, బాధ్యతను వేరు చేసి చూడలేము. మన హాస్యం ఎదుటివారి కళ్లలో నీళ్లు తెప్పించ కూడదు, వారి గౌరవానికి భంగం కలిగించకూడదు. సాంప్రదా యం, సంస్కృతి మరియు ఆధునికతను మేళవిస్తూ, సమాజ నైతిక విలువలను కాపాడుతూ జరుపుకున్నప్పుడే ఈ 'ముగ్ధుల దినోత్సవానికి' ఒక సార్థకత ఏర్పడుతుంది. నవ్వుతూ, నవ్విస్తూ, ఆరోగ్యకరమైన హాస్యంతో ప్రపంచాన్ని మరింత ఆనందమయం చేయడం మనందరి బాధ్యత. అది అప్రమత్తతతో కూడిన ఆనందమైనప్పుడే సమాజం ఆరోగ్యకరమైన దిశలో పయనిస్తుంది. ఏప్రిల్ ఫూల్ కేవలం ఒక మోసపూరిత వినోదం కాదు, అది మనుషుల మధ్య ప్రేమాభిమానాలను పంచుకునే ఒక మధురమైన సందర్భం కావాలి.

వ్యాసకర్త : సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్

# సమన్వయంతో గ్రామసభలను విజయవంతం చేయాలి

**- తగిన ఏర్పాట్లు ముందస్తు చేపట్టాలి- ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలి - జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా - అధికారులతో సమీక్ష**



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)


కరీంనగర్, మార్చి 31: ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 2న జిల్లాలోని అన్ని గ్రామాల్లో గ్రామసభలు విజయవంతంగా నిర్వహించేలా అధికారులంతా సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. మంగళవారం సాయంత్రం తన ఛాంబర్ లో గ్రామసభల నిర్వహణ. విజయవంతానికి చేపట్టవలసిన ప్రణాళికపై కలెక్టర్ జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు ఏప్రిల్ 2న ప్రశాంతమైన వాతావరణంలో గ్రామసభలు విజయవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ పథకాలను ప్రజలందరికీ వివరించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలను వెల్లడించాలన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ పథకం, మహాలక్ష్మి పథకం, ఆరోగ్యశ్రీ, సన్నబియ్యం, రేషన్ కార్డుల పంపిణీ తదితర పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. దీంతోపాటు కొత్తగా ప్రవేశపెడుతున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జూన్ 2 నుండి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ జీవిత బీమా పథకం గురించి అవగాహన కల్పించాలన్నారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ సభల్లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనేలా చూడాలన్నారు. అదేవిధంగా ప్రజా ప్రతినిధులు గ్రామసభల్లో తప్పనిసరిగా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈమేరకు పకడ్బందీగా గ్రామసభలను నిర్వహించాలన్నారు. అధికారులంతా ప్రత్యేక శ్రద్ధతో ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలన్నారు. ఇంకా ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, ఆర్డిఓ కే.మహేశ్వర్, డిపిఓ జగదీశ్వర్, జెడ్పి సీఈఓ శ్రీనివాస్, గృహ నిర్మాణ శాఖ పిడి శ్రీనివాస్, సంక్షేమ అధికారి సరస్వతి, వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఆర్టీఐ రక్షక్ హ్యూమన్ రైట్స్ సొసైటీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి, మార్చి 31 : యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు జి. నిఖిల్ రెడ్డి ఆధ్వర్యంలో చిక్కడపల్లి ఆంధ్ర విద్యాలయ ప్రాంగణంలో మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బాబు యాదవ్, యూత్ ప్రెసిడెంట్ సాయి కుమార్ యాదవ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సదాశివ, రాష్ట్ర అధ్యక్షులు ఎరుకల మహేందర్ గౌడ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు తారకేశ్వరి, లీగల్ అడ్వైజర్ ముద్దగొని రామ్మోహన్ గౌడ్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు అనిల్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జి.నిఖిల్ రెడ్డి మాట్లాడుతూ, నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభ చూపుతూ ముందుకు సాగుతున్నారని అన్నారు. అయితే వారికి సరైన రిజర్వేషన్లు మరియు అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు తగిన సౌకర్యాలు మరియు ప్రోత్సాహం అందిస్తే, వారు ఇంకా ఉన్నత స్థాయికి ఎదగగలరని తెలిపారు. మహిళలు చేస్తున్న కృషి వారికి ఉన్న సామర్థ్యానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.






# రూ.100.86 కోట్లతో భూపాలపల్లి అభివృద్ధికి దిశా నిర్దేశం

**- భూపాలపల్లి మున్సిపాలిటీ బడ్జెట్ ప్రత్యేక సమావేశం**

**- వివరాలు వెల్లడించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జయశంకర్-భూపాలపల్లి, మార్చి 31 : భూపాలపల్లి మున్సిపాలిటీ 2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ రూపకల్పన కోసం మంగళవారం నిర్వహించిన "బడ్జెట్ ప్రత్యేక సమావేశం"లో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అనంతరం మీడియాతో మాట్లాడుతూ, పట్టణ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా రూ.100.86 కోట్ల అంచనా బడ్జెట్‌ను రూపొందించినట్లు తెలిపారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈసారి బడ్జెట్ కేటాయింపులు గణనీయంగా పెరిగినట్లు పేర్కొంటూ, మౌలిక సదుపాయాల అభివృద్ధికి పెద్దపీట వేయనున్నట్లు వెల్లడించారు. పట్టణ రూపురేఖలు మార్చే దిశగా ఈ బడ్జెట్ ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**ఆదాయ వనరుల విస్తరణకు ప్రణాళికలు:**

మున్సిపాలిటీ ఆదాయాన్ని పెంచేందుకు జాతీయ రహదారి పక్కన ఉన్న ఖాళీ స్థలాలను వినియోగించుకోవాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా కొత్త షాపింగ్ కాంప్లెక్స్‌లు, కమర్షియల్ కాంప్లెక్స్‌ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. దీని ద్వారా మున్సిపాలిటీకి స్థిరమైన ఆదాయ వనరులు ఏర్పడతాయని భావిస్తున్నారు.

**ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక నిధులు:**

పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని వీధి దీపాల ఏర్పాటు, మరమ్మతులు, అలాగే వీధి కుక్కల సమస్య నియంత్రణకు ప్రత్యేక నిధులు కేటాయించినట్లు వెల్లడించారు. ప్రజల దైనందిన జీవితానికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి ఈ బడ్జెట్ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.

**మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం:**

పట్టణంలో అంతర్గత రహదారుల నిర్మాణం, పునరుద్ధరణతో పాటు డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించేందుకు భారీగా నిధులు కేటాయించినట్లు తెలిపారు. దీని ద్వారా నగరంలో శుభ్రత, సౌకర్యాలు మెరుగుపడతాయని అధికారులు పేర్కొన్నారు. మున్సిపల్ బడ్జెట్‌తో పాటు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నుంచి వచ్చే ప్రత్యేక నిధులను కూడా అభివృద్ధి పనులకు వినియోగించనున్నట్లు అధికారులు వెల్లడించారు. అన్ని వనరులను సమన్వయం చేసుకుని పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ బడ్జెట్ అమలుతో భూపాలపల్లి పట్టణానికి నూతన రూపం దక్కుతుందని, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందుబాటులోకి వస్తాయని మున్సిపల్ యంత్రాంగం ధీమా వ్యక్తం చేసింది.



# భూపాలపల్లి ప్రధాన రహదారిపై ప్రమాదం - వ్యక్తి మృతి

**అధిక వేగమే ప్రమాదానికి కారణం -- పోలీసులు**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జయశంకర్-భూపాలపల్లి, మార్చి 31 : భూపాలపల్లి పట్టణ పరిధిలో సోమవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం, భూపాలపల్లి సీఆర్ నగర్‌కు చెందిన పుడమి రాజు (44), కూలీగా పనిచేస్తూ, మోటార్‌సైకిల్‌పై వెళ్తూ భూపాలపల్లి ప్రధాన రహదారి పక్కన ఉన్న మైసమ్మ దేవాలయం వద్ద అధిక వేగంతో నియంత్రణ కోల్పోయి దేవాలయాన్ని ఢీకొన్నాడు. ఈ ఘటనలో తలకు తీవ్ర గాయాలు కావడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై మృతుడి భార్య పుడమి మేరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు భూపాలపల్లి ఇన్స్పెక్టర్ డి. నరేష్ కుమార్ తెలిపారు. మృతుడి నిర్లక్ష్య డ్రైవింగ్ కారణంగానే ప్రమాదం జరిగినట్లు ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు భూపాలపల్లి ఇన్స్పెక్టర్ డి.నరేష్ కుమార్ వెల్లడించారు. వాహనదారులు అధిక వేగంతో ప్రయాణించకుండా జాగ్రత్తలు పాటించాలని, తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఆయన సూచించారు.



# విజయశాంతి చిత్రపటానికి ఖమ్మంలో పాలాభిషేకం

**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం**



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఖమ్మం, మార్చి 31 : ఖమ్మం జిల్లా కేంద్రం మయూర్ సెంటర్‌లోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో మంగళవారం అధికార పార్టీ ఎమ్మెల్సీ విజయశాంతి ఫోటోకి పాలభిషేకం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె.వి.కృష్ణారావు పాల్గొని మాట్లాడారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు మౌనం వీడాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయని పక్షంలో రాబోయే కాలంలో తగిన ఫలితం అనుభవించక తప్పదని హెచ్చరించారు. గత ప్రభుత్వంలో కూడా అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల యొక్క ఆవేదనను అర్థం చేసుకొని, ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను గురించి మాట్లాడిన అధికార పార్టీ ఎమ్మెల్సీ విజయశాంతికి ఉద్యమకారుల అందరి తరపున ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు. ప్రతి ఒక రాజకీయ పార్టీ , వివిధ కుల సంఘం నాయకులు గళం విప్పి ఉద్యమకారుల తరపున నిలబడి తమకు న్యాయం జరిగేంతవరకు సహాయ సహకారాలతో పాటు మద్దతు తెలపాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మేనిఫెస్టో లో ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ ల స్కీం లో భాగంగా ఆరో గ్యారెంటీగా ప్రతి ఉద్యమకారునికి 250 చదరపు గజాల స్థలం, ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు మరియు 25 వేల రూపాయలను పెన్షన్స్ సౌకర్యంగా కలపిస్తామన్నారు, కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అయినా వాగ్దానాలను నెరవేర్చకపోవడం బాధగా అనిపించిందని, ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారని, ఉద్యమకారులకు ప్రయారిటీ ఇచ్చి ఉంటే గౌరవంగా ఉండేదని అభిప్రాయపడ్డారు. దీనిపై కమిటీ వేస్తామని ప్రభుత్వం చెబుతోందని, దాంతో మరింత ఆలస్య మవుతుందని విజయశాంతి తెలిపారనీ, దానిపై ఉద్యమకారులందరూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గుంతేటి వీరభద్రం, రడం సురేష్, లింగన బోయిన సతీష్, బత్తిన మధుగౌడ్, రవిచంద్ర చౌహాన్, ఎస్ డి బురాన్, ఆసిఫ్, దరిపల్లి వీరబాబు, భుక్య శ్రీనివాస్ నాయక్, అజ్మీరా వీరన్న నాయక్, ఎస్.కే.సలీం, గాజుల రవి, మెట్టు వెంకటేశ్వర్లు, దాసరి శ్రీనివాస్, దొడ్డా శ్రీనివాస్ రెడ్డి, రవీంద్ర నాయక్, కొట్టే ఉపేందర్, గాలి రాము గౌడ్, యాకుబ్, బచల పద్మాచారి, యస్.కే. నాగులు మీరా తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీ-1లో నిర్మాణాత్మక సమావేశం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

గోదావరిఖని టౌన్, మార్చి 31: సింగరేణి ఆర్జీ-1 ఏరియా జీఎం కార్యాలయంలో మంగళవారం గుర్తింపు సంఘం ప్రతినిధులు, వివిధ విభాగాల అధికారులతో జీఎం లలిత్ కుమార్ అధ్యక్షతన ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించారు. గత సమావేశంలో తీసుకున్న కొన్ని నిర్ణయాలు అమలులోకి వచ్చాయని, మిగిలిన సమస్యలను కూడా సానుకూల వాతావరణంలో పరిష్కరిస్తామని జీఎం తెలిపారు. జీడీకే-11 ఇంక్లైన్‌లో ఒకే రోజు రికార్డు స్థాయిలో బొగ్గు ఉత్పత్తి నమోదైందని, త్వరలో మూడో కంటిన్యూస్ మైనర్ యంత్రం రానుందని చెప్పారు. సిఎస్‌పి విభాగం అధిక రేక్స్ సరఫరా చేసినందుకు అభినందించారు. ఇదే స్ఫూర్తితో అందరూ కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గుర్తింపు సంఘం ప్రతినిధులు పలు డిమాండ్లను జీఎం దృష్టికి తెచ్చారు. గనుల్లో బిట్లు, డ్రిల్ రాడ్స్ కొరత నివారణ, నాణ్యమైన నట్-బోల్ట్స్ సరఫరా, జీడీకే-1 ఇంక్లైన్‌లో మ్యాన్ రైడింగ్ సిస్టమ్ ఏర్పాటు, వన్ ఇంక్లైన్ కార్మికులకు కన్వేయర్ ఆపరేటర్ ప్రమోషన్లు, అండర్‌గ్రౌండ్ మైన్లలో ఎల్‌హెచ్‌డీ, ఎస్‌డీఎల్ కొత్త యంత్రాల ఏర్పాటు, జీఎం ఆఫీసులో దుర్గామాత ఆలయం నిర్మాణం, జీడీకే-11లో మూడో మ్యాన్ రైడింగ్ పనుల పూర్తి, ఏరియా వర్క్‌షాప్‌లో రోడ్లు-షెడ్ల మరమ్మతులు, వేసవిలో పని వేళల మార్పు, ఓసిపి-5లో కొత్త డంపర్ల ఏర్పాటు వంటి అంశాలు ప్రస్తావించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచి సెక్రటరీ రంగు శ్రీను, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఏజీఎం ఐఈడీ ఆంజనేయులు, ప్రాజెక్ట్ అధికారి రమేష్, ఏజెంట్లు చిలుక శ్రీనివాస్, ఎల్.రమేష్, నాయకులు మాదన మహేష్, వెంకట రెడ్డి, సిద్దమల్ల రాజు, విజయలక్ష్మి, మల్లిఖార్జున్, అధికారులు రామమోహనరావు, ఫైడీశ్వర్, వరప్రసాద్, నారాయణమూర్తి, డివై పీఎం వేణు, సీనియర్ పీవోలు శ్రావణ్ కుమార్, హన్మంతరావు, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# విద్యతో పాటు సంస్కారం అవసరం

**- విద్యాభివృద్ధికి రూ.1000 కోట్లతో ప్రభుత్వం కృషి - ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**- నిరుద్యోగులకు సాబు ట్రస్ట్ ద్వారా ఉచిత గ్రూప్-1 పుస్తకాల పంపిణీ**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

వనపర్తి, మార్చి, 31 : విద్యార్థులకు కేవలం పాఠ్యపుస్తకాల జ్ఞానం మాత్రమే కాకుండా సంస్కారం, మానవతా విలువలు, తల్లిదండ్రులపై గౌరవం కలిగేలా విద్యాబోధన జరగాలని ఆయన సూచించారు. వనపర్తి పట్టణంలో నిరుద్యోగ యువతకు సాబు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా గ్రూప్-1 పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను పంపిణీ చేశారు. గత మూడు సంవత్సరాలుగా తల్లిదండ్రుల పేరుతో నిరుద్యోగులకు సేవలు అందిస్తున్న ట్రస్ట్ కార్యకలాపాలను ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అభినందించారు.

మంగళవారం వనపర్తి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన "బచ్‌పన్" పాఠశాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని, విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేలా పాఠశాలలు ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. వనపర్తి పట్టణం విద్యాపరంగా అభివృద్ధి చెందుతుండటం సంతోషకరమని, ప్రైవేట్ విద్యాసంస్థల ఏర్పాటు మంచి సూచన అని ఆయన అన్నారు.సొంత ప్రాంతంపై ప్రేమతో సేవాభావంతో పాఠశాలను ఏర్పాటు చేసిన వ్యాపారవేత్త ప్రజా సామాజికవేత మీరాశిపల్లి శ్రీనివాసులు, ఆయన కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు.తెలంగాణ ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని, గత 24 నెలల్లో కేవలం విద్యా వ్యవస్థ బలోపేతానికి రూ.1000 కోట్లు కేటాయించినట్లు ఆయన తెలిపారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు, కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ వంటి విద్యాసంస్థల ఏర్పాటు ద్వారా ప్రతి జిల్లా కేంద్రంలో మెరుగైన విద్యా సదుపాయాలు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాల గురించి ప్రస్తావిస్తూ, తల్లిదండ్రులను సరిగా చూసుకోని ఉద్యోగుల జీతాల నుంచి రూ.10 నుండి 15 వేల వరకు కట్ చేసి వారికి అందించే విధంగా చట్టం తీసుకువచ్చినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వనపర్తి జిల్లా విద్యలో ప్రతిష్టంగా ఉందని ప్రవేటు పాఠశాలలు కూడా విద్యను నాణ్యవంతంగా అందిస్తున్నాయని జిల్లాను విద్యలో మొదటి స్థానానికి తీసుకురావాలని కలెక్టర్ అన్నారు, గత మూడు సంవత్సరాలుగా సాబు ట్రస్టు వ్యవస్థాపకుడు సామాజికవేత శ్రీనివాస్ యాదవ్ నిరుద్యోగులకు వనపర్తి వాసులకు చేసిన సేవలు అభినందనీయమని వారి తల్లిదండ్రుల పేరుతో స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసి పలు ఉచిత కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ఆయనను ఆయన కుటుంబ సభ్యులను అభినందిస్తున్నానని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు సాబు ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రూప్-1 పుస్తకాలను ఎమ్మెల్యే కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ బచాపన్ స్కూల్ రీజినల్ డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డైరెక్టర్ శ్రహంజ్, కౌశిక్,సత్వష్ట, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని, డి ఐ ఈ ఓ అంజయ్య, అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్. కౌన్సిలర్ క్రాంతి గౌడ్, పాఠశాల యాజమాన్యం, స్థానిక నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామ భద్రతకు కవచంగా సీసీ కెమెరాలు ఏర్పాటు

**- గంధంపల్లి-కొత్తపేట గ్రామ భద్రతకు పెద్ద పీట వేస్తున్న సర్పంచ్ - భద్రతే అభివృద్ధికి బలమైన పునాది - సీసీ కెమెరాల ప్రారంభోత్సవానికి ఎస్పీకి ఆహ్వానం.. - "సేఫ్ విలేజ్-స్మార్ట్ విలేజ్" లక్ష్యం - సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



మహబూబాబాద్ టౌన్, మార్చి 31 : ప్రజల భద్రత, గ్రామ అభివృద్ధి, నేర నియంత్రణ దిశగా బయ్యారం మండలం గంధంపల్లి- కొత్తపేట గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శబరీష్‌ని గ్రామ సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క ఇచ్చి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రవీణ్ నాయక్ ఎస్పీతో మాట్లాడుతూ గ్రామంలో ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ, అనుమానాస్పద కదలికలపై నిఘా, రాత్రి వేళల్లో భద్రతా వ్యవస్థ బలోపేతం చేయడం కోసం ముఖ్య ప్రదేశాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసిమని, గ్రామాభివృద్ధి కేవలం రోడ్లు, కాలువలు, లైట్లు వరకే పరిమితం కాకుండా, ప్రజల ప్రాణ ఆస్తులకు భద్రత కల్పించడమూ ప్రజాప్రతినిధుల బాధ్యతేనని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని గ్రామ స్థాయికి తీసుకువచ్చి, "సేఫ్ విలేజ్-స్మార్ట్ విలేజ్" లక్ష్యంగా ఈ సీసీ కెమెరాల వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ కి వివరించారు. ఇప్పటివరకు గ్రామాల్లో అభివృద్ధి పనుల పేరుతో చాలామంది కేవలం హామీలకే పరిమితమైతే కొత్తపేట -- గంధంపల్లి సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ శ్రీ మాత్రం పని ద్వారా పరిపాలన ఎలా ఉండాలో చూపిస్తున్నారని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. "గ్రామానికి నాయకుడు ఉంటే ఇలానే ఉండాలని... ప్రజల భద్రతను తన బాధ్యతగా తీసుకునే ప్రజాప్రతినిధి చాలా అరుదు" అని, ఇది కేవలం ఒక సర్పంచ్ పని కాదని, గ్రామ పాలనను కొత్త దిశగా తీసుకెళ్లే దృఢ సంకల్పమంటూ గ్రామస్థులు ప్రశంసిస్తున్నారు.ఎస్పీని ఆహ్వానించిన వారిలో సర్పంచ్ తో పాటు గార్ల బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ లోగిడ రవేందర్ ఉన్నారు.






# గ్రామసభలు విజయవంతం చేయాలి

## - జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా - ఎంపీడీవోలు, ఎంపీవోలు, హౌసింగ్ అధికారులతో సమీక్ష

కరీంనగర్, మార్చి 31: ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 2న జిల్లాలో గ్రామసభలు విజయవంతంగా నిర్వహించేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. మంగళవారం రాత్రి కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామసభల నిర్వహణ, విజయవంతానికి చేపట్టవలసిన ప్రణాళికపై ఎంపీడీవోలు, ఎంపీవోలు, హౌసింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 2న ప్రశాంతమైన వాతావరణంలో గ్రామసభలు విజయవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ పథకాలను ప్రజలందరికీ వివరించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలను వెల్లడించాలన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం, ఆరోగ్యశ్రీ సన్నబియ్యం, రేషన్ కార్డుల పంపిణీ తదితర పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. దీంతోపాటు కొత్తగా ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. విద్యా వైద్యానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు, మహిళా శిశు సంక్షేమానికి అమలు చేస్తున్న కార్యక్రమాలను గురించి ప్రజలకు వివరించాలని అన్నారు. లబ్ధి పొందిన ప్రజల అభిప్రాయాలను గ్రామసభ ముందుంచాలని తెలిపారు. ప్రజా ప్రతినిధులు గ్రామసభల్లో తప్పనిసరిగా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులంతా ప్రత్యేక శ్రద్ధతో ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జడ్పీ సీఈవో శ్రీనివాస్, డిపిఓ జగదీశ్వర్, డిఆర్డిఓ శ్రీధర్, గృహ నిర్మాణ శాఖ పిడి శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో మెనూ, పరిశుభ్రతపై రాజీ లేదు - కలెక్టర్ అంకిత్

## - జూలూరుపాడు విద్యాసంస్థల్లో ఆకస్మిక తనిఖీలు - లోపాలపై ఆగ్రహం.

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

భద్రాద్రి-కొత్తగూడెం, మార్చి 31: పాఠశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం, శుభ్రమైన తాగునీరు అందించడంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం సహించబోమని జిల్లా కలెక్టర్ అంకిత్ హెచ్చరించారు. మంగళవారం జూలూరుపాడు మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, జూనియర్ కళాశాల, అలాగే పడమటి నర్సాపురం గిరిజన బాలికల ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా స్థాయి, ఆహార నాణ్యత, తాగునీటి సదుపాయాలు, మౌలిక వసతులను సమగ్రంగా పరిశీలించారు. కస్తూరిబా పాఠశాలలో విద్యార్థులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్, భోజన నాణ్యత, మెనూ అమలుపై ఆరా తీశారు. మెనూ పాటించకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, పోషకాహారం అందేలా చూడాలని ఆదేశించారు. డైనింగ్ హాల్, కిచెన్‌ను పరిశీలించి వడ్డించనున్న ఆహారాన్ని తనిఖీ చేశారు. బీట్‌రూట్ వంటి కూరగాయలు అందించకపోవడంపై సిబ్బందిని ప్రశ్నించారు. పాఠశాలలో పనిచేయని ఆర్.ఓ ప్లాంట్‌పై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్, వారం రోజుల్లో మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశించారు. చేతులు కడుక్కునే ప్రదేశంలో ట్యాపులు లేకపోవడంపై వివరణ కోరారు. గ్యాస్ సదుపాయం, సిబ్బంది, ఖర్చులపై వివరాలు తెలుసుకున్నారు. పడమటి నర్సాపురం గిరిజన బాలికల పాఠశాలలో కూడా తనిఖీలు నిర్వహించిన కలెక్టర్, స్టోర్‌రూమ్‌లో కుళ్లిన కూరగాయలు కనిపించడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటిని వెంటనే తొలగించి, భవిష్యత్తులో నాణ్యమైన కూరగాయలనే వినియోగించాలని ఆదేశించారు. అలాగే బయోమెట్రిక్ యంత్రాలు పనిచేయకపోవడంపై



అసహనం వ్యక్తం చేస్తూ, వెంటనే మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని లేకపోతే తొలగించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల ఆరోగ్యం, విద్యా నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. అనవసర ఖర్చులను తగ్గించి, విద్యార్థుల సౌకర్యాల అభివృద్ధికి నిధులను వినియోగించాలని సూచించారు. ఈ తనిఖీలలో తహసీల్దార్ శ్రీనివాస్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇండ్ల గణన జాబితాను పకడ్బందీగా చేపట్టాలి

## - జిల్లా కలెక్టర్ కె.హరిత

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఆసిఫాబాద్, మార్చి 31: జిల్లాలో జనగణన 2027లో భాగంగా మొదటి విడత ఇండ్ల గణన జాబితాను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి ఛార్జ్ అధికారులు, ఫీల్డ్ అధికారులు, సాంకేతిక సిబ్బందికి నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనాభా గణన కార్యక్రమంలో భాగంగా చార్జ్ అధికారులుగా వ్యవహరిస్తున్న తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు తమ పరిధిలోని ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రతి రెవిన్యూ గ్రామం, ప్రతి గ్రామపంచాయతీ లో క్షేత్రస్థాయిలో సందర్శించి క్షేత్ర సహాయకులతో హౌస్ లిస్ట్ బ్లాక్ లను రూపొందించాలని తెలిపారు. జన గణన మహా యజ్ఞంలో భాగంగా ఏప్రిల్ 1వ తేదీ నుండి ఇండ్ల గణన కార్యక్రమం మొదలవుతుందని, కార్యక్రమ నిర్వహణకు గాను బ్లాక్ ల వారీగా మ్యాప్ లను రూపొందించాలని తెలిపారు. ప్రతి ఎన్యుమరేటర్ కు 700 నుండి 800 మంది జనాభా



వచ్చే విధంగా బ్లాక్ లను ఏర్పాటు చేయాలని, బ్లాక్ ల ఏర్పాటులో ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ పూర్తి చేయాలని, ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే శిక్షణలో నివృత్తి చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో 335 గ్రామపంచాయతీలు, 2 మున్సిపాలిటీలలో ఇండ్ల గణన ఏర్పాట్లను పూర్తి చేసి వారం రోజులలోగా నివేదికల సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, క్షేత్ర సహాయకులు, సాంకేతిక సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా కమిషన్ నివేదిక 2026 ను సవరించాలి

## యుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ





(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మేడ్చల్ మల్కాజిగిరి, మార్చి 31: తెలంగాణ విద్యా కమిషన్ 2026 ను సవరించాలని కోరుతూ భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళి రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ కి వినతిపత్రం అందజేశారు. అనంతరం అసంఘ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మాదం తిరుపతి, తాటికొండ రవి, మాట్లాడుతూ, విద్యా కమిషన్ లో అనేక సవరణలు చేయాల్సిన అవసరం ఉందని కమిషన్ మా సవరణలను పరిగణలోకి తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కమిషన్‌కి అందించిన సవరణలు మీడియాకు తెలిపారు.

**పాఠశాల విద్య:** 3 కిలోమీటర్లు, 5 కిలోమీటర్ల పరిధిలో పాఠశాలలను అందుబాటులోకి తీసుకురావాలి. విద్యార్థుల సంఖ్యను ప్రాతిపదికగా తీసుకుని నూతన పాఠశాలలను ఏర్పాటు చేయాలి. మండల పరిధిలో ఏర్పాటు చేసే పాఠశాలల సంఖ్యపై ఉన్న పరిమితిని తొలగించాలి.

**మధ్యాహ్న భోజన పథకం:**

మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వమే నేరుగా నిర్వహించాలి; 'అక్షయ పాత్ర' వంటి మధ్యవర్తిత్వ సంస్థలను తొలగించాలి. ఈ పథకంలో పనిచేసే కార్మికులను ప్రభుత్వ ఉ ద్యోగులుగా గుర్తించి, నియమించాలి. ప్రతి పాఠశాలలో భోజన పథక నిర్వహణ కోసం ఒక పర్మనెంట్ 'నాన్-టీచింగ్' పోస్టును కేటాయించాలి.

**ఇంటర్మీడియట్ అండ్ ఉన్నత విద్య:**

ప్రస్తుత 10+2+3 విద్యా విధానాన్ని యథాతథంగా కొనసాగించాలి; సెమిస్టర్ విధానాన్ని రద్దు చేయాలి. డిగ్రీ కోర్సు కాలపరిమితిని 3 ఏళ్ల నుండి 4 ఏళ్లకు పెంచే ప్రతిపాదనను ఉ పసంహరించుకోవాలి. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు అనుబంధంగా ఉన్న హాస్టళ్లలో సీట్ల సంఖ్యపై పరిమితిని ఎత్తివేయాలి. పిఏపిసిఈటి, పరీక్షను యథాతథంగా కొనసాగించాలి.

**విద్యా సంస్థల నియంత్రణ అండ్ నియామకాలు:**

జిల్లా విద్యా బోర్డుల చైర్మన్‌లుగా కలెక్టర్లకు బదులు ఐఏఎస్ , స్థాయి రిటైర్డ్ విద్యా అధికారులను నియమించాలి. బోధన మరియు బోధనేతర సిబ్బందిని కాంట్రాక్టు పద్ధతిలో కాకుండా శాశ్వత ప్రాతిపదికన నియమించాలి. ప్రైవేట్ విద్యా సంస్థలలో కూడా ప్రభుత్వ పాఠశాలల మాదిరిగానే ఆటస్థలాలు, లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్స్ వంటి సౌకర్యాలు ఉండేలా చూడాలి. ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల ఫీజుల నియంత్రణకు స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలి.


ఇతర ముఖ్య అంశాలు: విద్యార్థి సంఘం ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల వయోపరిమితిని 35 ఏళ్లకు పెంచాలి. పోలిటెక్నిక్ పూర్తి చేసిన విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం లాటరల్ ఎంట్రీ సౌకర్యాన్ని మెరుగుపరచాలి. వి అనాథ పిల్లల కోసం, వికలాంగుల కోసం రాష్ట్రవ్యాప్తంగా వసతితో కూడిన ప్రత్యేక ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థలను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర సలహాదారులు నార్ల చంద్రశేఖర్, యూఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్లాపురం మధు, రాష్ట్ర నాయకులు నాచారం శేఖర్, చందు తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాలలో "స్మోకింగ్ జోన్"ల పేరిట యువత జీవితాలతో ఆటలు

## - కాలుష్యంతో ప్రజలకు ఇబ్బందులు, పట్టించుకోని పోలీసులు

(ప్రజాలక్ష్యం బ్యూరో)




మంచిర్యాల, మార్చి 31 : మంచిర్యాల పట్టణంలో "స్మోకింగ్ జోన్"ల పేరుతో యువతను తప్పుదోవ పట్టిస్తున్న ఘటనలు రోజురోజుకీ పెరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని కొన్ని కేఫ్‌లు, టీ షాపుల్లో ప్రత్యేక గదులు ఏర్పాటు చేసి వాటిని స్మోకింగ్ జోన్‌లుగా నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఈ ప్రదేశాల్లో యువత సిగరెట్లకు అలవాటు పడుతూ, మొబైల్ ఫోన్లలో ఆన్‌లైన్ గేమ్‌లకు బానిసలవు తున్నారని చెబుతున్నారు. దీని ప్రభావంతో వారి చదువు, భవిష్యత్తు దెబ్బతింటోందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంకా కొన్ని స్మోకింగ్ పాయింట్ల వద్ద డ్రగ్స్ వినియోగానికి కూడా అవకాశం కల్పిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో యువత మానసికంగా, శారీరకంగా తీవ్రంగా దెబ్బతింటున్నారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అంతేకాకుండా, ఈ స్మోకింగ్ జోన్‌ల వల్ల వెలువడుతున్న పొగ, దుర్వాసన కారణంగా సమీపంలోని ఇళ్లలో నివసించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు శ్వాసకోశ సమస్యలకు గురవుతున్నారని స్థానికులు చెబుతున్నారు. కాలుష్యం పెరిగి పరిసరాల వాతావరణం కూడా దెబ్బతింటోంది. ఇంత జరుగుతున్నా సంబంధిత పోలీస్ అధికారులు మాత్రం సరైన చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు వెంటనే తనిఖీలు నిర్వహించి, అక్రమంగా నడుస్తున్న స్మోకింగ్ పాయింట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# హనుమాన్ మాల ధారణ స్వాములకు పండ్లు,త్రాగునీరు పంపిణీ

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

లక్షెట్టిపేట, మార్చి 31 : కొండగట్టుకు పాదయాత్రగా బయలుదేరిన హనుమాన్ మాలాధారణ స్వాములకు లక్షెటిపేట యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాందేని చిన్న వెంకటేష్ ఆధ్వర్యంలో పండ్లు, త్రాగునీరు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ పాదయాత్రగా బయలుదేరుతున్న స్వాములు రాత్రిపూట వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉండటం వల్ల స్వాములు జాగ్రత్తగా నడవాల్సిందిగా కోరారు. కొండగట్టు అంజన్న ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ దొంత అంజలి-నర్సయ్య, వైస్ చైర్మన్ రాజేశ్వరి, వెంకటస్వామి గౌడ్, కౌన్సిలర్లు యువజన కాంగ్రెస్ సభ్యులు, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు, నాయకులు, మైనారిటీ నాయకులు పాల్గొనడం జరిగింది.



# స్వచ్ఛందంగా రోడ్డు విస్తరణ పనులు

## - 35ఫీట్ల వరకు కొలతలు పెట్టుకుంటున్న వ్యాపారులు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

లక్షెట్టిపేట, మార్చి 31 : లక్షెటిపేటలో రోడ్డు వెడెల్పు విస్తరణకై మున్సిపల్ అధికారులు విధించిన గడువు మంగళవారంతో ముగిసింది. లక్షెటిపేట మున్సిపాలిటీలోని ఊత్కూర్ చౌరస్తా నుండి పాత బస్టాండ్ వరకు 80ఫీట్ల రోడ్డుకు అధికారులు ఇప్పటికే రోడ్డుకు ఇరువైపుల ఉన్నటువంటి వ్యాపారులకు, ఇంటి యజమానులకు ఆదేశాలు జారీ చేయడం తో పాటు మార్కింగ్ చేశారు. కాని వ్యాపారులు తమ దుకాణాల ముందు ఉన్న రేకుల షెడ్లు మాత్రమే తీసేసారు. మార్చి 31నాటికీ అధికారులు విధించిన గడువు ముగియడంతో మంగళవారం రోజు మున్సిపల్ అధికారులు, సిబ్బంది మరోసారి ఇరువైపుల ఉన్న ఇంటి యజమానులకు, వ్యాపారస్తులకు తాము మార్కింగ్ పెట్టిన వరకు తీసివేయాల్సిందిగా లేనియెడల తామే తొలగిస్తామని తెలపడంతో కొంతమంది వ్యాపారులు 70ఫీట్ల మేరకు రోడ్డు వెడెల్పు సరిపోతుందంటూ మధ్యలో ఉన్న డివైడర్ నుండి 35ఫీట్ల వరకు కొలతలు చూసుకుంటు తమ దుకాణాల ముందున్న గద్దెలను జేసిబి సహాయంతో తొలగించే పనుల్లో మునిగారు. అంతేకాకుండా అధికారులు 10ఫీట్లు మేరకు తగ్గిస్తారన్న ఆశతో ఎదిరిచూ స్తున్నారు.

# లక్షెట్టిపేటలో సివిల్ సప్లై అధికారుల ఆకస్మిక తనిఖీలు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



లక్షెట్టిపేట, మార్చి 31 : లక్షెట్టిపేట పట్టణంలో మంగళవారం సివిల్ సప్లై అధికారులు హోటల్లు, రెస్టారెంట్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం మేరకు తనిఖీలు చేపట్టిన అధికారులు, గృహ వినియోగానికి సంబంధించిన డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు ఉపయోగిస్తున్నట్టు గుర్తించారు. ఈ తనిఖీలలో మొత్తం 10హోటళ్లలో డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు వాడుతున్నట్లు బయటపడగా అధికారులు 14సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. హోటళ్లలో డొమెస్టిక్ సిలిండర్ల వినియోగం చట్టరీత్యా నేరమని అధికారులు స్పష్టం చేశారు. వాణిజ్య అవసరాలకు తప్పనిసరిగా కమర్షియల్ సిలిండర్లనే ఉపయోగించాలని హెచ్చరించారు. ఇలాంటి ఉల్లంఘనలు కొనసాగితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డీసీఎస్ఓ వేణుగోపాల్, డీటీసీఎస్ శ్రావంతి రెడ్డి, ఇన్స్పెక్టర్లు భూమేష్, మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదకరంగా మారిన గోడ

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

లక్షెట్టిపేట, మార్చి 31 : లక్షెటిపేట మున్సిపాలిటీలోని 15వ వార్డు అంకతివాడలోని శ్రీ సాయి ల్యాబ్ వెనుక రోడ్డు పక్కన గల కరెంటు స్తంభం పై గోడ ఒరిగి చాలా ప్రమాదకరంగా మారింది. అ రోడ్డుపైన నడిచే వారు ప్రాణలను అరచేతిలో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ ప్రయాణం సాగించేవారు. ఏ సమయంలో స్తంభం వంగిపోయి ప్రమాదం జరుగుతుందో అని కాలనీవాసులు ఆందోళన చెందేవారు. ఈ విషయం కౌన్సిలర్ గోప సుజాత-చిన్న రమేష్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన వారు స్థానిక ప్రజల సహాయంతో ఆ గోడలు పడగొట్టి సమస్య లేకుండా చేశారు. దీంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.



# మహాలక్ష్మి పథకం మహిళలకు వరం : జిల్లా కలెక్టర్ కె.హరిత

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఆసిఫాబాద్, మార్చి 31: మహిళల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి పథకం మహిళలకు వరం లాంటిది అని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్. టి. సి. ప్రయాణ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మహాలక్ష్మి పథకం ప్రత్యేక కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఒక వరం అని, ఈనెల 29వ తేదీ నాటికి జిల్లాలో ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలకు 77 కోట్ల రూపాయలు ఆదా అయ్యాయని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా చిన్నచిన్న వ్యాపారాలు, వీధి వ్యాపారాలు చేసే మహిళలు ఉచిత ప్రయాణం ద్వారా ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారని తెలిపారు. గతంలో ఏదైనా పని ఉన్నట్లయితే పురుషులు మాత్రమే వెళ్లేవారని, ఇప్పుడు మహిళలే పనులను పూర్తిచేసుకుని వస్తున్నారని, ఈ క్రమంలో ప్రభుత్వం చేపట్టిన మహాలక్ష్మి పథకం ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు ధైర్యం, భరోసా కల్పించిందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ఈ పథకాన్ని ఇతర రాష్ట్రాలు ప్రవేశపెడుతున్నాయని, మన తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. ప్రతి ప్రయాణికురాలు సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా నిత్యం ప్రయాణించే మహిళలకు శాలువాలతో సన్మానం చేశారు. ఆర్ టి సి సిబ్బంది జిల్లా కలెక్టర్ ను శాలువాతో సత్కరించారు.డిపో మేనేజర్ రాజశేఖర్, ఆర్ టి సి సిబ్బంది, మహిళా ప్రయాణికులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆర్టీసీకి పునర్జీవం

**- మహిళా ఆర్థిక స్వావలంబనే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం - మహిళా భాగస్వామ్యంతో లాభాల బాటలో ఆర్టీసీ**
**- వనపర్తి శాసనసభ్యులు తుడి మేఘారెడ్డి**
**- 2 సంవత్సరాల్లో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేసిన 290 కోట్ల మంది మహిళలు**



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

వనపర్తి, మార్చి, 31 : మహిళా ఆర్థిక స్వావలంబననే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని, ఈ నేపద్యంలో ౹ుజ లో మహిళలకు ఉచిత ప్రయాణం, మహిళా సమైక్య భాగస్వామ్యంతో ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేపట్టి మహిళ ఆర్థిక అభివృద్ధికి ఎంతో ఉపయుక్తంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. 99 రోజుల ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా వనపర్తి బస్టాండ్ లో చేపట్టిన లాభాల బాటలో ఆర్టీసీ కార్యక్రమంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొని మాట్లాడారు. కేవలం రెండు సంవత్సరాలలో 290 కోట్ల మంది మహిళలు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం చేశారని, ఇందుకు సంబంధించి పదివేల కోట్ల రూపాయల ఆదాయం ఆర్టీసీకి లభించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో భాగంగా ఆర్టీసీకి పునర్జీవం వచ్చిందని నాడు దీ౹ూ పాలనలో దీనస్థితిలో ఉన్న ఆర్టీసీ నేడు వేలకోట్ల లాభాల బాటలో నడుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సుల ద్వారా నెలకు 70000 ఆదాయం వస్తుందని తద్వారా మహిళలు ఆర్థిక స్వావలంబన పొందేందుకు ఆర్టీసీ ఎంతో ఉపయోగకరంగా మారిందని ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో ప్రతి పల్లె ఆర్టీసీ బస్సు తిరిగేలా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మహిళా సమైక్య ద్వారా కొనుగోలు చేసిన అద్దె బస్సులే ప్రతి మండలంలో ప్రతి గ్రామానికి తిరుగుతాయని తద్వారా గ్రామీణ ప్రజల రవాణా ఇక్కట్లు తొలగిపోవడమే కాకుండా మహిళా సంఘాలకు ఆర్థిక పరిపుష్టి చేకూరుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సొంత ఇంట్లో చెల్లినే సరిగా చూసుకోలేని సన్నాసులు తెలంగాణ మహిళ మూర్తులను ఏ విధంగా గౌరవిస్తారు అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే మహిళలు గౌరవించబడడంతో పాటు ఆర్థిక అభివృద్ధి సాధిస్తారు అన్నారు. వనపర్తి లో రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా మారుతి సు డిపో పక్కనగల మీరు వ్యాపారులను వెనక్కి జరిపించేలా ఆర్టీసీ డిఎం ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. పట్టణ శివారులోని ఇరవై ఎకరాల్లో ఆర్టీసీ డిపోను నూతనంగా నిర్మించుకునేందుకు చర్యలు చేపట్టామని పట్టణంలోని నడిబొడ్డున ఉన్న ఈ డిపో స్థలంలో కమర్షియల్ వ్యాపార సంస్థలను ఏర్పాటు చేస్తే పట్టణానికి ఎంతో లాభంగా ఉంటుందని ఆయన అన్నారు. రూ.200ల కోట్లతో వనపర్తి ఆర్టీసీ బస్టాండ్‌లో సిసి బెడ్ నిర్మాణానికి, అలాగే 1.20 కోట్లతో పెబ్బేరు బస్టాండ్ ఆవరణలో సీసీ బెడ్ నిర్మాణానికి నిధులు మంజూరై ఉన్నాయని వెంటనే పనులు చేపట్టే విధంగా చర్యలు చేపడతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం దేశంలోనే తెలంగాణ ఆదర్శప్రాయంగా నిలుస్తుందని

అందులో వనపర్తి మొదటి వరుసలో నిలిపేలా ప్రతి ఒక్కరం తోడ్పాటును అందించాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం ఆర్టిసిలో ప్రయాణం చేస్తూ తాము ఆర్థిక పరంగా కుటుంబానికి ఎంతగానో సహాయ సహకార అందిస్తున్నామని పలువురు మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మధు గౌడ్, డిఆర్‌డిఓ ఉమాదేవి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఇందిర, ఆర్టిసి డిఎం దేవేందర్ గౌడ్, పట్టణ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ విజయవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి




(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

వనపర్తి, మార్చి, 31 : ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 2న అన్ని గ్రామాలు, మున్సిపాలిటీ వార్డుల్లో నిర్వహించే సభలకు ప్రజలు హాజరై విజయవంతం చేయాలి అని గ్రామ సభలను సమయానుసారం నిబంధనల ప్రకారం సజావుగా నిర్వహించేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలియజేశారు. ఏప్రిల్, 2న నిర్వహించబోయే గ్రామ సభలు, మున్సిపల్ వార్డుల్లో సభల నిర్వహణ విధి విధానాలపై మంగళవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్లు, అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి వాట్లడుతూ గ్రామ సభలు, మున్సిపల్ సభలు పండగ వాతావరణంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని, గ్రామ సభల్లో ప్రజలను, ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ప్రభుత్వం ఏర్పడ్డాక అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలు, లబ్ధిదారుల వివరాలు గ్రామ సభలో చదివి వినిపించాలని, అదేవిధంగా కొత్తగా అమలు చేయబోయే పథకాలు అందరికీ ప్రమాద భీమా, పాఠశాలల్లో అల్పాహార పథకం, జూనియర్ కళాశాల విద్యార్థులకు సైతం మధ్యాహ్న భోజనం వంటి పథకాలనుహా ప్రజలకు వివరించాలని సూచించారు. రాష్ట్ర బడ్జెట్ నుండి గ్రామ పంచాయతీలకు ఇచ్చిన గ్రాంట్స్ వాటిని ఖర్చు చేసిన పనుల వివరాలు సభలో వివరించాలని సూచించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరే విధంగా చూడాల్సిన బాధ్యత కలెక్టర్ల పై ఉందన్నారు.

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ఏప్రిల్ 2న గ్రామ, మున్సిపల్ సభలనుహా పండగ వాతావరణములో సజావుగా నిర్వహించేందుకు ఇప్పటికే అధికారులకు బాధ్యతలు అప్పగించి తగిన ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ఆయా గ్రామాల్లో ఇచ్చిన రైతు భరోసా, రుణ మాఫీ, ధాన్యం సేకరణ, రైతులకు 500 రూపాయల బోనస్, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు పొందిన లబ్ధిదారులు ఎంతమంది ఉన్నారు, 500 రూపాయలకే సిలిండర్, గ్రామాల్లో చేపట్టినహా అభివృద్ధిహా పనులు తదితర అన్ని వివరాలను గ్రామ పంచాయతీలకు పంపించినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధి పై ప్రజలు ఇచ్చే సలహాలు, సూచనలు సైతం స్వీకరించడం జరుగుతుందన్నారు. గ్రామ, మున్సిపల్ వార్డు సభలకు ప్రజలు అత్యధికంగా హాజరై తమ గ్రామ అభివృద్ధి పై అవగాహన ఏర్పరచుకోవడంతో పాటు తమ గ్రామ సమస్యలు ఉంటే చెప్పుకోవాలని కలెక్టర్ కోరారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్ ఖీమ్యా నాయక్, జడ్పీ సిఈఓ యాదయ్య, సిపిఓ హరికృష్ణ, డిపిఓ రఘునాథ్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.సాయినాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగి చేసిన సేవలే గుర్తింపునిస్తాయి

## టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్




(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మెదక్, మార్చి 31 : ఉద్యోగులు తమ విధి నిర్వహణలో అంకితభావంతో చేసిన సేవలే తమకు గుర్తింపునిస్తాయని టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ అన్నారు.మంగళవారం మెదక్ టీఎన్జీవో భవన్లో పశుసంవర్ధక శాఖలో విలేజ్ లైవ్ స్టాక్ ఆఫీసర్గా 29 సంవత్సరాలు సేవలు అందించి ఉద్యోగ విరమణ గావిస్తున్న కోటాల హరిశంకర్ అభినందన సభ కార్యక్రమంలో మాట్లాడారు. వెటర్నరీ ఉద్యోగులు నోరులేని మూగజీవాల సంరక్షణ బాధ్యతగా విధులు నిర్వహిస్తూ గ్రామంలోని రైతుల ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్నారని వారి సేవలను కొనియాడారు.అనంతరం జిల్లా వెటర్నరీ అధికారి వెంకటయ్య టీఎన్జీవో జిల్లా కార్యదర్శి మినికి రాజ్ కుమార్ తో కలిసి హరిశంకర్ దంపతులను శాలువా పూలమాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా సహాధ్యక్షులు ఎండి.ఇక్బాల్ పాషా,ఉపాధ్యక్షులు యండి. ఫజులుద్దీన్,కోటి రఘునాథరావు, సంయుక్త కార్యదర్శి శివాజీ,వెటర్నరీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు బీస గోపాల్,లింగమూర్తి,టీఎన్జీవో ఆర్గనైజింగ్ కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు మఠం సతీష్ కుమార్,సలావుద్దీన్, వెటర్నరీ డాక్టర్లు రేఖ,కావ్య,సుదర్శన్,చెన్నయ్య తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.



# అగ్నికి అహుతైన "క్రియేటివ్ ఈవెంట్స్"

## కార్యాలయ గోదామును సందర్శించిన ఎమ్మెల్యే

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మేడ్చల్ మల్కాజిగిరి, మార్చి 31 : గాజుల రామారం డివిజన్ చంద్రగిరి నగర్ లో ఇటీవల విద్యుత్ షాక్ తో అగ్నికి ఆహుతైన "క్రియేటివ్ ఈవెంట్స్" గోదాము ఘటన స్థలిని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ సందర్శించి బాధితుడు, ఈవెంట్స్ నిర్వాహకుడు వన్మాల రాకేష్ కు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై అగ్నికి ఆహుతైన గోదాములోని ఆస్తి నష్టాన్ని అంచనా వేసి బాధితుడిని ఆదుకుంటామన్నారు. బాధితుడిని పరామర్శించిన వారిలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, ఇమ్రాన్ బేగ్, తెలంగాణ సాయి, సుంకరి చందు, మూసా ఖాన్, చెట్ల వెంకటేష్, దూలప్ప, చంద్రశేఖర్ గౌడ్, ఉపేందర్, ఆంజనేయులు, బోయిని మహేష్, సుంకరి శివ, రాములు గౌడ్, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, సంగమేష్, హమీద్, శ్రవణ్, సయ్యద్ రంజాన్, ప్రసాద్, జునైద్, శివా నాయక్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



కాగజ్‌నగర్, మార్చ్ 31 : ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని డా.కొత్తపల్లి శ్రీనివాస్ డా.అనిత అన్నారు. కాగజ్‌నగర్ పట్టణంలో ని కిమ్స్ మల్టిస్పెషలిటీ ఆసుపత్రిలో శ్రీ కొత్తపల్లి వెంకట లక్ష్మీ-చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ డాక్టర్ కొత్తపల్లి అనిత ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఉచిత కంటి పరీక్షలకు 26 మంది హాజరు కాగా వారిలో 10 మందికి శస్త్రచికిత్స అవసరమని కంటి పరీక్షలకు వచ్చిన వృద్దులను అధైర్య పడవద్దని లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి వారి సహకారంతో ఉచితంగా ఆపరేషన్ లు చేపిస్తామని ఈ ఉచిత కంటి శిబిరం ప్రతి మంగళవారం నిర్వహిస్తామని ఈ అవకాశాన్ని ప్రజాలందురు సద్వినియోగ పర్చుకోగలరని డా. కొత్తపల్లి శ్రీనివాస్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఆప్తమలజిస్ట్ శ్రీనాథ్, ఐ క్యాంప్ ఇన్చార్జి గోపి పాల్గొన్నారు..

# ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



కాగజ్‌నగర్, మార్చ్ 31 : ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రజాలైఫ్ కేర్ ఆసుపత్రిలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని సిర్పూర్ శాసనసభ్యులు, ఫౌండేషన్ అధ్యక్షులు డా.పాల్వాయి హరీష్ బాబు మంగళవారం తెలిపారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరానికి వచ్చిన 40 మందిని పరీక్షించగా అందులో 12 గురికి ఆపరేషన్ అవసరమని వారికి విడతల వారిగా ఆపరేషన్ నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.అలాగే ప్రతి మంగళవారం కంటి పరీక్షలు నిర్వహించబడునని, కంటి శుక్లాలు ఉన్నవారు, కంటి చూపు మందగించిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని అన్నారు.



# బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా వీరభద్రాచారి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కాగజ్‌నగర్, మార్చ్ 31 : బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా కాగజ్ నగర్ పట్టణానికి చెందిన గొల్లపల్లి వీరభద్రాచారి నియమితులయ్యారు.తన సేవలను గుర్తించి ఈ అవకాశం కల్పించిన అధిష్ఠానానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.పార్టీకి విధేయులుగా ఉండి కష్టపడే వారికి బీజేపీలో తగిన గుర్తింపు లభిస్తుందన్నారు.సిర్పూర్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు.

# బట్టుపల్లి చౌరస్థాకు కావేటి సమ్మయ్య నామకరణం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



కాగజ్‌నగర్, మార్చ్ 31 : కాగజ్ నగర్ పట్టణంలోని భట్టుపెల్లి చౌరస్తాకు సిర్పూరు మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ కావేటి సమ్మయ్య చౌరస్తాగా నామకరణం చేస్తూ మంగళవారం మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మాణించింది. వార్డు నెంబర్ 6,7ల పరిధిలో ఉన్న ఈ చౌరస్తాకు తన తండ్రి మాజీ ఎమ్మెల్యే కావేటి సమ్మయ్య చౌరస్తాగా నామకరణం చేయాలని వార్డు నెం 17 కౌన్సిలర్ కావేటి విజయ్ కుమార్ కోరిన నేపథ్యంలో దీనికి నామకరణం చేస్తూ కౌన్సిల్ తీర్మాణించింది. కావేటి సమ్మయ్య విగ్రహాన్ని కూడా ఆ చౌరస్తాలో నెలకొల్పాలని పలువురు కౌన్సిలర్లు చేసిన సూచన మేరకు విగ్రహం ఏర్పాటుకు కూడా కౌన్సిల్ ఆమోదం తెలిపింది.

**ఉద్యమకారునికి అసలైన గౌరవం దక్కింది : దండె విఠల్, ఎమ్మెల్సీ.**

'మలి విడత తెలంగాణ ఉద్యమంలో కావేటి సమ్మయ్య పాత్ర ఎనలేనిది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం సిర్పూరు నియోజకవర్గంలో ఆయన చేసిన ఉద్యమాలు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ప్రాముఖ్యతను తెలిపాయ'ని ఉమ్మడి ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండె విఠల్ అన్నారు. మంగళవారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో భట్టు పెల్లి చౌరస్తాకు కావేటి సమ్మయ్య చౌరస్తాగా నామకరణం చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో భాగంగా కావేటి సమ్మయ్య నల్ల టీ షర్టు ధరించి అసెంబ్లీ పైకి ఎక్కి చేసిన నిరసన రాష్ట్ర ఉద్యమాన్ని ప్రభావితం చేసిందన్నారు. అటువంటి ఉద్యమకారునికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం విలువ ఇవ్వలేదని, ప్రస్తుతం మా (కాంగ్రెస్) ప్రభుత్వం గుర్తించి ఆయనకు సముచిత గౌరవాన్ని కల్పించిందన్నారు.

**కౌన్సిల్ సభ్యులకు ధన్యవాదాలు : కావేటి విజయ్ కుమార్**

తన తండ్రి స్వర్గీయ కావేటి సమ్మయ్య పేరును భట్టుపెల్లి చౌరస్తాకు నామకరణం చేయడం సంతోషకరమని 17వ వార్డు కౌన్సిలర్ కావేటి విజయ్ కుమార్ అన్నారు. తన కోరికతో మంగళవారం జరిగిన సమావేశంలో దీనిని ఏకగ్రీవంగా ఆమోదించిన తోటి కౌన్సిలర్లకు, ఇందుకు సహకరించిన మున్సిపల్ అధికారులకు ధన్యవాదాలు తెలుపుతున్నానని కావేటి విజయ్ కుమార్ అన్నారు.

# ఎమ్మెల్యే హరీశ్ బాబుకు కీలక బాధ్యతలు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



కాగజ్‌నగర్, మార్చ్ 31 : బీజేపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ శాశ్వత ఆహ్వానిత సభ్యు డిగా సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీశ్ బాబు నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆసిఫాబాద్ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న హరీశ్ బాబుకు ఈ కీలక బాధ్యతలు అప్పగించడం ద్వారా పార్టీ అధిష్ఠానం స్థానిక నాయకత్వానికి పెద్దపీట వేసినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# రాగి వేణు మృతి అత్యంత బాధాకరం

## ఎమ్మెల్యే మేఘారెడ్డి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



వనపర్తి, మార్చి, 31 : ( ప్రజాలక్ష్యం ) వనపర్తి పట్టణం 1వ వార్డుకు చెందిన రాగివేణు మృతి చెందడం అత్యంత బాధాకరమైన విషయమని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే రాగివేణు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విలువైన కుటుంబానికి తానెల్లప్పుడు అండదండగా ఉంటానని, మృతి చెందిన వ్యక్తిని తీసుకు రాలేమని, మనోధైర్యం పాటించాలని ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, స్థానిక కౌన్సిలర్ జయశ్రీ చుక్కరాజు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, జూ౹ుషె సభ్యులు శంకర్ ప్రసాద్, నాయకులు ఎస్ ఎల్ ఎన్ రమేష్, లక్కాకుల సతీష్, స్థానిక కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఆన్లైన్ ద్వారా ఇసుక కేటాయింపులు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మహబూబాబాద్ టౌన్, మార్చి 31: రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ఇసుక సరఫరా పంపిణీలో కొత్త మార్గదర్శకాలు జారీ చేయడం జరిగిందని జిల్లాలో ఇకపై మానువల్ పద్ధతిలో కూపన్లు పంపిణీ చేయడం జరగదని,కొత్త మార్గదర్శకాలు నిబంధనల ప్రకారం ఇక పూర్తిస్థాయిలో ఆన్లైన్ విధానం ద్వారా మాత్రమే ఇసుక సరఫరా కూపన్లు ఇవ్వడం జరుగుతుందని,అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. అనిల్ కుమార్, జిల్లా మైనింగ్ అధికారి వెంకటరమణ మంగళ వారం సాయంత్రం ఒక ప్రకటనలు తెలిపారు.జిల్లాలోని ప్రజలు ఇసుక అవసరం ఉన్న ప్రతి ఒక్కరూ కొత్త మార్గదర్శకలను పాటించా లని వారు కోరారు,



## ఇసుక వేలంతో రూ.94 వేల ఆదాయం

### తహసిల్దార్ సతీష్ కుమార్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మెదక్, మార్చి 31 : సీజ్ చేసిన ఇసుక వేలం ద్వారా రెవెన్యూ శాఖకు రూ.94వేల యాభై రూపాయల ఆదాయం సమకూరినట్లు పాపన్నపేట తహసీల్దార్ సతీష్ కుమార్ తెలిపారు.మంగళవారం మండల పరిధిలోని చిత్రియాలలో గత కొన్ని రోజుల క్రితం రెవెన్యూ అధికారులు మంజీర నది నుంచి అక్రమంగా ప్రోగుచేసిన ఇసుకను తహా సిల్దార్ సిబ్బంది సీజ్ చేసిన విషయం పాఠకులకు విదితమే. కాగా మంగళవారం వేలంపాట చిత్రియల్ గ్రామంలో బహిరంగ వేలం వేయగా 165 క్యూబిక్ మీటర్ల ఇసుకను గుర్తించి ఒక్క క్యూబిక్ మీటర్‌కు రూ.570 రూపాయలుగా నిర్ధారించి తహా సిల్దార్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించగా గ్రామానికి చెందిన శేఖయ్య రూ.94 వేల యాభై రూపాయల హెచ్చు పాట పాడి కైవసం చేసుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సత్తు స్వామీ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## మహాలక్ష్మి పథకం మొదటి వార్షికోత్సవ సంబరాలు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మేడ్చల్ మల్కాజిగిరి మార్చి 31 : మహిళలకు ఆర్టిసి బస్సు లో ఉచిత ప్రయాణం మహా లక్ష్మి పథకం,మొదటి వార్షిక సంవత్సరం పూర్తి చేసుకోవడంలో బాగంగా రాష్ట్ర , జిల్లా స్థాయిలో విజయోత్సవ సంబరాలను నిర్వహించారు.ఈ మహా లక్ష్మి పథకం ద్వారా ఇప్పటి వరకు 290.27 కోట్ల మహిళ ప్రయాణికులు లబ్ది పొందారని. ఈ కార్యక్రమాన్ని, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని ఆల్వాల్ సఖి సెంటర్ నందు జిల్లా స్టాయి వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు మహిళ ప్రయాణికులను, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్, సమాఖ్య లీడర్స్ నీ ఆహ్వానించామని తెలిపారు. ఈ సందర్భంగా మహిళ ప్రయాణికులు, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్, సామాక్య లీడర్స్, పాల్గొని వారి యొక్క అనుభవాలను, ఉచిత ప్రయాణం ద్వారా పొందుతున్న లబ్ధిని వివరించారు. ఈ కారిక్రమములో మహిళా, శిశు, దివ్యాం గుల, వయోవృద్ధ సంక్షేమ శాఖ అధికారి , సిడిపిఓ , లు, సూపర్ వైజర్స్, సఖి స్టాఫ్, డి డబ్ల్యు ఓ, ఆఫీస్ స్టాఫ్, డి సి పి యు, స్టాఫ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ములకలపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు క్రాంతి కన్నుమూత

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



పాల్వంచ, మార్చి 31 : భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా ములక లపల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు క్రాంతి (45) కన్నుమూశారు. మంగళవారం ములకలపల్లిలో ఆయన భౌతిక కాయానికి అంత్యక్రియలు జరిగాయి. పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు, యూనియన్ నాయకులు,అన్ని రాజకీయ పార్టీల నాయకులు, స్థానిక ప్రజలు, అన్ని వర్గాల ఝుతీబ ఈ అంత్యక్రియలలో పాల్గొని కడసారి కన్నీటి వీడ్కోలు పలికారు. పాత్రికేయుడుగా క్రాంతి గతంలో నమస్తే తెలంగాణ భద్రాచలం టౌన్ రిపోర్టర్‌గా పని చేశారు. క్రాంతి ప్రస్తుతం ములకలపల్లిలో దిశ విలేఖరిగా పని చేస్తూ గుండె పోటుతో మృతి చెందారు. ఆయన అకాల మరణం చాలా బాధాకరమని, మంచి అభ్యుదయ భావాలు కలిగిన వ్యక్తి దూరమవ్వటం సమాజానికి చాలా లోటని అన్ని పక్షాల వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## అగ్నివీర్ లో చేరుటకు దరఖాస్తు చేసుకోండి

### జిల్లా యువజన,క్రీడల అధికారి తుంబూరు సునీల్ రెడ్డి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఖమ్మం, మార్చి 31: భారత ప్రభుత్వం, అగ్నిపథ్ పథకంలో భాగంగా భారత సైనిక విభాగంలో అగ్నివీర్‌గా చేరుటకు పురుష అభ్యర్థుల నుండి 2027 సవత్సరమునకు గాను దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఖమ్మం జిల్లా యువజన, క్రీడల అధికారి తుంబూరు సునీల్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివాహం కాని పురుష అభ్యర్థులకు మాత్రమే అర్హులని, 8వ తరగతి ఆపైన చదివిన వారు 01.07.2005 నుండి 01.07.2009 మధ్యలో జన్మించిన వారై వుండాలని సూచించారు. ఆసక్తి, అర్హత కలిగిన ఖమ్మం జిల్లాలోని యువకులు 01.04.2026 తేది లోపు (www,joinindianarmy.nic.in) వెబ్ పోర్టల్‌ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

## రెవెన్యూ శాఖలో మురళీధర్ రావు సేవలు ఆదర్శనీయం - కలెక్టర్ రాహుల్ శర్మ

### - 30 ఏళ్ల సేవలకు ఘనంగా పదవీ విరమణ సన్మానం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జయశంకర్ భూపాలపల్లి, మార్చి 31: గత 30 సంవత్సరాలుగా రెవెన్యూ శాఖలో విధులు నిర్వహిస్తూ చూపిన నిబద్ధత, కర్తవ్యనిష్ఠ ఆదర్శనీయం అని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. జిల్లా ఐడీఓసీ కార్యాలయంలో పరిపాలన అధికారిగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన ఆర్. మురళీధర్ రావుకు ఆత్మీయ వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మురళీధర్ రావు నిజాయితీ, బాధ్యతాయుతంగా పనిచేసిన అధికారి అని కొనియాడారు. విధుల పట్ల ఆయన చూపిన అంకితభావం ఇతర ఉద్యోగులకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. రెవెన్యూ శాఖలో మూడు దశాబ్దాల పాటు ప్రజలకు విశిష్ట సేవలు అందించడం అభినందనీయమని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుదనం, పారదర్శకతతో పనిచేస్తూ కార్యాలయ పనితీరును మెరుగుపర్చడంలో ఆయన కీలక పాత్ర పోషించారని చెప్పారు.



ఇలాంటి అంకితభావంతో పనిచేసే అధికారుల వల్లే పరిపాలన వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మురళీధర్ రావును పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, టీజీఓ కార్యదర్శి సునీల్ కుమార్, టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి షఫీ సర్కార్, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శంకరయ్య తదితరులు పాల్గొని మురళీధర్ రావుకు శుభాకాంక్షలు తెలిపారు.

## మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు భారీగా లాభం

### - భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

### - ఉచిత ప్రయాణాలతో రూ.10 వేల కోట్ల ప్రయాణ చార్జీల ఆదా

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జయశంకర్-భూపాలపల్లి, మార్చి 31 : మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం ద్వారా రాష్ట్రంలోని మహిళలు భారీగా లాభపడుతున్నారని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, మహాలక్ష్మి పథకం కింద 290 కోట్ల ఉచిత ప్రయాణాలు పూర్తి చేసిన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈ పథకం ద్వారా మహిళలు సుమారు రూ.10 వేల కోట్ల ప్రయాణ చార్జీలను ఆదా చేసుకున్నారని తెలిపారు. మహిళలపై ఉన్న ఆర్థిక భారం తగ్గడమే కాకుండా, స్వేచ్ఛాయుతంగా ప్రయాణించే అవకాశాలు విస్తరించాయని పేర్కొన్నారు. ఉద్యోగాలు, వ్యాపారాలు, విద్యా అవకాశాల కోసం మహిళలు సులభంగా ప్రయాణించగలుగుతున్నారని, ఆర్టీసీ సేవలను



విస్తృతంగా వినియోగించడం వల్ల సంస్థ ఆదాయం కూడా పెరుగుతోందని చెప్పారు. ఈ పథకం ప్రభుత్వం మరియు ప్రజలకు రెండింటికీ లాభదాయకమని ఎమ్మెల్యే వివరించారు. మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని తెలిపారు. అనంతరం మహిళలను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్లు, ఆర్టీసీ అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా ప్రయాణికులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనంలో మెనూ ఖచ్చితంగా పాటించాలి - విద్యాశాఖ కోఆర్డినేటర్లు

### పాల్వంచలో పాఠశాల తనిఖీలు - నాణ్యతపై ఆదేశాలు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

పాల్వంచ, మార్చి 31 : పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం కింద నిర్దేశిత మెనూను తప్పనిసరిగా పాటిస్తూ, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలంటూ జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు నాగరాజ శేఖర్, సైదులు ఆదేశించారు. భద్రాద్రి జిల్లా పాల్వంచ పట్టణంలోని కొమ్ముగూడెం ప్రాథమిక పాఠశాలను మంగళవారం సందర్శించిన వారు, అక్కడ నిర్వహిస్తున్న ఎఫ్ఎల్ఎస్ సర్వే పరీక్షలను పరిశీలించారు.మధ్యాహ్న భోజన అమలును తనిఖీ చేసిన సందర్భంగా మెనూ పాటించకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అన్ని పాఠశాలల్లో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందేలా ప్రధానోపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. తరగతి గదుల్లో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించిన వారు, పిల్లల స్పందనపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో



అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఎ.నాగరాజ శేఖర్, కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి యస్.కె. సైదులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎఫ్ఎల్ఎస్ సర్వే వాలంటీర్లు పాల్గొన్నారు.

## అప్రమత్తతతో దొంగతనం అడ్డుకున్న మహిళా కార్మికురాలు

### శ్రీలతకు జీఎం రాధాకృష్ణ ప్రశంసలు, ప్రశంసాపత్రం ప్రదానం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మందమర్రి, మార్చి 31:సింగరేణి సంస్థ ఆస్తులను కాపాడటంలో అప్రమత్తత, నిజాయితీ ప్రదర్శించిన కేకే ఓపెన్ కాస్ట్ బేస్ వర్క్‌షాప్ జనరల్ అసిస్టెంట్ ఎం.శ్రీలతను మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ అభినందించారు. మందమర్రి ఏరియాలోని కేకే ఓపెన్ కాస్ట్ బేస్ వర్క్ షాప్ లో మొదటి షిఫ్ట్‌లో విధులు నిర్వర్తిస్తున్న సమయంలో, వర్క్ షాప్ లోని విలువైన సామాగ్రిని ఓ వ్యక్తి దొంగతనంగా తరలించడానికి ప్రయత్నిస్తున్నట్లు శ్రీలత గమనించారు. వెంటనే స్పందించి ఆ వ్యక్తిని పట్టుకుని ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. ఆమె సమయస్ఫూర్తితో సంస్థ ఆస్తి చోరీకి గురికాకుండా నివారించబడింది. కాగా శ్రీలత ప్రదర్శించిన ధైర్యసాహసం, బాధ్యతాయుత ప్రవర్తనను గుర్తించిన జీఎం రాధాకృష్ణ మంగళవారం తన కార్యాలయంలో ఆమెకు



ప్రశంసాపత్రం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంస్థ పట్ల అంకితభావంతో పనిచేసే ఇలాంటి కార్మికులు అందరికీ ఆదర్శమని కొనియాడారు. విధుల్లో అప్రమత్తతతో ఉండి సంస్థ ఆస్తులను కాపాడటంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రవి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గొల్లగూడెంలో హోరా హోరీగా కబడ్డీ పోటీలు


(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

టేక్మాల్ మార్చి 31 :- మెదక్ జిల్లా ఆందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామంలో మంగళవారం మండల స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించారు. పోటీలతో గ్రామంలో సందడి నెలకొంది. మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి కబడ్డీ క్రీడాకారులు. కబడ్డీ క్రీడ పోటీలను తిలకించేందుకు వచ్చిన గ్రామస్తులుతో పాటు వివిధ గ్రామాల ప్రజలు క్రీడా మైదానంలో కిక్కిరిసిపోయారు. మండల పరిధిలోని సుమారు వివిధ గ్రామాల నుండి టీములు పాల్గొనగా అందులో ఫైనల్ లో పాల్వంచ టీం సూరంపల్లి టీం లు తలపడగా 09-13పాయింట్లతో సూరంపల్లి టీంమ్ విన్నర్ గా పాల్వంచ టీం రన్నర్ ఆఫ్ గా నిలిచిన్నాయి.కబడ్డీ లో గెలుపొందిన క్రీడాకారులకు టేక్మాల్ గ్రామ సర్పంచ్ తిమ్మిగారి సుధాకర్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్ చేతుల



మీదుగా కబడ్డీ టోర్నమెంట్ లో గెలుపొందిన క్రీడాకారులకు మొదటి బహుమతి గా మెమొటోలు వేసి రూపాయలు 7000,ట్రోపీని, రెండవ బహుమతి ని పాల్వంచ క్రీడాకారులకు 35000 రూపాయలు మెమోంటోలు ట్రోపీని అందజేశారు. గ్రామ పెద్దలు ఈ బహుమతులను అందజేశారు. అలాగే పిటిలకు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గ్రామ పెద్దలు యువకులు యువజన సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సేవా రత్న నేషనల్ అవార్డు గ్రహీతను సన్మానించిన పద్మశాలి సంఘం నాయకులు



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జయశంకర్ భూపాలపల్లి, మార్చి 31: బహుజన సాహిత్య అకాడమీ వారు ఇటీవల సేవారత్న నేషనల్ అవార్డును పద్మశాలి ముద్దుబిడ్డ భీమనాథుని సత్యనారాయణ బిసి సంఘం ప్రధాన కార్యదర్శికి తిరుపతిలో ఘనంగా సన్మానించి అవార్డు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా భూపాలపల్లి ఎల్బీనగర్ రెడ్డి కాలనీ పద్మశాలి పరపతి సంఘం అధ్యక్షులు బుద్ధారపు రాయమల్లు , కార్యవర్గ సభ్యులు వారిని మర్యాదపూర్వకం కలిసి ఘనంగా పుష్పగుచ్ఛము శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజల సమస్యలను తన సమస్యగా భావించి వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉండి పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారని వారికి ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు కల్పించి ముందు ముందు సమాజసేవలో ముందు ఉండి ప్రజల మనల్ని పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి గుండేటి సమ్మయ్య, గుండబోయిన శ్రీనివాస్, గుండబోయిన రమేష్, గుండబోయిన రాజు, కుసుమ కృష్ణమోహన్, గోరంట్ల విక్రమ సేన, బూర కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.




## కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జిల్లా స్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పరీక్షలు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

భద్రాద్రి-కొత్తగూడెం,మార్చి 31:భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో మంగళవారం తెలంగాణ క్రీడా పాఠశాలలో నాలుగవ తరగతి ప్రవేశాల కోసం జిల్లా స్థాయి ఎంపిక పరీక్షలను నిర్వహించారు. ఈ ఎంపిక ప్రక్రియలో భాగంగా విద్యార్థులకు పలు శారీరక దృఢత్వం మరియు నైపుణ్యాల ఆధారిత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థులకు ఎత్తు, బరువు కొలతలతో పాటు 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 6×10 మీటర్ల షటిల్ రన్, 800 మీటర్ల పరుగు పందెం, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్ తదితర విభాగాలలో పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో మొత్తం 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో ప్రతిభ కనబరి చిన మొదటి పది స్థానాల్లో నిలిచిన విద్యార్థిని, విద్యార్థులను ఎంపిక చేసి, మొత్తం 20 మందిని వచ్చే నెల సికింద్రాబాద్ హకీంపేటలో గల రాష్ట్ర స్థాయి క్రీడా పాఠశాలలో జరిగే తుది ఎంపికలకు పంపించనున్నట్లు జిల్లా క్రీడా శాఖ అధికారి పరందామరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.జి.ఎఫ్ నరేష్, కోచ్ మల్లికార్జున్, మంగీలాల్, స్టెల్లా, వేణుగోపాల్, యుగంధర్, సురేఖ తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్ ను కలిసిన భద్రాద్రి జిల్లా రైస్ మిలర్స్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

భద్రాద్రి-కొత్తగూడెం,మార్చి 31 : గత పది సంవత్సరాలుగా భద్రాద్రి జిల్లా లోని రైస్ మిల్లులకు రావలసిన బకాయిలు, వర్కింగ్ చార్జెస్ ట్రాన్స్పోర్ట్ చార్జీలు, గోడౌన్ ఛార్జిలను, డ్రై ఏజ్ చార్జీలు ఇవ్వకుండా ఇబ్బందికి గురి చేస్తున్నారనీ భద్రాద్రి జిల్లా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు మంగళవారం జిల్లా కలెక్టర్ అంకిత్ ను కలిసి ప్రతిపత్రాన్ని అందజేశారు. ఇప్పుడు వచ్చే రబి ధాన్యం రైస్, నూక శాతం ఎక్కువ ఉండటం వలన పనికిరావని, అందువలన మిల్లింగ్ చేయటానికి తీసుకోవటం లేదని, ఈ ఖరీఫ్ సీజన్ కు ఇచ్చిన ధాన్యాన్నిబియ్యం డెలివరీ చేయుటకు 50 శాతం ఎలాట్మెంట్ ఉన్నదని, మిగిలిన ధాన్యానికి బియ్యం డెలివరీకి అలాట్మెంట్ లేదు కనుక మిల్లు ల్లో, దిగుమతి చేయుటకు ఖాళీ స్థలములు కూడా లేవనీ,ఈ ధాన్యము పూర్తిగా ఆరుబయటఉన్నది బియ్యం డెలివరీ ఎలాట్మెంట్ ఇవ్వాలని,ఈ సమస్యలను సహకరించవలసిందిగా కలెక్టర్ ను కోరారు.



## ఘనంగా మహావీర్ జయంతి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఆసిఫాబాద్, మార్చి 31 : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో మంగళవారం మహావీర్ జయంతినీ జైన్ సమాజ ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. మహావీర్ చిత్ర పటంతో ఏర్పాటు చేసిన పల్లకిని జైన్ సమాజ ప్రతినిధులు పలు వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అంతకుముందు కన్యకా పరమేశ్వరి ఆలయ సమీపంలో ఉన్న జైన్ మందిర్ ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు.

## మంచినీటి పైపులైన్ కొట్టుకు పోతోంది

### కార్పొరేషన్ అధికారులు చూడండి!?

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



భద్రాద్రి-కొత్తగూడెం, మార్చి 31 : భద్రాద్రి జిల్లా కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజల అవసరాల కోసం మిషన్ భగీరథ తాగునీటినందించేందుకు లక్ష్మీదేవి పల్లి మండలంలోని సంజయ్ నగర్ పంచాయతీ ద్వారా వేసిన మంచినీటి పైపులైను కొట్టుకొని పోయే పరిస్థితి ఏర్పడింది. కార్పొరేషన్ అధికారులు స్పందించి, ప్రజల తాగునీటి అవసరాల కోసం వేసిన ఈ మంచినీటి పైపులైన్ ను కాపాడి, మరమ్మతులు చేసి ప్రజలకు ఎలాంటి తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కార్పొరేషన్ పరిధిలోని ప్రజలు కోరుతున్నారు.

## రేపు తెలంగాణ ప్రోగ్రెసివ్ ఆటో అండ్

### - మోటార్ వర్కర్స్ యూనియన్ సమావేశం

### - టేకులపల్లిలో విస్తృత ఏర్పాట్లు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



టేకులపల్లి, మార్చి 31: భద్రాద్రి జిల్లా టేకులపల్లి మండలం లోని లారీ అసోసియేషన్ కార్యాలయంలో ఏప్రిల్ 2న తెలంగాణ ప్రోగ్రెసివ్ ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించనున్నట్లు యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాయం వెంకన్న తెలిపారు. మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ జనరల్ బాడీ సమావేశంలో టేకులపల్లి బ్రాంచ్ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. లారీ డ్రైవర్లు, క్లీనర్లు మరియు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టీయూసీఐ టేకులపల్లి ఏరియా కార్యదర్శి జరుపుల సుందర్, ఈసం సురేందర్, మేకల కృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం



## షాపులో కొన్న నెయ్యి ఒరిజనలా లేదా కల్తీదా? ఇలా చేస్తే ఈజీగా తెలిసిపోతుంది

మన భారతీయుల వంటగదుల్లో ఉండే అతిముఖ్యమైన పదార్థాలలో నెయ్యి ఒకటి. స్వచ్ఛత, సాంప్రదాయినికి చిహ్నంగా నెయ్యిని భావిస్తుంటారు. వంటల్లో మాత్రమే కాకుండా ఆధ్యాత్మిక సంప్రదాయాలలో,పూజలు వంటి వాటికి నెయ్యిని వాడుతుంటారు. నెయ్యి చర్మ సౌందర్యానికి కూడా ఉపయోగించబడుతుంది. ఇక నెయ్యిని ఆహారంలో తీసుకోవడం వల్ల అనేక రకాలుగా మేలు జరుగుతుంది. అనేక ప్రమాదకరమైన వ్యాధుల నుంచి కూడా నెయ్యి మనల్ని కాపాడుతుంది. ఆయుర్వేదంలో కూడా నెయ్యికి ఓ ప్రత్యేక స్థానం ఉంటది. నీటితో కలపండి మీరు కొన్న నెయ్యి నిజంగా స్వచ్ఛమైనదేనా అని అనుమానంగా ఉంటే.. చిన్న గిన్నెలో కొద్దిగా షాపు నుంచి కొన్న నెయ్యి వేయండి. అందులోనే రెండు మూడు చుక్కల నీళ్లు వేయండి. కాసేపు తర్వాత ఆ నెయ్యి నీటిలో వెంటనే కలిసిపోకుండా విడిపోయినట్లుగా అనిపించినా లేదా నీటి చుక్కలు నెయ్యి పైన తేలుతూ ఉన్నట్లు కనిపించినా అది కల్తీ నెయ్యి అని అర్థం చేసుకోవచ్చు. ఇలా జరిగిందంటే ఆ నెయ్యిలో ఖచ్చితంగా ఇతర పదార్థాలు అంటే ఆయిల్ లేదా జంతువుల కొవ్వులు కలిపి ఉండవచ్చు. అదే స్వచ్ఛమైన నెయ్యి అయి ఉంటే అందులో నీరు కలిపినప్పుడు అది వేరుగా కాకుండా,నీటితో కలిసి ఒక మృదువైన మిశ్రమంగా తయారవుతుంది. అది నీటిలో కలిసినా కూడా తన సహజమైన రూపాన్ని నిలుపుకుంటుంది. ఈ చిన్న పరీక్షతో నెయ్యి నాణ్యతను నిర్ధారించుకోవచ్చు.

రంగు మంచి స్వచ్ఛమైన నెయ్యి ఎప్పుడూ లేత బంగారు పసుపు రంగులో ఉంటుంది. ఈ రంగు చూడటానికి చాలా ఆకర్షణీయంగా,ఫ్రెష్ గా అనిపిస్తుంది. ఒకవేళ మీరు కొన్న నెయ్యి సాధారణం కంటే ఎక్కువగా తెల్లగా ఉంటే అది స్వచ్ఛమైనది కాకపోవచ్చు. అలా ఉంటే అందులో పిండి పదార్థాలు,హానికరమైన రసాయనాలు లేదా జంతువుల కొవ్వులు కలిపి ఉండవచ్చు. నకిలీ నెయ్యికి.. అసలైన,మంచి నెయ్యికి ఉండే సహజమైన బంగారు రంగు ఉండదు. కాబట్టి నెయ్యి కొనేటప్పుడు దాని రంగును జాగ్రత్తగా పరిశీలించడం చాలా చాలా ముఖ్యం. రంగును బట్టి అది స్వచ్ఛమైనదా కాదా అని కొంతవరకు గుర్తించవచ్చు.

ఫ్రిడ్జ్ లో పెట్టండి మీరు కొన్న నెయ్యి స్వచ్ఛమైనదా కాదా అని మరొక టెస్ట్ ద్వారా కూడా తెలుసుకోవచ్చు. ఒక చిన్న గిన్నెలో కొద్దిగా నెయ్యి తీసుకొని దానిని కొన్ని గంటలపాటు మీ ఫ్రిజ్‌లో పెట్టేయండి. కాసేపయ్యాక చూడండి. స్వచ్ఛమైన నెయ్యి అయితే అది గట్టిగా మారిపోతుంది. అంతేకాదు మీరు దానిని తాకితే జిడ్డుగా అనిపించకుండా ఒక గట్టి వెన్నలా ఉంటుంది. ఎలాంటి జిడ్డు మరకలు కూడా ఉండవు. స్వచ్ఛమైన నెయ్యి తన సహజమైన రూపాన్ని నిలుపుకుంటుంది. ఒకవేళ ఆ నెయ్యి ఫ్రిజ్‌లో పెట్టిన తర్వాత కూడా పూర్తిగా గట్టిపడకుండా ద్రవంగానే ఉండినా, లేదా దాని చుట్టూ జిడ్డు జిడ్డుగా అనిపించినా అది కల్తీ నెయ్యి అయ్యే అవకాశం ఉంది. అలా ఉంటే, అందులో జంతువుల కొవ్వులు లేదా తక్కువ నాణ్యత కలిగిన చౌకైన ఆయిల్స్ వంటివి కలిపి ఉండవచ్చు. ఇటువంటి పదార్థాలు నెయ్యి సహజమైన గట్టిపడే స్వభావాన్ని మార్చేస్తాయి. కాబట్టి ఇకపై మీరు నెయ్యి కొన్నప్పుడు దాని స్వచ్ఛతను పరీక్షించడానికి ఈ ఫ్రిజ్ ట్రిక్‌ను తప్పకుండా ప్రయత్నించండి.

వాసన స్వచ్ఛమైన నెయ్యిని ప్యాకెట్ ఓపెన్ లేదా బాక్స్ మూత తీసినా మీ ముక్కుపుటాలను తాకే ఆ సువాసన అద్భుతంగా ఉంటుంది. అది పాల నుండి వచ్చిన సహజమైన కొవ్వుల ప్రత్యేకమైన వాసన. ఆ సువాసనలోనే నెయ్యి స్వచ్ఛత దాగి ఉంటుంది. ఒకవేళ మీరు కొన్న నెయ్యికి ఆ మధురమైన వాసన లేకపోతే లేదా అది పుల్లగా అనిపించినా లేదా మీకు ఏదో అసహ్యకరమైన వాసన వస్తున్నట్లు అనిపించినా జాగ్రత్త వహించండి. అలా ఉంటే ఆ నెయ్యిలో వేరే నూనెలు, హానికరమైన రసాయనాలులేదా దానిని ఎక్కువ కాలం నిల్వ ఉంచడానికి వాడే ప్రిజర్వేటివ్స్ కలిపి ఉండవచ్చు. ఇటువంటి కల్తీలు నెయ్యి సహజమైన సువాసనను పూర్తిగా మార్చివేస్తాయి. కాబట్టి నెయ్యి కొనేటప్పుడు దాని సువాసనను తప్పకుండా పరిశీలించండి.

## కోటీశ్వరులు కూడా కక్కుర్తి పడి తినే రెసిపి ఇదే..ఎలా చేయాలంటే






సీ ఫుడ్ ని ఇష్టపడేవాళ్లలో చాలామంది ఇష్టపడే వంటకం పీతల ఇగురు. దీని రుచి అమోఘం,అద్భుతం. మాటల్లో వర్ణించలేని టేస్ట్ దీనిది. పీత మాంసం తియ్యని రుచి, సుగంధ ద్రవ్యాల ఘాటు, చిక్కటి గ్రేవీ ఈ వంటకాన్ని ప్రత్యేకంగా నిలబెడతాయి. అన్నం, చపాతీతో ఇది తింటే చాలా బాగుంటుంది. కోటీశ్వరులు కూడా కక్కుర్తిపడి మరీ తినే పీతల ఇగురు ఇంట్లోనే ఎలా తయారుచేసుకోవాలి, దీని తయారీకి కావలసిన పదార్థాలు ఏంటో ఇక్కడ చూడండి.

పీతల ఇగురు తయారీకి కావలసిన పదార్థాలు పీతలు - 1 కేజీ చింతపండు రసం - 1/2 కప్పు నూనె - 4-5 టేబుల్ స్పూన్లు ఉప్పు - రుచికి తగినంత పసుపు - 1/2 టీ స్పూన్ కారం - 2-3 టీ స్పూన్లు ఉల్లిపాయలు - 2 పెద్దవి పచ్చిమిర్చి - 3-4 కొత్తిమీర - కొద్దిగా కరివేపాకు - కొద్దిగా అల్లం వెల్లుల్లి పేస్ట్ - 2 టేబుల్ స్పూన్లు గరం మసాలా - 1 టీ స్పూన్ టమోటాలు - 2 మీడియం సైజు ధనియాల పొడి - 2 టీ స్పూన్లు జీలకర్ర పొడి - 1 టీ స్పూన్

పీతల ఇగురు తయారీ విధానం -ముందుగా ముందుగా పీతలను శుభ్రంగా కడిగి వాటి కాళ్లు, పెంకులను వేరు చేయండి. పెద్ద పీతలైతే వాటిని రెండు లేదా మూడు ముక్కలుగా కట్ చేసుకోండి.

-తర్వాత స్టవ్ మీద బాండీ పెట్టి ఆయిల్ వేడి చెయ్యాలి. నూనె వేడెక్కిన తర్వాత కరివేపాకు, పచ్చిమిర్చి,తరగిన ఉల్లిపాయలు వేసి అవి బంగారు రంగు వచ్చే వరకు వేయించాలి. -తర్వాత అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి పచ్చి వాసన పోయే వరకు ఒక నిమిషం పాటు వేయించాక తరిగిన టమోటాలు వేసి మెత్తగా అయ్యే వరకు ఉడికించాలి. -ఇప్పుడు పసుపు, కారం, ధనియాల పొడి, జీలకర్ర పొడి వేసి బాగా కలపండి. మసాలాలు నూనెలో కొద్దిసేపు వేగనివ్వండి. -ఇప్పుడు అందులో శుభ్రం చేసుకున్న పీతల ముక్కలు వేసి మసాలాలు బాగా పట్టేలా కలపాలి. -ఇందులో రుచికి తగినంత ఉప్పు వేసి ఒకసారి కలపండి.

-తర్వాత చింతపండు రసం పోసి బాగా కలిపి మూత పెట్టేయాలి. 10-15 నిమిషాలు లేదా పీతలు పూర్తిగా ఉడికే వరకు మీడియం మంటమీద ఉడికించాలి. మధ్య మధ్యలో కలుపుతూ ఉండాలి. అవసరమైతే కొద్దిగా నీరు చేర్చవచ్చు. -గ్రేవీ చిక్కబడిన తర్వాత గరం మసాలా, తరిగిన కొత్తిమీర వేసి కలిపి ఒక నిమిషం ఉంచి స్టవ్ ఆఫ్ చేయండి. అంతే పీతల ఇగురు రెడీ. -వేడి వేడి పీతల ఇగురు అన్నం, రొట్టె లేదా చపాతీతో వడ్డించండి.

ఆరోగ్య ప్రయోజనాలు పీతలు రుచికరమైనవే కాకుండా అనేక పోషక విలువలను కలిగి ఉంటాయి. పీతలు అధిక మొత్తంలో ప్రోటీన్‌ను కలిగి ఉంటాయి. ఇది కండరాల నిర్మాణం, మరమ్మత్తుకు చాలా అవసరం. ఒక కప్పు ఉడికించిన పీత మాంసంలో దాదాపు 24 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. పీతలలో కొవ్వు శాతం చాలా తక్కువగా ఉంటుంది. ముఖ్యంగా సంతృప్త కొవ్వు తక్కువగా ఉండటం వల్ల ఇది గుండె ఆరోగ్యానికి మంచిది. పీతలలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, రక్తపోటును తగ్గించడానికి, శరీరంలో మంటను తగ్గించడానికి సహాయపడతాయి.

## ఈ బోండా ముందు మైసూర్ బోండా ఏమాత్రం పని చేయదు..

### - నోట్లో వేస్తే బ్లాస్టే,ఎలా చేసుకోవాలో తెలుసా?



ఈ ఎండాకాలంలో పిల్లలకు స్కూల్స్ లేకపోవడం వలన వారు ఎప్పుడూ ఏదో ఒక స్నాక్ తినడానికి అడుగుతూనే ఉంటారు. లేకపోతే ఏదైనా చాకోలెట్, ఐస్ క్రీం వంటివి కోరుకుంటుంటారు. ఇవి ఆరోగ్యానికి హాని చేయడంతో పాటు ఎక్కువ డబ్బు కూడా ఖర్చు చేయిస్తాయి. అందుకే తల్లిదండ్రులు వారికి స్నాక్స్ చేసి ఇవ్వడానికి ప్రయత్నిస్తుంటారు. అయితే ఇలాంటి సమయాల్లో రవ్వ బోండా ఒక అద్భుతమైన వంటకంగా చెప్పుకోవచ్చు. ఇది చాలా రుచికరంగా ఉంటుంది. టీ లేదా కాఫీతో కూడా ఈ బొండాను అద్దుకొని తినొచ్చు. ఈ బొండాను తయారు చేయడం కూడా చాలా సులభం. చిన్న చిన్న టిప్స్‌తో మరింత రుచికరంగా ఈ బొండాను మార్చుకోవచ్చు. ఈ స్టోరీలో ఈ రవ్వ బోండా ఎలా చేయాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి? అనేది తెలుసుకుందాం రండి.

రవ్వ బొండా తయారీకి కావాల్సిన పదార్థాలు: ఉప్పు - రుచికి సరిపడా ఉప్మా రవ్వ - 2 కప్పులు మైదా - ¼ కప్పు బేకింగ్ సోడా - ¼ టీస్పూన్ ఉల్లిపాయలు - 2 పచ్చిమిరపకాయలు - 3 అల్లం - 1 చిన్న ముక్క కరివేపాకు - కొద్దిగా కొత్తిమీర తరుగు - 2 టీస్పూన్లు నీరు - తగినంత నూనె - వేయించడానికి బియ్యంపిండి - 2 స్పూన్లు పెరుగు - 1 కప్పు.

రవ్వ బొండా తయారీ విధానం: ఒక గిన్నెలో 2 కప్పులు ఉప్మా రవ్వ, 2 స్పూన్లు బియ్యంపిండి, ¼ కప్పు మైదా వేసి బాగా కలపండి. ఇందులో రుచికి సరిపడా ఉప్పు కూడా చేర్చండి. ఇప్పుడు ఆ పిండిని మొత్తాన్ని బాగా కలిపి పక్కన పెట్టుకోండి. ఇప్పుడు ఈ మిశ్రమంలో ఉల్లిపాయ తరుగు, పచ్చిమిరపకాయలు, అల్లం తరుగు, కరివేపాకు, కొత్తిమీర తరుగు జోడించండి. ఆ తరువాత వాటన్నిటినీ ఓసారి బాగా కలుపుకోండి. వీటిని వల్ల రవ్వ బొండా మరింత రుచికరంగా మారుతుంది.

ఇప్పుడు ఈ మిశ్రమంలో ¼ టీస్పూన్ బేకింగ్ సోడా వేసి బాగా కలపండి. ఇది బొండా బాగా ఉబ్బడానికి, పొరలు పొరలుగా రావడానికి సహాయపడుతుంది. అనంతరం ఈ మిశ్రమంలో 1 కప్పు పెరుగు, తగినంత నీరు వేసి బాగా కలిపి ఒక పేస్టు తయారుచేయండి. నీరులా కారకుండా కొంచెం గట్టిగా ఉండే విధంగా ఉండాలి. ఇప్పుడు స్టవ్‌పై ఒక గిన్నె పెట్టి, బోండాలు వేయించడానికి తగినంత నూనె వేడి చేయండి. నూనె క్రమంగా వేడి అయ్యాక, రవ్వ మిశ్రమాన్ని చిన్న బోండాలుగా బాగా చేసి, వేడి నూనెలో వేయించండి. బొండాలు బంగారు రంగులోకి మారినపుడు, వాటిని తీసుకుని ఒక పట్టికపై లేదా పేపర్ టవల్‌పై ఉంచాలి.


## సమ్మర్‌లో ఈ అట్లే తినాలి



మజ్జిగ చుక్క అట్లు తయారీకి కావలసిన పదార్థాలు -బియ్యం పిండి - 1 కప్పు -పుల్లటి మజ్జిగ - 1 1/2 కప్పులు -ఉల్లిపాయ - 1 చిన్నది -పచ్చిమిర్చి - 2-3 -అల్లం - 1/2 అంగుళం ముక్క -కొత్తిమీర - 2 టేబుల్ స్పూన్లు -జీలకర్ర - 1/2 టీస్పూన్ -ఉప్పు - రుచికి సరిపడా -నూనె లేదా నెయ్యి - అట్లు వేయించడానికి తగినంత.

మజ్జిగ చుక్క అట్లు తయారీ విధానం -ఒక పెద్ద గిన్నెలో బియ్యం పిండి వేయాలి. అందులో పుల్లటి మజ్జిగను కొద్ది కొద్దిగా వేస్తూ ఉండలు లేకుండా బాగా కలపాలి. పిండి మజ్జిగలో పూర్తిగా కలిసిపోయి దోస పిండి కంటే కొంచెం పలుచగా ఉండేలా చూసుకోవాలి. -ఇప్పుడు సన్నగా తరిగిన ఉల్లిపాయ, పచ్చిమిర్చి, తురిమిన అల్లం, తరిగిన కొత్తిమీర, జీలకర్ర వేసి బాగా కలపాలి. -రుచికి సరిపడా ఉప్పు వేసి మరొకసారి బాగా కలపాలి. పిండిని కనీసం 15-20 నిమిషాల పాటు నాననివ్వాలి. ఇలా నానబెట్టడం వల్ల అట్లు మరింత మెత్తగా వస్తాయి. -స్టవ్ మీద ఒక నాన్-స్టిక్ పెనం లేదా సాధారణ పెనం ఉంచి వేడి చేయాలి. పెనం వేడెక్కిన తర్వాత కొద్దిగా నూనె లేదా నెయ్యి వేసి పెనం అంతా స్ప్రెడ్ చేయాలి. -ఒక గరిటెడు పిండిని తీసుకొని వేడెక్కిన పెనం మీద గుండ్రంగా పలుచగా పోయాలి. -అట్టు అంచులు కొంచెం ఎండినట్లుగా కనిపించినప్పుడు దానిపై కొద్దిగా నూనె లేదా నెయ్యి వేయాలి. -అట్టు ఒకవైపు బంగారు రంగులోకి వచ్చాక దానిని జాగ్రత్తగా తిప్పి రెండోవైపు కూడా కాల్చాలి. రెండు వైపులా బాగా కాలి బంగారు రంగులోకి వచ్చాక పెనం నుండి తీసి ప్లేట్‌లో పెట్టుకోవాలి. -ఇలాగే మిగిలిన పిండితో కూడా అట్లను వేసుకొని వేడి వేడిగా చట్నీ లేదా సాంబార్‌తో సర్వ్ చేయాలి. కొబ్బరి చట్నీ, టమాటో చట్నీ లేదా అల్లం చట్నీతో ఈ అట్లు చాలా రుచిగా ఉంటాయి.

# సినిమా న్యూస్



## పవన్ ఉస్తాద్.. ఆ క్లబ్ లోకి చేరకపోయినట్లేనా?



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన ఉస్తాద్ భగత్ సింగ్ మూవీ రీసెంట్ గా రిలీజ్ అవ్వగా.. ఆ సినిమాపై మొదటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా గబ్బర్ సింగ్ మూవీ బ్లాక్ బస్టర్ తర్వాత దర్శకుడు హరీష్ శంకర్ తో మరోసారి పవన్ వర్క్ చేయడం అభిమానుల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేసింది. అయితే ఆ అంచనాలకు తగ్గ ఫలితాన్ని ఉస్తాద్ బాక్సాఫీస్ వద్ద సాధించలేకపోయింది. మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఆ చిత్రం ఓపెనింగ్స్ బాగానే సాధించినప్పటికీ, ఆ తర్వాత కలెక్షన్లు క్రమంగా తగ్గుముఖం పట్టాయి. ఇప్పుడు థియేటర్లలో రెండు వారాలు పూర్తయ్యేలోపు సినిమా రన్ దాదాపు ముగిసే పరిస్థితికి చేరుకుంది. కంటెంట్ పరంగా వీక్ గా ఉండటం, కథలో కొత్తదనం లేకపోవడం ప్రధాన కారణాలుగా అంతా చెబుతున్నారు. అయితే ఉస్తాద్ భగత్ సింగ్ మూవీ కనీసం రూ.100 కోట్ల మార్క్ దాటుతుందనే అంచనాలు ఉన్నప్పటికీ, ఇప్పటివరకు సుమారు రూ.92 కోట్ల గ్రాస్ వసూళ్లకే పరిమితమైందని సమాచారం. ఆదివారం రోజు కేవలం రూ.1.03 కోట్ల నెట్ వసూళ్లు మాత్రమే నమోదు కావడం, సోమవారం నాటికి అవి మరింత పడిపోవడం గమనార్హం. ముఖ్యంగా అర్బన్ సెంటర్లు, మల్టీప్లెక్సుల్లో సినిమా ప్రభావం చాలా తక్కువగా కనిపించింది. అదే సమయంలో బాలీవుడ్ యాక్షన్ చిత్రం ధురంధర్: ది రివెంజ్ మూవీ బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుండడం కూడా ఉస్తాద్ భగత్ సింగ్ కలెక్షన్లపై ప్రతికూల ప్రభావం చూపినట్లు తెలుస్తోంది. అయితే పాత మాస్ ఫార్ములా సన్నివేశాలు ఎక్కువగా ఉండటంతో ప్రేక్షకులు ఆశించినంతగా స్పందించలేకపోయారు. హరీశ్ శంకర్ తన స్టైల్ లో మాస్ ఎలిమెంట్స్‌పై ఎక్కువ దృష్టి పెట్టినప్పటికీ, ప్రస్తుత ప్రేక్షకుల అభిరుచులకు తగ్గట్టు కంటెంట్ లేకపోవడం మైనస్ గా మారింది. ఫ్యాన్స్‌కు కొంతవరకు ఎంటర్టైన్మెంట్ ఇచ్చినా, సాధారణప్రేక్షకులను థియేటర్లకు రప్పించడంలో సినిమా విఫలమైందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మించారు. శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటించారు. అలాగే పార్థిబన్, అశుతోష్ రాణా, నవాబ్ షా, గౌతమి, రాజీవ్ కనకాల, చమ్మక్ చంద్ర, పోసాని కృష్ణమురళి, రావు రమేష్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. సంగీతాన్ని దేవిశ్రీ ప్రసాద్ అందించగా, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ను తమన్ సమకూర్చారు. ఏదేమైనా భారీ అంచనాల మధ్య విడుదలైన ఉస్తాద్ భగత్ సింగ్ మూవీ బాక్సాఫీస్ వద్ద ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయింది. పవన్ కళ్యాణ్ రేంజ్ కు తగ్గ రికార్డులు నమోదు చేయడంలో విఫలమవడంతో, ఆ సినిమా రూ.100 కోట్ల క్లబ్ లో చేరుతుందా అన్న ఆశ నెరవేరినట్లు కనిపించడం లేదు. ఇకపై వచ్చే ప్రాజెక్టులతో పవన్ కళ్యాణ్ తిరిగి స్ట్రాంగ్ గా రీబౌండ్ అవుతారా అన్నది వేచి చూడాలి.

## నన్నెవ్వరూ ఆపలేరు.. ట్రోల్స్‌కు నిహారిక స్ట్రెట్ ఆన్సర్



మెగా ఫ్యామిలీ నుంచి యాంకర్‌గా ప్రయాణం మొదలుపెట్టి, నేడు సక్సెస్‌ఫుల్ నిర్మాతగా రాణిస్తున్నారు నిహారిక కొణిదెల. తన పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై విభిన్నమైన కథలను తెరకెక్కిస్తూ తనదైన ముద్ర వేస్తున్నారు. అయితే, ఆమె తీసుకునే ప్రతి నిర్ణయంపై ఇండస్ట్రీలో ఏదో ఒక విమర్శ వినిపిస్తూనే ఉంది. తాజాగా తను నిర్మించిన 'రాకాస' సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో ఈ విమర్శలపై నిహారిక చాలా ఘాటుగా స్పందించారు. నెటిజన్లను ఆకట్టుకుంటున్న ఆ ఆసక్తికర విశేషాలు ఇప్పుడు చూద్దాం.. నిహారిక కొణిదెల నిర్మాతగా మారినప్పటి నుండి ఆమె అడుగులను ఎవరో ఒకరు ప్రశ్నిస్తూనే ఉన్నారు. 'రాకాస' ఈవెంట్‌లో ఆమె మాట్లాడుతూ తన ఆవేదనను, ధైర్యాన్ని ఒకేసారి బయటపెట్టారు. "నేను 'కమిటీ కుర్రాళ్ళు' చేసినప్పుడు 15 మంది కొత్తవాళ్లను ఎందుకు పరిచయం చేస్తున్నావు? తలనొప్పులు ఎందుకు? అని అడిగారు. తీరా అది హిట్ అయ్యాక, ఇప్పుడు విజువల్ ఎఫెక్ట్స్‌తో 'రాకాస' తీస్తుంటే.. మళ్ళీ పాత తరహా సినిమాలే చేయొచ్చు కదా అని అడుగుతున్నారు. నేనేం చేసినా నన్ను అనేవాళ్లు ఉంటారు, కానీ నేను నమ్మిన పని చేస్తూనే ఉంటా" అని గట్టిగా చెప్పారు. నిహారిక తన తదుపరి భారీ ప్రాజెక్ట్‌ను అన్నయ్య వరుణ్ తేజ్‌తో 'బరి' అనే పేరుతో నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. దీనిపై కూడా విమర్శలు వస్తున్నాయని ఆమె వెల్లడించారు. "చిన్నవాళ్లతో సినిమాలు చేయొచ్చు కదా, అప్పుడే అంత పెద్ద ప్రాజెక్ట్ ఎందుకు? ఫ్యామిలీ వాళ్లతో ఎందుకు చేస్తున్నావు?" అని కొందరు ప్రశ్నిస్తున్నారట. ఇక ఇలా ప్రతి విషయంలోనూ ఎదురవుతున్న అడ్డంకులను పక్కన పెట్టి, నిర్మాతగా తనకున్న విజన్‌తో ముందుకు సాగుతానని, ఎవరికీ భయపడే ప్రసక్తి లేదని ఆమె స్పష్టం చేశారు. ఇక సంగీత్ శోభన్, నయన్ సారిక ప్రధాన పాత్రల్లో నటించిన 'రాకాస' చిత్రం ఏప్రిల్ 3న థియేటర్లలోకి రానుంది. ఇది ఒక హారర్ కామెడీ విజువల్ వండర్‌గా తెరకెక్కింది. ఇప్పటికే విడుదలైన ట్రైలర్, సాంగ్స్ ప్రేక్షకుల్లో మంచి అంచనాలను పెంచాయి. విభిన్నమైన కథాంశాలను ఎంచుకోవడంలో నిహారికకు ఉన్న అభిరుచిని ఈ సినిమా మరోసారి నిరూపిస్తుందని చిత్ర యూనిట్ ధీమాగా ఉంది. ఇక విమర్శలను పక్కన పెట్టి కంటెంట్‌పై దృష్టి పెట్టే నిహారిక స్టైల్ ఈ సినిమాతో మరో విజయాన్ని అందుకుంటుందో లేదో చూడాలి. నిహారిక కొణిదెల కేవలం మెగా ఫ్యామిలీ ట్యాగ్‌తోనే కాకుండా, తన సొంత కష్టంతో నిర్మాతగా ఎదిగేందుకు ప్రయత్నిస్తున్నారు. యూట్యూబ్, ఓటీటీ నుంచి మొదలై నేడు భారీ బడ్జెట్ సినిమాల వరకు ఆమె ప్రయాణం ఎంతో మందికి స్ఫూర్తిదాయకం. విమర్శకులు ఎన్ని మాటలన్నా, తన పని తాను చేసుకుంటూ పోతానన్న ఆమె క్లారిటీ చూస్తుంటే, భవిష్యత్తులో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ మరిన్ని సంచలనాలు సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది. 'రాకాస' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి మ్యాజిక్ చేస్తుందో మరికొన్ని రోజుల్లో తేలిపోనుంది..

## భార్య కోసం భలే ప్లాన్ చేసిన దళపతి విజయ్?



కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ టీవీకే పార్టీని స్థాపించి తమిళనాడు రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఏప్రిల్‌లో జరగనున్న ఎన్నికల్లో భారీ స్థాయిలో బరిలోకి దిగుతున్నారు. తమిళనాట తిరుగులేని రాజకీయ శక్తిగా ఎదిగే అవకాశం ఉండటంతో రానున్న రోజుల్లో విజయ్ కింగ్ మేకర్ అవుతాడని, తమిళ రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తాడని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్న వేళ విజయ్ వైఫ్ సంగీత విడాకులు కోరుతే కోర్టు మెట్లెక్కడం సంచలనంగా మారింది. చెన్నై సమీపంలోని చెంగల్పట్టు ఫ్యామిలీ కోర్టులో సంగీత విడాకులు కోరుతూ పిటీషన్ దాఖలు చేయడంతో తమిళ రాజకీయాలు రసవత్తర మలుపు తిరిగాయి. అంతే కాకుండా విడాకులు కేసు విచారణ పూర్తయ్యే వరకు తనని విజయ్ నివాసంలోనే ఉండేలా అనుమతి ఇవ్వాలని మరో పిటీషన్ దాఖలు చేయడం చర్చనీయాంశంగా మారింది. దీంతో సంగీత విడాకుల కేసుని ఆయుధంగా చేసుకుని విజయ్‌ని ఇరుకున పెట్టేందుకు అధికార, ప్రతి పక్షాలు విమర్శలు గుప్పించడం మొదలు పెట్టిన విషయం తెలిసిందే. దీనికి తోడు విజయ్ నటించిన చివరి సినిమా -జన నాయగన్- సెన్సార్ వివాదంలో చిక్కుకుని ఇప్పటికీ రిలీజ్‌కు నోచుకోవడం లేదు. దీనికి తోడు త్రిషతో సంబంధాలు అంటూ రాష్ట్ర బీజేపీ నాయకుడు విమర్శలు చేయడం, ఆ విమర్శలకు బలాన్ని చేకూరుస్తూ విజయ్, త్రిష కలిసి చెన్నైలో జరిగిన ఓ నిర్మాత తనయుడి పెళ్లి రిసెప్షన్ వేడుకకు హాజరు కావడం తీవ్ర విమర్శలకు దారితీసింది. దీనిపై ఇండస్ట్రీ వర్గాలే బాహాటంగా విమర్శలకు దిగడం తెలిసిందే. ఇదిలా ఉంటే తన నుంచి విడాకులు కోరిన భార్య సంగీత కోసం భరణం కింద, తనకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు తలెత్తొద్దని విజయ్ పక్కాగా ప్లాన్ చేసినట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఫిక్స్‌డ్ డిపాజిట్‌ల మీద నెలకు రూ.49 లక్షలు వడ్డీ ఆమె చేతికి అందేలా విజయ్ ప్లాన్ చేశాడట. ఇండియన్ బ్యాంక్‌లో ఆమె పేరు మీద రూ.25 కోట్లు ఎఫ్‌డీ చేశాడట. అంతే కాకుండా రూ.40 కోట్లు యాక్సిస్ బ్యాంక్‌లో ఎఫ్‌డీ,హెచ్‌డీ ఎఫ్‌సీ బ్యాంక్‌లో రూ.20 కోట్ల ఎఫ్‌డీ చేయించాడట. అంతే కాకుండా సంగీతకు 391 సవరల బంగారం ఇచ్చేశాడట. ఇంత పక్కాగా సంగీత కోసం విజయ్ ప్లాన్ చేశాడని నెట్టింట ప్రచారం జరుగుతోంది. ఓవరాల్‌గా రూ.134 కోట్లు, 391 సవరల బంగారం భరణం కింద విజయ్ సంగీతకు ఇచ్చేశాడని కోలీవుడ్ టాక్. ఇదిలా ఉంటే ఇటీవల విజయ్ తన భార్యకు భరణం కింద రూ.200 కోట్లకు మించి ఇవ్వబోతున్నాడని, ఇప్పటికే దీనికి సంబంధించిన సెటిల్మెంట్ జరిగిందని ప్రచారం జరిగింది. ఆ ప్రచారాకి బ్రేక్ ఇస్తూ విజయ్ భార్య సంగీత విడాకుల కోసం చెంగల్పట్టు ఫ్యామిలీ కోర్టుని సంప్రదించి కేసు ఫైల్ చేయించడంతో అదంతా ప్రచారమేనని తేలిపోయింది. తాజాగా వైరల్ అవుతున్న వార్తల్లోనూ నిజమెంతన్నది తెలియాలంటే విడాకులకు సంబంధించిన ఫైనల్ హియరింగ్ పూర్తి కావాల్సిందే అనే కామెంట్‌లు వినిపిస్తున్నాయి.

## అరుదైన వినికిడి సమస్యతో బాధపడుతోన్న ప్రఖ్యాత గాయని!



సంగీత ప్రపంచంలో మధురమైన గాత్రంతో కొన్ని దశాబ్దాలగా కోట్లాది మందిని అలరించిన దిగ్గజ గాయని అల్కా యాగ్నిక్. ప్రస్తుతం ఆమె క్లిష్టమైన ఆరోగ్య సమస్యను ఎదుర్కొంటున్నారు. గత కొంతకాలంగా ఆల్కా యాగ్నిక్ ఒక అరుదైన వినికిడి రుగ్మతతో పోరాడుతున్నట్లు స్వయంగా వెల్లడించారు. అకస్మాత్తుగా తలెత్తిన ఆరోగ్య సమస్య కారణంగా ఆల్కా తన సంగీత ప్రయాణానికి తాత్కాలికంగా విరామం ప్రకటించారు. అల్కా యాగ్నిక్ ఎదుర్కొంటున్న ఈ సమస్యను వైద్య భాషలో -సెన్సోరీన్యూరల్ నర్వ్ హియరింగ్ లాస్‌అని పిలుస్తారు. విమాన ప్రయాణం ముగించుకుని బయటకు వస్తోన్న సమయంలో ఆమెకు అకస్మాత్తుగా వినిపించకుండా పోయింది. తొలుత సాధారణ సమస్య అనుకు న్నప్పటికీ వైద్య పరీక్షల అనంతరం ఇదొక అరుదైన వైరల్ అటాక్ వల్ల కలిగిన వినికిడి లోపమని నిర్ధారణ అయింది. అప్పటి నుండి ఆల్కా ఇబ్బంది పడుతు న్నారు.అనారోగ్య కారణం వల్ల కొత్తగా ఎలాంటి పాటలు అంగీకరించడం లేదు. ఎంతో మంది సంగీత దర్శకులు ఇప్పటికీ పాటల కోసం సంప్రదిస్తున్నప్పటికీ ప్రస్తుత పరిస్థితిలో న్యాయం చేయలేననే ఉద్దేశంతో ఆమె వాటన్నింటినీ సున్నితంగా తిరస్కరిస్తున్నారు. వినికిడి లోపం అనేది ఒక గాయనిగా ఆమె వృత్తిపై తీవ్ర ప్రభావాన్ని చూపుతు న్నప్పటికీ ఎంతో ధైర్యంతో ఈ పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఆరోగ్యపరంగా ఇన్ని ఇబ్బందులు ఉన్నా ఈ ఏడాది భారత ప్రభుత్వం ఆమెను ప్రతిష్టాత్మకమైన -పద్మ భూషణ్- పురస్కారంతో గౌరవించింది. ఈ గౌరవం ఆమెకు ఎంతో ఊరటని చ్చినప్పటికీ తన గాత్రం మళ్లీ ఎప్పుడు యథాస్థితికి చేరుకుంటుందా అని ఎదురు చూస్తున్నారు. చివరిగా 2024లో విడుదలైన -అమర్ సింగ్ చమ్కీలా- చిత్రంలోని -నరమ్ కాల్జా- పాటలో వినిపించింది. అదే ఆమె చివరి పాట. ఈ గ్యాప్ లో ఎన్నో అవకాశాలు వచ్చినా వదులుకున్నారు. దీంతో అల్కా యాగ్నిక్ త్వరగా కోలుకోవాలని యావత్ సంగీత ప్రపంచం కోరుకుంటోంది. అలాగే సంగీత ప్రియులకు ఓ విజ్ఞప్తి కూడా చేసారు. అతి పెద్ద శబ్దంతో కూడిన సంగీతం వినడం, నిరంతరం హెడ్‌ఫోన్స్ వాడటం వంటివి వినికిడి శక్తిపై ఎంతటి ప్రమాదాన్ని చూపుతాయో ఆమె తన అనుభవం ద్వారా హెచ్చరిక జారీ చేశారు.ఆల్కా యాగ్నిక్ త్వరలోనే పూర్తి ఆరోగ్యంతో కోలుకుని మళ్లీ తన గాత్రంతో సంగీత ప్రియుల్ని అలరించాలని కోరుకుందాం. అల్కా యాగ్నిక్ హిందీతో పాటు తమిళం, మలయాళం, గుజరాతీ, బెంగాలీ, పంజాబీ, మరాఠీ, అస్సామీ, ఒడియా వంటి దాదాపు 25 భాషల్లో పాటలు పాడారు.

# నేడు పార్లమెంట్ ముందుకు అమరావతి బిల్లు

## – ఇక శాశ్వత రాజధానిగా అమరావతి – ఇది తెలుగువారికి ఎంతో గర్వకారణం – టిడిపి ఎంపిలు కృష్ణదేవరాయలు, కలిశెట్టి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

న్యూఢిల్లీ,మార్చి31 :రాష్ట్ర ప్రజలకు శాశ్వత రాజధానిగా అమరావతి ఉంటుందని లోక్‌సభలో టీడీపీ ఫ్లోర్ లీడర్ లావు శ్రీకృష్ణదేవరాయలు వెల్లడించారు. అమరావతి తీర్మానం లోక్‌సభ ఆమోదం తరవాత ఇక ప్రజల రాజధానిగా అమరావతి వెలుగొందుతుందని అన్నారు. సోమవారం న్యూఢిల్లీలో ఆయన మాట్లాడుతూ.. బుధవారం పార్లమెంట్‌లో అమరావతి చట్టబద్ధత కల్పించే బిల్లును ప్రవేశపెట్టనున్నారని తెలిపారు. ఈ బిల్లు ద్వారా రాజధాని రైతులకి మరింత భరోసా వస్తోందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. రైతులు నమ్మకంతోనే.. రాజధానికి భూములు ఇచ్చారన్నారు. రాష్ట్రంలోని పరిస్థితులను కేంద్రం అర్థం చేసుకుందని చెప్పారు. గత జగన్ ప్రభుత్వం రాజధానిని అడ్డుకోవాలని చూసిందని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి రాజధానికి 30 వేల ఎకరాలని.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన మాట మార్చారని గుర్తు చేశారు. వైఎస్ జగన్ ఇప్పుడు అసెంబ్లీకి వచ్చినా? రాకున్నా రాష్ట్ర ప్రజలు పట్టించుకోరని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు పేర్కొన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలకు రాజధానిపై అసలు స్పష్టత లేదని విమర్శించారు. రాజధాని అమరావతికి తాము వ్యతిరేకం కాదని వైసీపీకి చెందిన సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పిన విషయాన్ని ఎంపీ లావు గుర్తు చేశారు. వైసీపీ నేతలు ఒక్కొక్కరు ఒక్కో విధంగా రాజధానిపై మాట్లాడుతున్నారని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు రైతులకు మాట ఇచ్చారని.. ఇప్పుడు దానిని నిలబెట్టుకున్నారని వివరించారు. ఏపీ పునర్విభజన చట్టంపై తాను పార్లమెంట్‌లో ఇప్పటి వరకు 20 సార్లకు పైగా మాట్లాడానని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు గుర్తు చేశారు. లోక్ సభకు రాజధాని అమరావతి బిల్లు రాబోతుందని.. ఇది ఒక ఆంధ్రుడిగా తనకు గర్వంగా ఉందని విజయనగరం ఎంపీ కె. అప్పలనాయుడు తెలిపారు. అమరావతి రాజధానిగా ఉండాలని 30 వేల ఎకరాల భూములను రైతులు ఇచ్చారని వివరించారు. 2014లో సీఎం చంద్రబాబు నాయుడు పిలుపు ఇస్తే రైతులు స్వచ్ఛందంగా భూములు ఇచ్చారని చెప్పారు. దేశంలో ఎక్కడ ఇలా జరగలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. భూసేకరణ చంద్రబాబు నాయుడు హయాంలోనే జరిగిందని.. రాజధాని సైతం వారి హయంలోనే గుర్తిస్తున్నారని ఎంపీ అప్పలనాయుడు వివరించారు. అమరావతి రాజధాని నిర్మాణంపై వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఎన్నో కుట్రలు చేశారని విమర్శించారు. వైసీపీ నేతలు సైతం రాజధాని నిర్మాణం జరగకుండా అడ్డుకున్నారని పేర్కొన్నారు. ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఇది చెంపపెట్టు అన్నారు. రాజధాని అమరావతిపై జగన్ తన వక్రబుద్ధి చూపించారని చెప్పారు. అమరావతి బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపిందన్నారు. ప్రపంచ స్థాయి రాజధానిగా అమరావతి రూపుదిద్దుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడి దార్శనికత అందరికీ తెలుసునన్నారు. అమరావతి కోసం ప్రాణత్యాగం చేసిన రైతులకు ఈ సందర్భంగా పాదాభివందనం చేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని ఎంపి అప్పలనాయుడు చెప్పారు.

# పిఆర్సీ,డిఎలు విడుదల చేయాలి

## – లేకుంటే టెన్త్ స్పాట్ బహిష్కరిస్తాం
## – పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భిక్షంగౌడ్

నల్లగొండ,మార్చి31 : రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీ మేరకు తక్షణమే పీఆర్సీ, డీఏలను తక్షణమే విడుదల చేయాలని, అదేవిధంగా కులగణన రెమ్యూనరేషన్ ఇవ్వలేదని, కంటి తుడుపుగా గత సంవత్సర ఎస్ఎస్‌సీ స్పాట్ వాల్యుయేషన్ డబ్బులు విడుదల చేస్తున్నారని, అలా కాకుండా పూర్తి స్థాయిలో అందజేయాలని లేని పక్షంలో పదో తరగతి స్పాట్ బహిష్కరిస్తామని పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి భిక్షంగౌడ్ అన్నారు. నల్లగొండతో పాటు పలు ప్రాంతాలోని పాఠశాలలో ఉపాధ్యాయుల ఉద్యోగ విరమణ సన్మానోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మంగళవారం రాత్రి వరకు పీఆర్సీ, డీఏ, ఉపాధ్యాయులకు, పెన్షనర్స్‌కు రావాల్సిన బకాయిలను ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏప్రిల్ 1 నుండి ప్రారంభమయ్యే పదో తరగతి స్పాట్ వాల్యుయేషన్ బహిష్కరణ చేస్తామని హెచ్చరించారు. కుల గణన చేసిన సర్వే రెమ్యూనరేషన్స్ సహితం ఇంతవరకు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నేటికి అమలు చేయకపోవడంతో తీవ్ర మనోవేదనలో ఉ న్నారన్నారు. ఆయా కార్యక్రమాల్లో పీఆర్టీయూ జిల్లా మాజీ అధ్యక్షుడు డివిఎస్ ఫణికుమార్, నల్లగొండ ఎంఈఓ కత్తుల అరుంధతి, పీఆర్టీయూ నల్లగొండ మండల అధ్యక్ష, కార్యదర్శులు బత్తుల భాస్కర్ గౌడ్, బొడ్డు నాగయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 31వ రోజుకు చేరుకున్న ఇరాన్ యుద్ధం

## – సెకనుకు సుమారు 9.8 లక్షలు ఖర్చు చేస్తున్న అమెరికా

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

న్యూఢిల్లీ,మార్చి31 : ఇరాన్‌పై అమెరికా భీకరంగా దాడి చేస్తూ..విధ్వంసకర పేలుడు పదార్థాలు, క్షిపణులను ఆ దేశం వినియోగిస్తున్నది. చాలా ఖరీదైన ఆ ఆయుధాల వల్ల.. అమెరికా అనూహ్య రీతిలో యుద్ధం కోసం ఖర్చు చేస్తున్నది. ఇరాన్ వార్ కోసం అమెరికా ఖర్చు చేస్తున్న గణాంకాలను పరిశీలిస్తే షాక్ అవ్వాల్సిందే. ఇరాన్ వార్ కోసం ప్రతి సెకనుకు అమెరికా సుమారు 9.8 లక్షలు అంటే 10వేల డాలర్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిసింది. ప్రస్తుతం యుద్ధం 31వ రోజుకు చేరుకున్నది. అమెరికా పన్నుదారులకు చెందిన సుమారు 2.63 లక్షల కోట్లు ఇప్పటి వరకు ఖర్చు అయినట్లు తెలుస్తోంది. స్టాక్ హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్ పరిశోధకులు ఈ విషయాన్ని చెప్పారు. ఫిబ్రవరి 28వ తేదీన ప్రారంభమైన యుద్ధం ప్రస్తుతం భీకర స్థాయికి చేరుకున్నది. ఈ యుద్ధం కోసం ప్రతి రోజు అమెరికా ప్రభుత్వం దాదాపు 8455 కోట్లు(890 మిలియన్ల డాలర్లు) ఖర్చు చేస్తున్నది. పేలుడు పదార్థాలు, ఎయిర్ ఆపరేషన్స్, నేవీ డిఎ÷-లాయ్‌మెంట్, మిస్సైల్ డిఫెన్స్, ఇంటెలిజెన్స్, లాజిస్టిక్స్‌తో అన్ని ఖర్చులు లెక్కేస్తున్నారు. ఎస్ఐపీఆర్ఐ నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. మునిషన్స్, మిస్సైళ్లకు ఎక్కువ ఖర్చు అవుతోంది. ప్రతి రోజు వాటి కోసం సుమారు 3040 కోట్లు ఖర్చు చేస్తున్నారు. అంటే మొత్తం ఖర్చులో అది 36 శాతంగా ఉంది. తోమాహాక్ క్రూయిజ్ మిస్సైళ్లు, జేడీఏఎం బాంబులు, ప్రిసిషన్ గైడెడ్ బాంబులు ఉన్నాయి. వైమానిక ఆపరేషన్స్ కోసం ప్రతి రోజు సుమారు 2327.5 కోట్లు ఖర్చు చేస్తున్నారు. రోజు వారి ఖర్చులో ఇది 27.5 శాతంగా ఉంది. నౌకాదళ ఆపరేషన్స్ కోసం ప్రతి రోజు సుమారు 1475 కోట్లు ఖర్చు చేస్తున్నారు. యుద్ధ నౌకల మోహరింపు, డెస్ట్రాయర్లు, సబ్‌మెరైన్లు ఈ జాబితాలో ఉన్నాయి. మిస్సైల్ డిఫెన్స్ సిస్టమ్స్ థాడ్, పాట్రియాట్, ఏజిష్ బీఎండీ కోసం ప్రతి రోజు సుమారు 902 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఇది రోజువారీ ఖర్చులో 11 శాతంగా ఉన్నట్లు పరిశోధకులు చెబుతున్నారు. ఇంటెలిజెన్స్, సైబర్ ఆపరేషన్స్ కోసం 427 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఐఎస్ఆర్ ఎ÷-లాట్‌ఫామ్స్, శాటిలైట్ ఇమేజ్‌లు, సైబర్ ఆపరేషన్స్ దీంట్లో ఉన్నాయి. పర్సనల్, లాజిస్టిక్స్ కోసం ప్రతి రోజు 285 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఇరాన్‌పై యుద్ధం ఖర్చు మితిమీరిన నేపథ్యంలో.. ఈ అంశంపై గల్ఫ్ దేశాలతో అమెరికా చర్చించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. యుద్ధ ఖర్చుల్లో గల్ఫ్ దేశాల సహాయాన్ని అమెరికా కోరే అవకాశాలు ఉన్నాయి. 1990లో జరిగిన గల్ఫ్ వార్ సమయంలో జపాన్, జర్మనీ దేశాలు అమెరికాకు సాయం చేశాయి. ప్రస్తుతం తమకు నష్ట పరిహారం చెల్లించాలని ఇరాన్ కూడా డిమాండ్ చేస్తున్నది. ఈ నేపథ్యంలో గల్ఫ్ దేశాలను అమెరికా సాయం కోరే ఛాన్సు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు.

# కూకట్‌పల్లిలో దారుణ ఘటన

## – ఇద్దరు బిడ్డలను చంపి తల్లి ఆత్మహత్య

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్,మార్చి31 : కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది. కైతలాపూర్ రాఘవేంద్ర కాలనీలో ఓ మహిళ తన ఇద్దరు కుమారులను చంపేసింది. ఆ తరువాత తానూ ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆ మహిళ తన ఇద్దరు పిల్లలు కార్తీక్ (12), కౌశిక్ (10) లతో కలిసి రాఘవేంద్ర కాలనీలో నివాసం ఉంటోంది. కుటుంబ తగాదాల కారణంగా భర్త ప్రవీణ్ దూరంగా ఉంటున్నాడు. అయితే, ఇటీవలే అతను రెండో వివాహం చేసుకున్నాడు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన మహిళ.. తన ఇద్దరు కొడుకులను చంపేసింది. ఆ తరువాత తాను కూడా ఆత్మహత్య చేసుకుంది. దీనిని గమనించిన స్థానికులు.. కూకట్‌పల్లి పీఎస్‌కు సమాచారం అందించారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. మృతదేహాలను పరిశీలించి.. పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. తల్లి ఇంతటి దారుణానికి పాల్పడటానికి గల పూర్తి కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. పూర్తి స్థాయి దర్యాప్తు చేస్తున్నారు.

# మార్జిన్ కోసం చికెన్ దుకాణాదారుల ఆందోళన

## – నేటి నుంచి బంద్ పాటిస్తామని ప్రకటన

హైదరాబాద్,మార్చి31 : తెలంగాణలో నేటి నుంచి చికెన్ దుకాణాలు బంద్ కానున్నాయి. పౌల్ట్రీ కంపెనీలు మార్జిన్‌లు పెంచే వరకు నిరవధిక బంద్ పాటిస్తామని చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ హెచ్చరించింది. గతంలో కంటే మార్జిన్ ఇప్పుడు తక్కువగా ఇస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. గతంలో పౌల్ట్రీ వాళ్లు రిటైల్ దుకాణాలకు కిలోకు రూ.26 మార్జిన్ ఇచ్చేవారని, గత ఇరవై ఏళ్లుగా ఇదే మార్జిన్ ఇస్తున్నారని, ఇటీవల ఈ మార్జిన్ రూ.16 కు తగ్గించారని దుకాణ యజమానులు ఆందోళన వ్యక్తంచేశారు.కేజీ చికెన్ మార్జిన్ రూ.30 ఇవ్వాలని ఓనర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. అందుకే మార్జిన్ పెంచే వరకు రేపటి నుంచి నిరవధిక బంద్‌కు పిలుపునిస్తున్నట్లు తెలిపింది. ప్రస్తుతం చికెన్ విక్రయాలపై వస్తున్న లాభాలు తక్కువగా ఉండటంతో షాపులు నిర్వహించడం కష్టంగా మారినట్లు అసోసియేషన్ నాయకులు చెబుతున్నారు. తక్కువ మార్జిన్ వల్ల వ్యాపారుల జీవనోపాధి సవాల్‌గా మారిందని అంటున్నారు. తమ సమస్యలు పరిష్కారమయ్యే వరకు నిరసన కొనసాగుతుందని తెలిపారు.

# బెంగాలీలను బిజెపి అవమానం చేస్తోంది

మొదటిపేజీ తరువాయి

ఆరోపించారు. ఓటర్ల లిస్ట్‌లో కొందరిని టా÷-గ్గ÷ట్ చేసి తొలగించడం, మరికొందరిని జాబితాలో చేర్చడం జరుగుతోందన్నారు. తప్పుడు ఫారం-6 అప్లికేషన్లతో బీహార్ ఓటర్ల జాబితాలో చేరేందుకు ప్రయత్నించిన పలువురు బీజేపీ కార్యకర్తలు పట్టుబడినట్టు చెప్పారు. ఇది కేవలం ఓటర్ల హైజాకింగ్ కిందకే వస్తుందన్నారు. చట్టబద్ధత కలిగిన 60 లక్షల అప్లికేషన్లు ఇప్పటికే పెండింగ్‌లోనే ఉన్నాయని అన్నారు. బల్క్ ఎంట్రీలను మాత్రం ఫాస్ట్ ట్రాక్ చేస్తున్నారని అన్నారు. ఇదెంతమాత్రం రొటీన్ పక్రియ కాదని, స్వేచ్ఛగా, సజావుగా ఎన్నికలు నిర్వహించడంపై జరుగుతున్న దాడి అని విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వస్తే బెంగాల్‌లో మాంసాహారంపై నిషేధం విధిస్తుందని, దొడ్డిదారిన ఎన్ఆర్‌సీ తీసుకువచ్చే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. సాంస్కృతిక ఆంక్షలు, వివాదాస్పద విధానాలు అవలంబిస్తోందని అన్నారు.

# ట్యాంక్ బండ్ శివకు 5లక్షల ఆర్థిక సాయం

మొదటిపేజీ తరువాయి

పాటు అతని కుమారుడు వేణుమాధవ్ కు హోం గార్డు ఉద్యోగ నియామకపత్రం అందజేసారు. ట్యాంక్ బండ్ పై ఎంతో మంది ప్రాణాలను కాపాడిన శివ గురించి ఇటీవల ముఖ్యమంత్రి దృష్టికి చేరింది. ట్యాంక్ బండ్ శివ దీన పరిస్థితిని అర్థం చేసుకున్న సిఎం అతడిని ఆదుకోవడానికి నిర్ణయించారు. ఉపాధి లేక కుటుంబ పోషణ భారమై ఇబ్బందులు పడుతున్న ట్యాంక్ బండ్ శివకు ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించారు. ట్యాంక్ బండ్ శివకు అవసరమైన సాయం అందించాలని కొద్ది రోజుల క్రితం అధికారులను ఆదేశించారు. ఉపాధి కోసం ట్యాంక్ బండ్ సమీపంలో ఒక స్విమ్మింగ్ పూల్ నిర్మించి ఇవ్వాలని ట్యాంక్ బండ్ శివ కోరారున ఆ దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను సిఎం ఆదేశించారు. శివ కుటుంబానికి డబుల్ బెడ్రూం ఇల్లు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. సీఎం చేతులమీదుగా సాయం అందుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన ట్యాంక్ బండ్ శివ, కుటుంబసభ్యులు.

# మంచిరేవులలో నాగిరెడ్డి కుంట కబ్జా

మొదటిపేజీ తరువాయి

లేఅవుట్‌లో పార్కు కోసం కేటాయించిన స్థలాన్ని కొందరు అక్రమార్కులు ప్లాట్లుగా మార్చి అమ్మేందుకు ప్రయత్నించారు. సమాచారం అందుకున్న హైడ్రా బృందం వెంటనే రంగంలోకి దిగి ఆక్రమణలను తొలగించింది. ఆ స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేసి, ఇది ప్రభుత్వ పార్కు స్థలమని బోర్డులు ఏర్పాటు చేసింది.

# ఆటో సర్వీసులకు గ్యాస్ కొరత

మొదటిపేజీ తరువాయి

తెలంగాణలో సుమారు 1 లక్ష ఎల్‌పీజీ ఆటోరిక్షాలు రోడ్లపై నడుస్తున్నాయి. ప్రభుత్వ సంస్థల వాటా కేవలం 20శాతం మాత్రమే ఉంది. ప్రైవేట్ కంపెనీలు 80 శాతం మార్కెట్‌ను ఆక్రమించాయి. రాష్ట్రవ్యాప్తంగా 110 ప్రైవేట్ ఎల్‌పీజీ ఔట్‌లెట్లు ఉన్నాయి. రోజుకు సుమారు 55 మెట్రిక్ టన్నుల ఆటో ఎల్‌పీజీ కొరత ఏర్పడింది. అనేక ప్రైవేట్ ఔట్‌లెట్లు డ్రై అవుట్ పరిస్థితి నెలకొంది. ప్రజా రవాణాలో అంతరాయం, ప్రజల్లో ఆందోళన కొనసాగుతోంది. ప్రైవేట్ కంపెనీలకు ఖాజల నుంచి సరఫరా అంతరాయం ఏర్పడిందని లేఖలో మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ ఔట్‌లెట్లలో ఆటో ఎల్‌పీజీ అందుబాటు ఉంచాలని విజ్ఞప్తి చేశార. ప్రైవేట్ కంపెనీలకు తక్షణ సరఫరా కల్పించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఔట్‌లెట్లలో లీటర్‌కు రూ.75, ప్రైవేట్ ఔట్‌లెట్లలో లీటర్‌కు రూ.93 వరకు విక్రయిస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ లేఖలో పేర్కొన్నారు. ధరల పెరుగుదలపై నియంత్రణ చర్యలు అవసరమని.. కేంద్రం తక్షణ జోక్యం వల్ల ప్రజా రవాణా సేవలు నిలకడగా కొనసాగుతాయని స్పష్టం చేశారు.

# మూసీపై ఆన్‌లైన్లో ప్రజాభిప్రాయ సేకరణ

మొదటిపేజీ తరువాయి

సూచనలను అన్నింటినీ అధికారులతో కలిసి విశ్లేషణ చేస్తామని చెప్పారు. అభిప్రాయాలు వెల్లడించిన వారితో నేరుగా దశలవారీగా సబ్ కమిటీ సభ్యులు సం ప్రదింపులు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. మూసీ నది ఒడ్డున ఓంకారేశ్వర ఆలయం పనులకు మార్చి 28న శంకుస్థాపన జరిగిందని, ఆ రోజు నుంచి మూసీ ఫేస్ 1, ఫేస్ 2 వరకు చేయాల్సిన పనులకు సంబంధించిన రోడ్ మ్యాప్ ను సిద్ధం చేసుకోవాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. డిఫెన్స్ భూములు, మూసీ నిర్వాసితులతో సంప్రదింపులు, నిర్మాణ డిజైన్లు తుది దశకు తీసుకురావడం, బ్యాంకర్స్ తో మాట్లాడటం ఇలా పనులను ఎక్కడికి అక్కడ విభజన చేసుకొని ముందుకు వెళ్లాలని అధికారులకు సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి యావత్ కేబినెట్ సంకల్పాన్ని అర్థం చేసుకొని అధికారులు ఉత్సాహంగా ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ ప్రాజెక్టు ఒక మైలురాయిగా నిలుస్తుందని అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. అధికారులకు ఎలాంటి సలహా, సూచన ఇతర ఏ అవసరాలు ఉన్న సబ్ కమిటీ సభ్యులు 24 గంటల పాటు అందుబాటులో ఉంటారని తెలిపారు. సమావేశంలో స్పెషల్ సీఎస్ జయేశ్ రంజన్, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండీ ఈవీ నరసింహారెడ్డి, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమి, అధికారులు వినయ్ కృష్ణారెడ్డి, అశోక్ రెడ్డి, కలెక్టర్లు హరిచందన, నారాయణరెడ్డి, మను చౌదరి, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ తదితరులు పాల్గొన్నారు.

# పసుపు రైతులకు ప్రభుత్వం భరోసా

మొదటిపేజీ తరువాయి

రైతులను ఇబ్బంది పెట్టొద్దని అధికారులను హెచ్చరించారు. మార్కెట్ యార్డు అధికారులు రైతులను ఇబ్బంది పెడితే.. కఠిన చర్యలు తీసుకుంటామంటూ మంత్రి తుమ్మల వార్నింగ్ ఇచ్చారు. . నిజామాబాద్ మార్కెట్‌కు భారీగా పసుపు వచ్చిందన్నారు. 4,500 కుప్పలు (27,400 బస్తాలు) యార్డుకు చేరిందన్నారు. 500 కుప్పలు బహిరంగ ప్రదేశాల్లో నిల్వ ఉందని చెప్పిన మంత్రి.. పసుపు రక్షణకు 1,500 టార్పాలిన్‌లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. గాలులు, వర్షాలతో 70 - 80 కుప్పలు తడిశాయన్నారు. దీని కారణంగా దాదాపు 40 మంది రైతులకు నష్టం వాటిల్లిందన్నారు. తడిసిన పసుపును పూర్తి తూకంతో కొనుగోలు చేయాలని మార్కెట్ యార్డ్ అధికారులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు.

# హైదరాబాద్‌లో జయలలిత ఇల్లు సీజ్

మొదటిపేజీ తరువాయి

జారీ చేశారు. అయితే జయలలితకు సంబంధించివారి నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ఈ క్రమంలో శ్రీనగర్ కాలనీలో ఉన్న జీ?4 భవనాన్ని సీజ్ చేశారు. ఈ ఇంటికి సంబంధించి 2017 నుంచి సుమారు రూ.83 లక్షల ఆస్తి పన్ను బకాయిలు ఉన్నాయని సమాచారం. సోమవారం జీహెచ్ఎంసీ ఏఎంసీ బాల్‌రాజ్ ఆధ్వర్యంలో సిబ్బంది జయలలిత ఇంటిని సీజ్ చేశారు. మార్చి 31 వరకు ఓటీఎస్ స్కీమ్ అందుబాటులో ఉందని, ఆ రాయితీ పోగా మొత్తం రూ.82,91,822 మేర బకాయిలు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. జయలలితకు సంబంధించిన ఈ భవనంలో గతంలో ప్రైవేట్ కార్యాలయాన్ని నిర్వహించారు. అయితే ఈ భవనాన్ని 2017 నుంచి నివాసానికి వాడుకుంటున్నామని.. కాబట్టి రెసిడెన్షియల్‌గా మార్చాలని జీహెచ్ఎంసీ అధికారుల్ని జయలలిత మేనల్లుడు, చెన్నైకి చెందిన దీపక్ జయకుమార్ గతంలో కోరారు.

# ఆస్పత్రి నుంచి సోనియా డిశ్చార్జ్

డి.ఎస్.రాణా, డాక్టర్ ఎస్. నంది, డాక్టర్ అరూప్ బసుల బృందం పర్యవేక్షణలో చికిత్సనందించడం జరిగింది. ఇన్ఫెక్షన్ తగ్గించడానికి ఆమెకు యాంటీబయోటిక్స్ అందించారు. చికిత్సకు స్పందించి ఆమె కోలుకున్నారు. మంగళవారం డిశ్చార్జ్ అయ్యారు. ఆమె తదుపరి చికిత్స ఇంటివద్దే కొనసాగుతుంది అని ఆసుపత్రి ఛైర్మన్ డాక్టర్ అజరు స్వరూప్ వెల్లడించారు.

# 2వ తేదీన శ్రీ హనుమాన్ జయంతి

మొదటిపేజీ తరువాయి

నుండి ప్రారంభమై గౌలిగూడ రామ్ మందిరం చేరుకుంటుంది. అక్కడి నుండి సికింద్రాబాద్ లోని తాడ్‌బండ్ హనుమాన్ దేవాలయం వరకు ఈ యాత్ర సాగనుంది. ఈ భారీ యాత్రను పురస్కరించుకుని వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ సజ్జనార్, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్, వీహెచ్‌పీ / భజరంగ్‌దళ్ నాయకులు పాల్గొన్నారు. యాత్ర సాగే మార్గంలో భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుధ్యం, ఇతర మౌలిక వసతుల కల్పనపై సుదీర్ఘంగా చర్చించారు. సమావేశం అనంతరం అధికారులు గౌలిగూడ రామ్ మందిరం నుండి అఫ్జల్ గంజ్ మీదుగా తాడ్ బండ్ వరకు రూట్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించి, క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా భజరంగ్‌దళ్, పలు హిందూ సంఘాల నాయకులు పోలీసులకు కొన్ని ముఖ్యమైన విజ్ఞప్తులు చేశారు. గతంలో అబిడ్స్ చౌరస్తా వంటి ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేసి యాత్రకు ఆటంకం కలిగించారని, ఈసారి అలాంటివి పునరావృతం కాకుండా చూడాలని కోరారు. అలాగే యాత్ర ముగిసే వరకు ఏర్పాటు చేసిన కాషాయ జెండాలను, అలంకరణలను తొలగించవద్దని విన్నవించారు. గణేశ్ ఉత్సవాల తరహాలోనే శ్రీరామనవమి, హనుమాన్ జయంతి వేడుకలకు కూడా ఎటువంటి ఆంక్షలు లేకుండా పండుగ వాతావరణంలో జరుపుకునేలా సహకరించాలని అధికారులను కోరారు.

# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు

మొదటిపేజీ తరువాయి

అధికారులు నోటీసులు జారీ చేశారు. విచారణకు హాజరు కావాలని నోటీసులు ఇచ్చారు. హుజురాబాద్ పోలీస్ స్టేషన్ కేసు నంబర్ 30/2026 నమోదైంది. సమ్మక్క సారక్క జాతర సమయంలో రోడ్డుపై బైఠాయించి ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించారనేది కౌశిక్ రెడ్డిపై ఉన్న ఆరోపణ. ప్రజలకు అసౌకర్యం కలిగించారని, పోలీసుల విధులకు అడ్డంకి కలిగించారని, పోలీస్ అధికారులపై అవమానకర వ్యాఖ్యలు చేశాడని కౌశిక్ రెడ్డిపై ఆరోపణలు. శాంతిభద్రతలకు భంగం కలిగించేలా ప్రవర్తించినట్టు కేసు నమోదైంది. ఘటన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఏప్రిల్ 4న ఉదయం 11:30కు విచారణకు హాజరు కావాలని పాడి కౌశిక్ రెడ్డికి నోటీసుల్లో స్పష్టం చేశారు. గుర్తింపు పత్రాలు, సంబంధిత డాక్యుమెంట్లు తీసుకురావాలని.. విచారణకు సహకరించాల్సిందిగా కోరారు. సాక్ష్యాలను చెడగొట్టవద్దని హెచ్చరించారు. నోటీసును పట్టించుకోకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# శ్రీశైలంలో అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి

మొదటిపేజీ తరువాయి

కూడా ఉందని అన్నారు. తాగునీటి కోసం మాత్రమే వినియోగించాలని సమైక్య రాష్ట్రంలో ఇచ్చిన జీవో స్పష్టంగా ఉందని మంత్రి జూపల్లి అన్నారు. తెలంగాణ హైకోర్టులో గతంలో పిల్ ఫైల్ కూడా చేశామని..జస్టిస్ పినాకి గోష్ ఇచ్చిన తీర్పు కూడా ఉందని అన్నారు. కరెంటు ఉత్పత్తి చెయ్యడానికి వీలు లేదని అన్నారు. దొంగతనంగా కరెంటు తీసుకోవాల్సిన ఖర్మ ఏపీకి ఎందుకని అన్నారు మంత్రి జూపల్లి. ధర్నా చేస్తామని చెప్పడంతో ఏపీ ప్రభుత్వం పంపింగ్ ఉపసంహారణ చేసుకుందని అన్నారు. పాలమూరు రైతాంగం, ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని స్పష్టం చేశారు. వాటర్ అలకేషన్ అంశం కోర్ట్ లో పెండింగ్ లో ఉందని69 శాతం తెలంగాణకు 31 శాతం ఆంధ్రకు వాటా రావాల్సి ఉందని అన్నారు. ప్రభుత్వం మన రాష్ట్ర హక్కును కాపాడుతుందని.. అక్రమంగా నీటిని తరలిస్తే ప్రజల పక్షాన కాంగ్రెస్ పోరాటం చేస్తోందని అన్నారు. మంత్రి జూపల్లి వ్యాఖ్యలతో ఏపీ తెలంగాణ మధ్య నీటి వివాదం మరోసారి తెరపైకి వచ్చింది.

# అసెంబ్లీలో సమస్యలు చర్చకు రాకుండా చేశారు

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ ప్రజలకు, బీఆర్ఎస్ పార్టీకి శాసనసభ ముఖ్యం, ప్రజా సమస్యలు ముఖ్యమని హరీష్ రావు స్పష్టం చేశారు. శాసనసభలో పహిల్వాన్లు అని రేవంత్ రెడ్డి అంటాడు, కత్తులతో తలలు తీసేస్తామని ఇంకో సభ్యుడు అంటాడు. మరి ఇవన్నీ ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేయరా..? కాంగ్రెస్ సర్కార్‌ను హరీష్ రావు ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ఎన్నోసార్లు అనాగరిక భాష మాట్లాడాడు, మరి అది రిఫర్ చేయరా ఎథిక్స్ కమిటీకి..? అని అడిగారు. మీరు అసెంబ్లీలో మా గొంతు నొక్కే ప్రయత్నం చేసినా, ప్రజాక్షేత్రంలో మిమ్మల్ని నిలదీస్తూనే ఉ ంటామని హరీష్ రావు హెచ్చరించారు. రేవంత్ రెడ్డి, సీఆర్ పాటిల్ వ్యాఖ్యలకు మధ్య తేడా లేదని హరీష్ రావు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వమే అన్ని అనుమతులు ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రులు, సుప్రీంకోర్టు కూడా కాళేశ్వరం చాలా గొప్ప ప్రాజెక్టు అని ప్రశంసించాయి. నితిన్ గడ్కరీ, పీవీ నరసింహన్ లాంటి ఎందరో ప్రముఖులు కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణాకు వరప్రదాయిని అని అన్నారు. ఇటీవల పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం పెట్టిన ఎకనామిక్ సర్వేలో కాళేశ్వరం వల్ల సాగు భూమి విస్తీర్ణత పెరిగిందని చెప్పింది. అసెంబ్లీలో ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా కాళేశ్వరం వల్ల గత రెండేళ్లలోవేల ఎకరాల సాగు భూమి విస్తీర్ణత పెరిగిందని నివేదిక పెట్టాడు.ఆలేరు నియోజకవర్గంలో గంధమల్ల ప్రాజెక్టుకు, మూసీలో తెచ్చే గోదావరి నీళ్లు కాళేశ్వరం నుండి వచ్చేవే కదా అని అన్నారు. సీఆర్ పాటిల్ ఒకసారి తెలంగాణకు వచ్చి ఇక్కడ రైతులను అడిగితే, నీళ్లు ఎప్పుడు వచ్చాయి, ఎలా వచ్చాయని స్పష్టంగా తెలుస్తుందన్నారు. కేవలం బీఆర్ఎస్ పార్టీ మీద బురదజల్లడానికే కాళేశ్వరం గురించి తప్పుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఒక్క రూ.50 కోట్లు ఇస్తే ఇంకొక 2 లక్షల ఎకరాల ఆయకట్టు వస్తుందని, రెండేళ్ల నుండి దాదాపు20లేఖలు రాస్తున్నా ఉత్తమ్‌కుమార్ రెడ్డి స్పందిస్త లేదని అన్నారు. మీకు మా మీద కోపం ఉంటే తీర్చుకోండి.. కానీ ఆ కోపాన్ని రైతుల మీద చూపకండని హరీష్ రావు విజ్ఞప్తి చేశారు.





# మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మంచిర్యాల, మార్చి 31: రాష్ట్రంలోని మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి, ఆర్ టి సి మంచిర్యాల డిపో మేనేజర్, జిల్లా మహిళా సమాఖ్య ప్రతినిధి అనితలతో కలిసి ఎ పి ఎం లు, డి పి ఎం లు, స్వయం సహాయక సంఘాల మహిళలతో మహాలక్ష్మి పథకం అమలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో ఉచిత బస్సు ద్వారా రాష్ట్రంలోని మహిళలకు దాదాపు 10 వేల కోట్ల రూపాయల లబ్ధి చేకూరిందని తెలిపారు. రాష్ట్రంలోని ఏ ప్రాంతం నుండి ఏ ప్రాంతానికైనా ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలకు నగదు పొదుపు జరుగుతుంని, తద్వారాహోహోఆ నగదును కుటుంబ పోషణ నిమిత్తం వినియోగించవచ్చని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు పథకంలో మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ మహిళల పేరిట పథకం అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని, 500 రూపాయలకే రాయితీ గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగ అభివృద్ధిలో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలో స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వామ్యులను చేస్తూ అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించారని, తద్వారా ప్రభుత్వ పాఠశాలలలో దాదాపు 5 వేలహోహోమంది విద్యార్థుల సంఖ్య పెరిగిందని అభినందించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో ప్రహరీ గోడ, వంటశాల, త్రాగునీరు, అదనపు గదులు ఇతరత్రా అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు గుణాత్మక విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభం రోజున స్వయం సహాయక సంఘాల మహిళలచే తయారు చేయబడిన ఏకరూప దుస్తులను సకాలంలో విద్యార్థులకు అందించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. విద్య, వైద్య రంగాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక అభివృద్ధి దిశగా 16 బస్సులు వస్తున్నాయని, ఆర్ టి సి సంస్థకు లీజ్ కి ఇవ్వడం ద్వారా అదనపు ఆదాయం చేకూరుతుందని తెలిపారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చేపట్టిన ఇందిరా మహిళ శక్తి భవన్ నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని, రాష్ట్రంలో ప్రథమంగా నిర్మాణం పూర్తి చేయబడి ప్రారంభానికి సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. ఈ భవన్ లో స్వయం సహాయక సంఘాల సభ్యులు సమావేశాలు నిర్వహించుకోవచ్చు అని, శిక్షణ తరగతులు ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. మహిళల సంక్షేమం దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని అన్నారు. మహిళను కుటుంబ పెద్దగా నిర్ధారించి అన్ని ప్రభుత్వ పథకాలను అమలు చేసే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డులను మహిళల పేరిట జారీచేసి చౌక ధరల దుకాణాల ద్వారా సన్నబియ్యం అందించడం జరుగుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాలు అన్ని వ్యాపార రంగాలలో అభివృద్ధి చెందే దిశగా బ్యాంకు లింకేజీ ద్వారా వడ్డీ లేని రుణాలను అందించడం జరుగుతుందని, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ సందర్భంగాహోమహిళలు మాట్లాడుతూహోమహాలక్ష్మి ఉచిత బస్ సౌకర్యం కల్పించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జన్నారం మండల కేంద్రానికి చెందిన స్వయం సహాయక సంఘం మహిళా సభ్యురాలు వరలక్ష్మి మాట్లాడుతూ తాను గతంలో ఎక్కడికైనా వెళ్లాలి అంటే డబ్బుల గురించి ఇబ్బందులు పడాల్సి వచ్చేదని, ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా అందించిన ఉచిత బస్సు ప్రయాణంతో జిల్లా కేంద్రానికి, బంధువుల ఇండ్లకు, పనుల నిమిత్తం వెళ్లేందుకు ఆధార్ కార్డుహోహోతీసుకొని వెళ్లడంతో ప్రయాణ ఖర్చులు ఆదా అవుతున్నాయని తెలిపారు.

జైపూర్ మండల కేంద్రానికి చెందిన స్వయం సహాయక సంఘం సభ్యురాలు మాట్లాడుతూ మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం ద్వారాహోహోతనకు సంవత్సరానికి దాదాపు 40 వేల రూపాయలు మిగులుతున్నాయని, రోజువారి పనిమీద తమ గ్రామం నుండి మంచిర్యాలకు వెళ్లాలంటే 100 రూపాయలు ఖర్చు అయ్యేదని, నెలలో 20 సార్లకు పైగా ప్రయాణం చేయవలసి ఉంటుందని తెలిపారు. తద్వారా నెలకు 2 వేల రూపాయల చొప్పున ఆదా అవుతుందని, పని నిమిత్తంతో పాటు బంధువుల ఇండ్లకు, దేవాలయాలకు సంతోషంగా వెళుతున్నానని, ఉచిత బస్సు ప్రయాణం ద్వారా పొదుపు అయిన డబ్బులను కుటుంబ అవసరాలకు వినియోగించుకోవడంతో పాటు సంఘంలో పొదుపు పెంపొందించుకుంటున్నానని తెలిపారు. బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామానికి చెందిన లత ప్రభుత్వం చేపట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా తాను ఇప్పటివరకు 20 వేల రూపాయల వరకు లబ్ధి పొందానని తెలిపారు. శుభకార్యాలకు, షాపింగ్ కు, దేవాలయాలకు, పిల్లల ఆసుపత్రులకు, బంధువుల కార్యక్రమాలకు వెళ్లేందుకు ఉచిత బస్సు ప్రయాణం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. మహిళ సంఘాలకు ప్రభుత్వం ఆర్థిక చేయూతతో పాటు వివిధ వ్యాపార రంగాలలో అందిస్తున్న ప్రోత్సాహంతోహోహోవ్యాపార రంగాలలో మహిళల భాగస్వామ్యం పెరుగుతుందని, తద్వారా మరింత అభివృద్ధికి సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రకృతి విపత్తులపై అవగాహనతోనే ప్రాణరక్షణ సాధ్యం

## - కలెక్టర్ రాహుల్ శర్మ - గన్పూర్ రిజర్వాయర్ వద్ద ఎన్‌డీఆర్ఎఫ్ డెమో కార్యక్రమం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జయశంకర్ భూపాలపల్లి, మార్చి 31: ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు సరైన అవగాహన ఉంటేనే ప్రజలు తమను తాము కాపాడుకోగలరని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం గణపురం మండలంలోని గన్పూర్ రిజర్వాయర్ వద్ద ఎన్‌డీఆర్ఎఫ్ ఆధ్వర్యంలో వరదలు, నీటిమునిగే ప్రమాదాల సమయంలో రక్షణ చర్యలపై నిర్వహించిన డెమో కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది వరదలు, ప్రమాదవశాత్తు నీటిలో మునగడం, చిక్కుకుపోవడం వంటి పరిస్థితుల్లో ఎలా స్పందించాలి, ఎలా రక్షించుకోవాలి అనే అంశాలపై ప్రత్యక్ష ప్రదర్శనలు ఇచ్చారు. తదుపరి కలెక్టర్ మాట్లాడుతూ, విపత్తుల సమయంలో ప్రజల్లో అప్రమత్తత పెంపొందించేందుకు ఇలాంటి డెమో కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు. సరైన అవగాహనతో మనతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా రక్షించవచ్చని సూచించారు. వరదల సమయంలో రక్షణ చర్యలను మరింత బలోపేతం చేయడానికి స్విమ్మింగ్ క్లబ్బులు ఏర్పాటు చేసి విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. గతంలో మోరంచపల్లి వాగు వరదల్లో జరిగిన ప్రాణ నష్టాన్ని గుర్తుచేస్తూ, అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఎన్‌డీఆర్ఎఫ్ కమాండెంట్ దామోదర సింగ్, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీఓ భాస్కర్, సర్పంచ్ రాధిక తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందుతున్న హెడ్ కానిస్టేబుల్ కు ఆత్మీయ వీడ్కోలు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)




జయశంకర్ భూపాలపల్లి, మార్చి 31: పోలీస్ శాఖలో గత 36 సంవత్సరాలుగా విశిష్ట సేవలు అందించి, ప్రస్తుతం భూపాలపల్లి హెడ్‌క్వార్టర్స్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందుతున్న హెడ్ కానిస్టేబుల్ గంట వెంకట్ రెడ్డికి జిల్లా పోలీసు కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు పలికారు. మంగళవారం జరిగిన ఈ వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ వెంకట్ రెడ్డికి పూలమాల వేసి శాలువాతో సన్మానించారు. వెంకట్ రెడ్డికి పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం నిబద్ధతతో చేసిన సేవలను కొనియాడుతూ, వారి సేవలు శాఖకు ఆదర్శప్రాయమని తెలిపారు. అదేవిధంగా, పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవితం గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఆర్.ఐ. రత్నం, ఎం.టి.ఓ ఆర్.ఐ. పూర్ణచందర్, కుటుంబ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 37 ఏళ్ల సేవలకు, విధి నిబద్ధతకు ప్రతీకగా నిలిచిన ఏఎస్సై బుచ్చయ్యకు సన్మానం : జిల్లా ఎస్పీ సునిత రెడ్డి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

వనపర్తి, మార్చి, 31 : జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసుశాఖలో 37 సంవత్సరాలపాటు కానిస్టేబుల్‌గా సేవలు ప్రారంభించి ఏఎస్సై హోదా వరకు ఎదిగి విశిష్టంగా విధులు నిర్వర్తించి పదవి విరమణ పొందుతున్న పెద్దమందడి ఏఎస్సై, బుచ్చయ్యని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి మంగళవారం ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించి పదవీ విరమణ పొందిన బుచ్చయ్య వారి సతీమణిని పూలమాలలు, శాలువాలతో సత్కరించి,జ్ఞాపకం అందజేసి వారి విశిష్ట సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...బుచ్చయ్య (1989) సంవత్సరంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పోలీసుశాఖలో కానిస్టేబుల్‌గా నియామకమై, పోలీసుశాఖలో 37 సంవత్సరాలు నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో ధైర్యసాహసాలతో విధులు నిర్వహించి, సమర్ధవంతంగా సేవలందిస్తూ సర్వీస్ మొత్తంలో ఏ చిన్న రిమార్క్ లేకుండా అంచెలంచెలుగా పదోన్నతులు పొందుతూ అసిస్టెంట్ సబ్-ఇన్స్పెక్టర్‌గా ఎదగడం వారి కృషికి నిదర్శనం అన్నారు. మహబూబ్ నగర్, షాద్ నగర్, మరికల్, వనపర్తి, వంటి వివిధహో పోలీసు స్టేషన్‌లలో సమర్ధవంతంగా విధులు నిర్వహించి అధికారుల మన్ననలు పొందారని. విధి నిర్వహణలో చూపిన అంకితభావం, ప్రజల పట్ల కర్తవ్య నిబద్ధత ప్రతిహో ఆదర్శమనిహో పదవీ విరమణ ప్రతి ఉద్యోగి జీవితంలో ఒక మలుపు అని, ఇందులో సంతోషం బాధ రెండూ సహజమని ఉద్యోగ విరమణతో ఒక కొత్త జీవితం ప్రారంభమవుతుందని, ప్రతి ఒక్కరూ తమకు నచ్చిన రంగంలో కొత్త వ్యాపకం ఏర్పరచుకుని చురుకుగా ఉండాలని సూచించారు. పదవీ విరమణ అనంతరం ఖాళీగా ఉండకుండా కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని, ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ



ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం అందజేసే జీపీఎఫ్, ఇన్స్యూరెన్స్, భద్రత సాంక్షన్ బిల్లులు వంటి బెనిఫిట్స్‌ను ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని సూచించారు. పోలీసు ఉద్యోగం అనేది త్యాగాలు, క్రమశిక్షణ, ప్రజాసేవల సమ్మేళనం అని, బాధితులకు అండగా నిలిచే అవకాశం ఈ ఉద్యోగం ద్వారా లభిస్తుందని అన్నారు. కష్టపడి పనిచేసినవారికి తప్పక గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి రావలసిన జీపీఎఫ్, ఇన్స్యూరెన్స్, ఇతర ప్రయోజనాలకు సంబంధించిన పత్రాలను అందజేసి, మిగిలిన బకాయిలు కూడా త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వరావు, డిసిఆర్బి డీఎస్పీ, బాలాజీ. కొత్తకోట సీఐ, రాంబాబు,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు,హో పెద్దమందడి ఎస్సై,హో జలంధర్ రెడ్డి, పదవీ విరమణ పొందిన బుచ్చయ్య కుటుంబ సభ్యులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

## - భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు
## - శాయంపేటలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



జయశంకర్-భూపాలపల్లి, మార్చి 31: రైతులు తమ పంటలను మధ్యవర్తుల వద్ద కాకుండా ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించుకోవాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు సూచించారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని శాయంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మార్క్‌ఫెడ్ సహకారంతో, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవడం ద్వారా న్యాయమైన ధర పొందవచ్చని తెలిపారు. మధ్యవర్తుల ప్రభావం తగ్గి రైతులకు లాభదాయక పరిస్థితులు ఏర్పడతాయని పేర్కొన్నారు. రైతుల ఆదాయం పెంచే దిశగా ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందని, అందులో భాగంగానే కొనుగోలు కేంద్రాల ఏర్పాటు జరుగుతుందని ఎమ్మెల్యే వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ అధికారులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్, స్థానిక సర్పంచ్ చింతల ఉమ రవిపాల్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, మండల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా ప్రక్షాళనకు రాజకీయ పార్టీలు సహకారం అందించాలి

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జయశంకర్-భూపాలపల్లి, మార్చి 31 : ఓటరు జాబితా ప్రక్షాళనకు రాజకీయ పార్టీల సహకారం అవసరం జిల్లా ఎన్నికల రాహుల్ శర్మ. జిల్లాలో త్వరలో చేపట్టనున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ కోరారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలో తహశీల్దార్లు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి బూత్ స్థాయి అధికారి ప్రతి ఇంటిని కనీసం మూడు సార్లు సందర్శించి ఓటర్ల వివరాలను సరిచేయనున్నారని తెలిపారు. ఎన్నికల సంగం ఎస్ఐఆర్ నిర్వహణ తేదీలు ప్రకటించగానే షెడ్యూల్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సమాచారం ఇస్తామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని ఆయన తెలిపారు. ముసాయిదా నమూనా తదుపరి ఓటరు జాభితా ప్రకటించి తదుపరి అభ్యంతరాలు తీసుకుంటామని తదుపరి తుది ఓటరు జాబితా ప్రకటిస్తామని తెలిపారు. రాజకీయ పార్టీలు తమ బూత్ స్థాయి ఏజెంట్లను నియమించి, బీఎల్ఓలకు సహకరించడం ద్వారా ఈ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఓటరు జాబితా శుద్ధి ప్రజాస్వామ్య ప్రక్రియలో కీలక భాగమని, అందరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని అర్హులైన ప్రతి ఒక్కరు తమ పేర్లు ఓటరు జాబితాలో ఉన్నాయో లేదో పరిశీలించుకొని, అవసరమైన సవరణలు చేయించుకోవాలని కూడా ఆయన సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, అన్ని మండలాల తహసీల్దార్లు, రిజిస్ట్రర్డ్ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర పరిస్థితుల్లో అప్రమత్తతతోనే ప్రాణరక్షణ

## - భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు
## - ఎన్‌డీఆర్ఎఫ్ మాక్ ఎక్సర్సైజ్ ద్వారా అవగాహన అవసరం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



భూపాలపల్లి, మార్చి 31 : అత్యవసర పరిస్థితుల్లో సరైన అవగాహన, సమయోచిత స్పందనతోనే ప్రాణాలను కాపాడుకోవచ్చని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. మంగళవారం భూపాలపల్లి నియోజకవర్గంలోని గణపురం మండలం కేంద్రం గణప సముద్రం చెరువులో నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన మాక్ ఎక్సర్సైజ్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రకృతి విపత్తులు ఎప్పుడైనా సంభవించవచ్చని, అలాంటి సమయంలో ప్రజల ప్రాణరక్షణ అత్యంత ముఖ్యమని అన్నారు. ఇటువంటి మాక్ ఎక్సర్సైజ్‌ల ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి, రక్షణ చర్యలు ఎలా చేపట్టాలి అనే విషయాలపై అధికారులకు, ప్రజలకు స్పష్టమైన అవగాహన కలుగుతుందని తెలిపారు. ఎన్‌డీఆర్ఎఫ్ బృందం ప్రదర్శించిన రక్షణ చర్యలను అభినందిస్తూ, ప్రమాద సమయంలో సమయానికి స్పందిస్తే అనేక ప్రాణాలను కాపాడవచ్చని పేర్కొన్నారు. గ్రామస్థులు కూడా అప్రమత్తంగా ఉండి, విపత్తుల సమయంలో అధికారులకు సహకరించాలని సూచించారు. ప్రభుత్వం ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, విపత్తుల నివారణ మరియు రక్షణ చర్యల్లో ఎప్పటికప్పుడు సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌డీఆర్ఎఫ్ అధికారులు, ఎమ్మార్వో సత్యనారాయణ స్వామి, ఎంపీడీఓ భాస్కర్, స్థానిక సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, పాఠశాల విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# గ్రామీణ స్థాయి నుండి మొబైల్ నెట్వర్క్ లను అభివృద్ధి చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మంచిర్యాల,మార్చి 31: ప్రభుత్వ, ప్రైవేట్ మొబైల్ నెట్వర్క్ లు తమ సేవలను గ్రామీణ స్థాయి నుండి విస్తరించి ప్రజలకు మెరుగైన నెట్వర్క్ సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి టెలికం కమిటీ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, శ్రీనివాస్ రావు లతో కలిసి ప్రైవేట్ నెట్ వర్క్, టి - ఫైబర్ నెట్ వర్క్ ల ప్రతినిధులు, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నెట్వర్క్ సేవలను గ్రామీణ స్థాయిలో మరింత అభివృద్ధి చేసి నాణ్యమైన సిగ్నల్స్ అందించే దిశగా కృషి చేయాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా బ్రాడ్ బ్యాండ్ సేవలను విస్తరించాలని, మొబైల్ టవర్లు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం నాణ్యమైన సిగ్నల్స్ అందించాలని తెలిపారు. సమృద్ధి గ్రామపంచాయతీ, డిజిటల్ భారత్ నిధి పథకాల ఏర్పాటు కొరకు భూసేకరణ, టెలికాం మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. టెలికాం టవర్ సైట్ లకు విద్యుత్ సరఫరా విస్తరణ, ప్రభుత్వ సంస్థలకు బ్రాడ్ బ్యాండ్ కనెక్టివిటీ, భారత్ నెట్ ఇన్ఫ్రా వినియోగం అంశాలపై అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రైవేట్ నెట్వర్క్ లు టవర్ల ఏర్పాట్లు నిబంధనల ప్రకారం మార్కెట్ ధర ప్రకారం చెల్లింపులకు హామీ ఇచ్చినట్లయితే ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by **KORUKANTI MANIDEEP PATEL,** Printed at SRI BALAJI PRINTING PRESS, H.No. 4-4-/85, Thilak Road, Karimnagar, Telangana - 505001 and Published at H.No.2-6-242, Ist Floor, Bus stand to Wesly Church Road, Mukarampura, Karimnagar, Karimnagar (Dist.), Telangana-505001, Editor: **GOLI SAMMI REDDY.** RNI.No.TELTEL/2010/35941. Cell: 9394322782, email: prajalakshyam@gmail.com